# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

05.11.2025 | సంపుటి (volume): 1 | సంచిక (Issue): 133 | పేజీలు : 8 | Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad | Circulated to : Telangana









## సుక్మా జిల్లాలో భారీగా డంప్ స్వాధీనం

- ఛత్తీస్‌గఢ్ గోండుడ-కంచాల అడవుల్లో గుర్తింపు

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రైలు ప్రమాదం

- ఎదురెదురుగా ఢీకొన్న రెండు రైళ్లు
- ఆరుగురు మృతి, 25మందికి పైగా గాయాలు





## 11లోగా కేసీఆర్, హరీష్ రావును
# అరెస్ట్ చేయాలి

### బీఆర్ఎస్-బీజేపీది 'ఫెవికాల్' బంధం కాదని నిరూపించాలి

- సొంత చెల్లిని గెంటేసిన దుర్మార్గుడు కేటీఆర్
- జూబ్లీహిల్స్‌లో30 వేల మెజార్టీతో నవీన్ గెలుపు ఖాయం
- ఉప ఎన్నిక తర్వాత జూబ్లీహిల్స్‌లో పేదలకు 4 వేల ఇండ్లు
- బీఆర్ఎస్, బీజేపీపై తీవ్ర స్థాయిలో సీఎం ఫైర్
- రహమత్‌నగర్‌లో సీఎం రేవంత్ రోడ్‌షో



**హైదరాబాద్, నవంబర్4:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రహమత్‌నగర్ డివిజన్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్, బీజేపీ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు కేవలం సెంటిమెంట్ పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్-బీజేపీలది 'ఫెవికాల్' బంధం అని నిరూపించడానికి, నవంబర్ 11వ తేదీలోగా ఆ ప్రాజెక్టు అవినీతిపై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కేసీఆర్, హరీష్‌రావుపై చర్యలు తీసుకోవాలని రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి, కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. లేనిపక్షంలో ఆ రెండు పార్టీలు ఒక్కటేనని తేలిపోతుందని స్పష్టం చేశారు. ఉప ఎన్నికల తర్వాత జూబ్లీహిల్స్‌లో పేదలకు 4 వేల ఇళ్లు ఇప్పించే బాధ్యత తనదేనని సీఎం హామీ ఇచ్చారు.

మిగతా 2 లో

## ఒక్క చాన్స్ ఇచ్చినందుకే
# రాష్ట్రం దివాళా

### కార్లు, బుల్డోజర్ మధ్యే జూబ్లీహిల్స్ యుద్ధం

కాంగ్రెస్ గెలిస్తే ఎవరికి రక్షణ ▪ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, నవంబర్4:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే ఇళ్లు కూడా బుల్డోజర్‌కు గురవుతాయని, ప్రజలను ఎవరు రక్షించరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. సోమాజీగూడలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన కాంగ్రెస్ సర్కారు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని క్షతపరుస్తూ విమర్శించారు.కేటీఆర్ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం రేవంత్ పూర్తిగా నిలబెట్టలేదని, విద్యార్థులకు హామీ ఇచ్చిన విద్యా భరోసా కార్డు కూడా అందించలేదని గుర్తుచేశారు.

మిగతా 3 లో

## చిన్నారిపై డ్యాన్స్ మాస్టార్ అసభ్య ప్రవర్తన

పోలీసులకు ఫిర్యాదుతో పోక్సో చట్టం కింద కేసు

2

## చేవెళ్ల ప్రమాదంపై
# సుమోటో కేసు

### పలు పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా స్పందించిన మానవ హక్కుల కమిషన్

డిసెంబర్15లోగా నివేదిక సమర్పించాలని ఆదేశం



**హైదరాబాద్, నవంబర్ 4:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఘోర బస్సు ప్రమా దంపై రాష్ట్ర మానవ హక్కుల సంఘం స్పందించింది. ఈ ఘటనను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్‌సి) సుమోటోగా తీసుకుని కేసు నమోదు చేసింది. మీడియా ఛానల్స్, పలు పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా కమిషన్ చర్యలు తీసుకుంది. చేవెళ్ల-తాండూరు మధ్య ప్రాంతాన్ని డెత్ కారిడార్‌గా అభివర్ణిస్తూ, ఈ మార్గంలో నెలకొన్న ప్రమాదకర పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

మిగతా 2 లో



## అజారుద్దీన్‌కు మైనార్టీ శాఖ

- పబ్లిక్‌ఎంటర్‌ప్రైజెస్ కూడా..
- మంత్రి అడ్లూరి నుంచి శాఖ కేటాయింపు

02

## మనజీవన విధానంలో
# వ్యవసాయం భాగం

- 54 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం
- దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉంది
- 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉ త్పత్తితో ప్రపంచంలోనే తొలిస్థానం
- అగ్రి బిజినెస్ అవార్డుల ప్రదానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

03



## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై
# కీలక నిర్ణయం

సంస్కరణలపై అధ్యయానికి కమిటీ ఏర్పాటు

కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంకు చోటు

02





## ఓయూలో ఉద్రిక్తత

- కల్తీ ఆహారం పెడుతున్నారని నిరసన
- గోదావరి హాస్టల్ వద్ద విద్యార్థుల ఆందోళన

02

## జాబ్ క్యాలెండర్ హామీతో మోసం

- ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు
- నిరుద్యోగులను నిండా ముంచారు
- జనంబాటలో జాగృతి అధ్యక్షురాలు కవిత

03



జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...
2 కరీంనగర్ బుధవారం 5 నవంబర్ 2025



# అజారుద్దీన్‌కు మైనార్టీ శాఖ

## పబ్లిక్‌ఎంటర్‌ప్రైజెస్ కూడా.. మంత్రి అడ్లూరి నుంచి శాఖ కేటాయింపు

**హైదరాబాద్, నవంబర్ 4:** రాష్ట్ర మంత్రి అజారుద్దీన్‌కు ప్రభుత్వం శాఖ కేటాయించింది. అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖతో పాటు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 31వ తేదీన అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ప్రమాణస్వీకారం చేసిన నాలుగు రోజులకు అజారుద్దీన్‌కు శాఖ కేటాయించారు. మొత్తంగా రాష్ట్ర కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది. మరో రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మైనార్టీల ఓట్లను ఆకర్షించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చిన సంగతి తెలిసిందే. 'బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముస్లింకు హోంశాఖ ఇచ్చారు. ఇప్పుడు కూడా హోంశాఖను నాకు కేటాయించి ముస్లిం మైనార్టీలకు ప్రాధాన్యం కల్పించాలి' అని అజారుద్దీన్ సీఎం రేవంత్‌ను కోరినట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. తనకు హోం శాఖ ఇస్తేనే ముస్లిం మైనార్టీలు ప్రభుత్వాన్ని నమ్ముతారని, జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అనవసర చర్చలకు తావులేకుండా శాఖల కేటాయింపు వీలైనంత త్వరగా ముగించాలని అజారుద్దీన్ కోరినట్టు తెలిసింది. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి తన వద్ద ఉన్న కీలక శాఖలు ఎవరికీ ఇచ్చేది లేదని, మైనార్టీ వెల్ఫేర్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాలని చెప్పినట్టు సమాచారం. జూబ్లీహిల్స్‌లో ఓడినా పోయేదేమీ లేదు.. హోంశాఖ మాత్రం ఇంకొకరికి ఇచ్చే ప్రసక్తి లేదని తెగేసి చెప్పినట్టు ప్రచార అవుతున్నది. ఆ మేరకే అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖలు కట్టబెట్టినట్లు తెలుస్తోంది.

# ఓయూలో ఉద్రిక్తత

## కల్తీ ఆహారం పెడుతున్నారని నిరసన

## గోదావరి హాస్టల్ వద్ద విద్యార్థుల ఆందోళన



**హైదరాబాద్, నవంబర్ 4:** ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కల్తీ ఆహారం పెడుతున్నారని ఓయూ విద్యార్థులు నిరసన చేపట్టారు. దీంతో ఓయూలో పోలీసులు భారీగా మోహరించారు. ఉస్మానియా యూనివర్సిటీలోని గోదావరి హాస్టల్ వద్ద విద్యార్థులు నిరసన దిగారు. ఆహారం బాగాలేదని, నాణ్యత పెంచాలని కాంట్రాక్టర్‌కు విద్యార్థులు సూచించారు. కల్తీ ఆహారం తిని అనారోగ్యానికి గురవుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌కు, ఓయూ అధికారులకు వ్యతిరేకంగా విద్యార్థులు ఓయూ ప్రధాన రహదారిపై భోజనంతో కూడి పాత్రలతో నిరసనకు దిగారు. ఆహారం బాగాలేదని చెప్తే.. ఏం చేసుకుంటారో చేసుకోండి అని కాంట్రాక్టర్ నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారని విద్యార్థులు పేర్కొన్నారు. నాణ్యత లేని కల్తీ ఆహారాన్ని పెడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

# చిన్నారిపై డ్యాన్స్ మాస్టార్ అసభ్య ప్రవర్తన

## పోలీసులకు ఫిర్యాదుతో పోక్సో చట్టం కింద కేసు

**హైదరాబాద్, నవంబర్ 4:** నగరంలోని బోయిన్‌పల్లి పీఎస్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. ఓల్డ్ బోయిన్‌పల్లిలో సుబ్బు డాన్స్ స్టూడియో నిర్వాహకుడు జ్ఞానేశ్వర్ నాలుగేళ్ల చిన్నారితో అసభ్యంగా ప్రవర్తించాడు. గత రెండు నెలలుగా తన వద్ద డ్యాన్స్ నేర్చుకునేందుకు వస్తున్న బాలిక పట్ల స్టూడియోలో ఎవరూ లేని సమయంలో అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ నేపథ్యంలో కొన్నాళ్లుగా డ్యాన్స్ స్కూల్‌కు వెళ్లనని మారాం చేస్తుండటంతో.. చిన్నారిని తల్లిదండ్రులు ప్రశ్నించగా అసలు విషయం బయటకువచ్చింది. జ్ఞానేశ్వర్.. స్టూడియోలో చిన్నారిపై లైంగిక వేధింపులకు గురి చేయడంతో పాటు అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు తల్లిదండ్రులకు చెప్పడంతో వెంటనే బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి.. నిందితుడిని అరెస్టు చేసినట్లు ఉత్తర మండల డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. జ్ఞానేశ్వర్‌ను రిమాండ్‌కు తరలించడంతోపాటు స్టూడియోను సీజ్ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. పాఠశాలలోనే చిన్నారులకు మంచి, చెడు స్పర్శలపై అవగాహన కల్పించాలన్నారు. ఇలాంటి డ్యాన్స్ స్టూడియోలకు పంపే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.




# 11లోగా కేసీఆర్, హరీష్ రావును అరెస్ట్ చేయాలి

- బీఆర్ఎస్-బీజేపీది 'ఫెవికాల్' బంధం కాదని నిరూపించాలి
- చెల్లిని గెంటేసిన దుర్మార్గుడు కేటీఆర్
- జూబ్లీహిల్స్‌లో30 వేల మెజార్టీతో నవీన్ యాదవ్‌గెలుపు ఖాయం
- ఉప ఎన్నిక తర్వాత జూబ్లీహిల్స్‌లో పేదలకు 4 వేల ఇండ్లు
- బీఆర్ఎస్, బీజేపీపై తీవ్ర స్థాయిలో సీఎం ఫైర్
- రహమత్‌నగర్‌లో సీఎం రేవంత్‌రోడ్‌షో



**హైదరాబాద్, నవంబర్4:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రహమత్‌నగర్ డివిజన్ కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్, బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు కేవలం సెంటిమెంట్ పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్-బీజేపీలది 'ఫెవికాల్' బంధం అని నిరూపించడానికి, నవంబర్ 11వ తేదీలోగా ఆ ప్రాజెక్టు అవినీతిపై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కేసీఆర్, హరీష్‌రావుపై చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి, కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. లేనిపక్షంలో ఆ రెండు పార్టీలు ఒక్కటేనని తేలిపోతుందని స్పష్టం చేశారు. ఉప ఎన్నికల తర్వాత జూబ్లీహిల్స్‌లో పేదలకు 4 వేల ఇళ్లు ఇప్పించే బాధ్యత తనదేనని సీఎం హామీ ఇచ్చారు.

### పీజేఆర్ కుటుంబంపై కేసీఆర్ దుర్మార్గం

పీజేఆర్ కుటుంబంపై కేసీఆర్ వ్యవహరించిన తీరును సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. ఆనాడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఖైరతాబాద్‌లో భాగంగా ఉన్నప్పుడు, బస్తీ వాసుల తాగునీటి కష్టాలు తీర్చడానికి పీజేఆర్ ఖాళీ కుండలతో ధర్నా చేసి, నాటి సీఎం చంద్రబాబుపై ఒత్తిడి తెచ్చి కృష్ణా జలాలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. లక్షలాది పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చిన పేదోళ్ల దేవుడు పీజేఆర్ అని కొనియాడారు. 2007లో పీజేఆర్ ఆకస్మికంగా మరణిస్తే, అభ్యర్థిని పెట్టకుండా టీడీపీ, బీజేపీలు ఆయన కుటుంబాన్ని ఏకగ్రీవంగా నిలబెట్టేందుకు అండగా నిలబడ్డాయని, కానీ కేసీఆర్ మాత్రం అభ్యర్థిని నిలబెట్టి ఆ మంచి సంప్రదాయాన్ని తుంగలో తొక్కాడని ఆక్షేపించారు. పీజేఆర్ సతీమణి కేసీఆర్‌ను కలిసేందుకు వెళితే మూడు గంటలు బయట నిలబెట్టిన దుర్మార్గుడు కేసీఆర్ అని మండిపడ్డారు.

### సొంత చెల్లిని గెంటేసిన దుర్మార్గుడు కేటీఆర్

కేటీఆర్ మహిళా సెంటిమెంట్‌ను తెరపైకి తీసుకురావడంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా ఫైర్ అయ్యారు. "సొంత చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని ఇంటి నుంచి బయటకు పంపిన దుర్మార్గుడు కేటీఆర్," అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇలాంటి వాడు మాగంటి సునీతమ్మను ఆదుకుంటాడంటే ఎలా నమ్మాలని ప్రశ్నించారు. ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు మంత్రి పదవి ఇవ్వని వాళ్లను చీపురు దెబ్బలు కొట్టాలని అన్నారు. మహిళలకు, మైనార్టీలకు సముచిత స్థానం కల్పించిన పార్టీ కాంగ్రెస్ ఒక్కటేనని స్పష్టం చేశారు. షేక్‌పేటలో చెత్త సమస్య ప్రస్తావిస్తూ, "గత 10 సంవత్సరాలు మంత్రిగా ఆ చెత్త నా కొడుకేగా కారణం. వాడిని చెట్టుకు కట్టేయండి," అంటూ కేటీఆర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి

పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. "పదేళ్లుగా పాలించిన వాళ్లు పేదలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. కానీ, మా ప్రభుత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 14,197 రేషన్ కార్డులు పేదోళ్లకు ఇచ్చింది," అని తెలిపారు. నియోజకవర్గంలో 25,925 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ప్రతినెలా 23,311 క్వింటాళ్ల సన్నబియ్యం అందిస్తున్నామని వివరించారు. ఆర్టీసీలో ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. పదేళ్లు బెంజ్ కారులో తిరిగిన వాళ్లు ఇప్పుడు ఆటోలో తిరుగుతూ నటిస్తున్నారని ఎద్దేవా చేశారు.



### బీజేపీ, బీఆర్ఎస్‌ల చీకటి ఒప్పందం

బీఆర్ఎస్, బీజేపీల మధ్య చీకటి ఒప్పందం ఉందని రేవంత్ రెడ్డి పదేపదే ఆరోపించారు. కాళేశ్వరం కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందని బీజేపీ నేతలు పదేపదే చెప్పినా, కేసును సీబీఐకి అప్పగిస్తే మూడు నెలలైనా ఎఫ్ఐఆర్ ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్‌ను అరెస్ట్ చేయడానికి గవర్నర్ ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని నిలదీశారు. కారు ఢిల్లీకి చేరగానే కమలంగా మారుతోందని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీది ఫెవికాల్ బంధం కాకపోతే, నవంబర్ 11లోగా కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీష్, కేటీఆర్‌లను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ బీజేపీలో విలీనం అవుతుందని, అందుకే జూబ్లీహిల్స్‌లో బీజేపీ పరోక్షంగా బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి కోసం నవీన్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం

## సంస్కరణలపై అధ్యయానికి కమిటీ ఏర్పాటు

## కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంకు చోటు

**హైదరాబాద్, నవంబర్ 4:** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంలో మార్పులకు ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో చాలా అవతకవకలతో పాటు, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకొంటున్న నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు ఆందోళనకు దిగాయి. కాలేజీల బంద్ కొనసాగి స్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి సంస్కరణలపై కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీతో పాటు 15 మందితో ఈ కమిటీని నియమించింది. ఇక కాలేజీల నుంచి ఈ కమిటీలో ముగ్గురికి చోటు కల్పిస్తున్నట్లు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే ఈ కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంలకు చోటు కల్పించినట్లు స్పష్టం చేసింది. ఈ కమిటీ.. పీజు రీయింబర్స్‌మెంట్ పాలసీపై ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనుంది. అలాగే ప్రత్యేక ట్రస్ట్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. మూడు నెలల్లో ఈ కమిటీ నివేదిక అందజేయాలని ప్రభుత్వం జారీ చేసిన జీవోలో స్పష్టంగా సూచించింది. అలాగే విద్యా సంస్థలు స్పష్టం చేసిన సూచనలపై సైతం అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం, ప్రభుత్వానికి మధ్య దూరం బాగా పెరుగుతోంది. సమయానికి ప్రభుత్వం ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో.. కాలేజీ యాజమాన్యం తమ కళాశాలల బంద్‌కు పిలుపునిస్తుంది. ఆ క్రమంలో కాలేజీ యాజమాన్యంతో ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. దీంతో వాయిదాల రూపంలో నగదు చెల్లిస్తామంటూ కాలేజీల యాజమాన్యానికి ప్రభుత్వం తెలుపుతోంది. అందుకు ఆ కాలేజీల యాజమాన్యం సానుకూలంగా స్పందించకుండా ఆందోళనలకు దిగింది.



# చేవెళ్ల బస్సు ప్రమాద ఘటన

## సుమోటోగా కేసు నమోదు చేసిన మానవహక్కుల సంఘం

**హైదరాబాద్, నవంబర్ 4:** రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన బస్సు ప్రమాద ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. తమ వారిని కోల్పోయి కుటుంబసభ్యులు గుండెలవిసేలా రోదించారు. చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసింది. మీడియా ఛానల్స్, పలు పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా కమిషన్ చర్యలు తీసుకుంది. ఈ సంఘటనపై డిసెంబర్ 15లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని రోడ్లు రవాణా, భవనాల శాఖ, హోంశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీలకు కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీ, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ రీజినల్ ఆఫీసర్ కు కూడా నివేదిక సమర్పించాలని హెచ్‌ఆర్సీ ఆదేశించింది. మరోవైపు చేవెళ్ల బస్సు ప్రమాదంపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. ప్రమాదం జరిగిన స్థలాన్ని డీజీపీ శశిధర్ రెడ్డి, సీపీ అవినాష్ మహంతి, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించారు. సోమవారం తెల్లవారుజామున తాండూరు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఆర్టీసీ బస్సు చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. బస్సును కంకర లోడ్‌తో వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో లారీలో ఉన్న కంకర మొత్తం బస్సులో కుప్పగా పడిపోయింది. ఈ ప్రమాదంలో 19 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మరో 34 మంది గాయపడటంతో వారిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. టిప్పర్ అతివేగం కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు.

# ఘోర రైలు ప్రమాదం

## ఎదురెదురుగా ఢీకొన్న రెండు రైళ్లు

## ఆరుగురు మృతి, 25మందికి పైగా గాయాలు



**రాయపూర్, నవంబర్ 4 :** ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా రెండు రైళ్లు ఢీకొన్నాయి. మంగళవారం బిలాస్పూర్ లోని జైరామ్ నగర్ రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. గూడ్స్ రైలును కోరా ప్యాసింజర్ ట్రైన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో 25 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో లాల్‌ఖదాన్ ప్రాంతంలో మెము ప్యాసింజర్-గూడ్స్ రైళ్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దాంతో పలు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంతో బిలాస్‌పుర్-హావ్‌డా లైన్ మార్గంలో రైళ్లరాకపోకలకు పూర్తి అంతరాయం ఏర్పడింది. దాంతో పలు సర్వీసులను రద్దు చేశారు. మరికొన్నింటిని దారిమళ్లించారు. ఈ ఘటన వల్ల ఆ మార్గంలో ఎలక్ట్రిక్ వైర్లు, సిగ్నల్ వ్యవస్థలు దెబ్బతిన్నాయి. ప్రమాదంపై సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలికి చేరుకొని సహాయచర్యలు చేపట్టారు. వైద్య సిబ్బంది ప్రమాదస్థలికి చేరుకున్నారు. దెబ్బతిన్న కోచ్‌లను పట్టాల నుంచి తొలగిస్తున్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం 5 నవంబర్ 2025 కరీంనగర్


# మన జీవనవిధానంలో వ్యవసాయం భాగం

- 54 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం
- దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉంది
- 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో ప్రపంచంలోనే తొలిస్థానం
- అగ్రి బిజినెస్ అవార్డుల ప్రదానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




**హైదరాబాద్, నవంబర్ 4:** దేశంలో ఎన్ని మార్పులు వచ్చినా.. వ్యవసాయం ఇప్పటికీ మన జీవన విధానంలో భాగమే ఓనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దేశంలోని 54 శాతం జనాభా ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పుకొచ్చారు. వ్యవసాయ రంగం దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉందని వివరించారు. అగ్రి బిజినెస్ అవార్డులు ఇవ్వడం ద్వారా భారతదేశ వ్యవసాయరంగానికి ఎనలేని సేవలు అందిస్తున్న రైతులకు, ఇన్నొవేటర్స్, అగ్రిప్రెన్యూర్స్‌ని గౌరవించుకోవడమేనని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్‌లో అగ్రి బిజినెస్ అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రైతులు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ బలంగా నమ్ముతారని నొక్కిచెప్పారు. అందుకే అనేక పథకాలు రైతులకు మేలు చేసేలా రూపొందించారని తెలిపారు. ఈ ఏడాది చైనాను దాటేసి 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో భారతదేశం ప్రపంచంలోనే తొలిస్థానంలో నిలిచిందని ఉద్ఘాటించారు. 2014 నుంచి 2015 మధ్యలో పాల ఉత్పత్తి 63శాతం పెరిగిందని చెప్పు కొచ్చారు. ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ పాలు ఉత్పత్తి చేసే దేశంగా మనం నిలిచామని పేర్కొన్నారు. ఆత్మ నిర్భర భారత్ దిశగా దూసుకెళ్లేందుకు వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోందని ఉద్ఘాటించారు. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచ ఓచలోనే తొలిస్థానంలో నిలిచామని వివరించారు. దేశంలో 26 మిలియన్ టన్నుల పప్పు ధాన్యాల ఉత్పత్తి జరుగుతోందని వెల్లడించారు. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా సరఫరా విషయంలో ఎన్ని ఇబ్బందులు తలెత్తినా ఆహార ధాన్యాలు సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నా ఓమని తెలిపారు. వేరే దేశాలకు కూడా భారతదేశం నుంచి ఎగుమతి చేశామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలోని 80 కోట్ల మందికి ఉచితంగా 5కేజీల చొప్పున బియ్యం ఇస్తున్నామని తెలిపారు. పీఎం కిసాన్, పీఎం కృషి సించాయి యోజన వంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి. 2019లో పీఎం సమ్మాన్ నిధి యోజన ప్రారంభించినప్పటి నుంచి 11.8 కోట్ల మంది రైతులకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశామని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా చిన్న, మధ్య తరహా రైతులకు భరోసా దక్కిందని నొక్కిచెప్పారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులు లబ్ది పొందుతున్నారని వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు వరి ధాన్యం కనీస మద్దతు ధర భారీగా పెంచామని వెల్లడించారు. జీఎస్టీ 2.0 ద్వారా రైతులకు ఉపయోగపడేలా ట్రాక్టర్లు, మెషీన్లపై భారీగా జీఎస్టీ తగ్గించామని ప్రకటించారు. జీఎస్టీ తగ్గించడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతోందని చెప్పుకొచ్చారు. సాగు ఖర్చు కూడా భారీగా తగ్గి, రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్స్ వంటి అగ్రి టెక్నాలజీ ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# జాబ్ క్యాలెండర్ హామీలతో మోసం

**ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు**

**నిరుద్యోగులను నిండా ముంచారు**

**జనంబాటలో జాగృతి అధ్యక్షురాలు కవిత**



ఆదిలాబాద్,నవంబర్ 4: జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్,అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదనితెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆదిలాబాద్‌లో మంగళవారం జరిగిన జనం బాట కార్యక్రమంలో భాగంగా జిల్లా సెంట్రల్ లైబ్రరీని సందర్శించి నిరుద్యోగులతో మాట్లాడిన ఆమె, ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులను నమ్మించి మోసం చేశారు. ఎన్నో వాగ్దానాలు చేసి ఒక్కటీ అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు, నియామకాలను మాత్రమే కొనసాగిస్తున్నారని ఆమె తెలిపారు. డీఎస్సీ, ఫార్మసీ, గ్రూప్స్ కోసం విద్యార్థులు కష్టపడుతున్నారు. కానీ ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందో తెలియని అనిశ్చితి నెలకొంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మొన్నటి గ్రూప్-1 పరీక్షల్లో అనేక తప్పులు జరిగాయని, తెలుగు, ఉర్దూ మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని కవిత ఆరోపించారు. ఇలా కాకుండా క్వాలిటీ ఎగ్జామ్స్ నిర్వహించండి. ప్రతిపక్షాల సహకారం కూడా ఉంటుంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించాలని సూచించారు. ఇక్కడ లైబ్రరీలో కనీస వసతులు లేవు. మండలాల నుంచి వచ్చి చదువుకుంటున్న విద్యార్థులకు మిడ్ డే మీల్స్ ఏర్పాటు చేస్తే చాలా ఉపయోగకరం. గతంలో నిజామాబాద్ లైబ్రరీలో జాగృతి తరఫున విద్యార్థులకు లంచ్ ఏర్పాటు చేశాం. రాష్ట్రవ్యాప్తంగా లైబ్రరీల్లో మిడ్ డే మీల్స్ అమలు చేయాలని సూచించారు. లైబ్రరీలో కరెంట్ పోతే గంటల తరబడి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కనీసం జనరేటర్ ఏర్పాటుతో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

# డ్రగ్స్ వాడకం.. వ్యాపారంలో డాక్టర్

**ముషీరాబాద్ డాక్టర్ నిర్వాకం**

**దాడిచేసి డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**హైదరాబాద్, నవంబర్ 4:** ముషీరాబాద్‌లో ఓ వైద్యుడి ఇంట్లో డ్రగ్స్ పట్టుబడటం తీవ్ర కలకలం రేపుతోంది. దాదాపు మూడు లక్షల విలువైన డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డాక్టర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు మరో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ముగ్గురు యువకులతో కలిసి జాన్ పాల్ అనే డాక్టర్ ఢిల్లీ, బెంగళూరు నుంచి డ్రగ్స్ తెప్పించి అమ్మకాలు సాగిస్తున్నారు. ముషీరాబాద్‌లో ఓ ఇంట్లో ఉంటూ డ్రగ్స్ అమ్మకాలు జరుపుతున్నాడు. పక్కా సమాచారంతో డాక్టర్ ఇంట్లో సోదాలు జరిపిన ఎక్సైజ్ ఎస్టీఎఫ్‌బీ బృందానికి భారీగా డ్రగ్స్ లభించింది. వైద్యుడి ఇంట్లో డ్రగ్స్‌ను చూసి ఎక్సైజ్ పోలీసులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈజీగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ముగ్గురు స్నేహితులు కలసి డ్రగ్స్ దందా చేపట్టారు. హైదరాబాద్‌కు చెందిన ప్రమోద్, సందీప్, శరత్ అనే యువకులు.. బెంగుళూరు, ఢిల్లీ నుంచి డ్రగ్స్‌ను తీసుకొచ్చి.. డాక్టర్ జాన్‌పాల్ నివాసంలో పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారు. ఇందుకు డాక్టర్ సహకరించాడు. డాక్టర్ స్వయంగా డ్రగ్స్ వాడటంతో పాటు వాటిని అమ్మకాలు జరుపుతున్నట్లు ఎస్టీఎఫ్ టీం గుర్తించింది. డ్రగ్స్ దందాపై సమాచారం అందిన వెంటనే ఎస్టీఎఫ్ బృందం డాక్టర్ జాన్ పాల్ ఇంట్లో సోదాలు నిర్వహించారని.... ఈ సోదాల్లో భారీగా డ్రగ్స్ పట్టుబడినట్లు ప్రదీప్ తెలిపారు. డాక్టర్ జాన్ పాల్ ఇంట్లో ఓజి కుష్, ఎండిఎంఎ, ఎల్ఎస్‌డి బాస్ట్స్, కొకైన్, గుమ్మస్, హాసిస్ ఆయిల్‌ను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ డ్రగ్స్ విలువ రూ. మూడు లక్షలు ఉంటుందని తెలిపారు. అయితే డ్రగ్స్ తెప్పిస్తున్న ప్రమోద్, సందీప్, శరతులు ప్రస్తుతం పరారీలో ఉండగా.. వీరిపై కూడా కేసు నమోదు అయ్యింది.





# ఒక్క చాన్స్ ఇచ్చినందుకే రాష్ట్రం దివాళా తీసింది

**కార్లు, బుల్డోజర్ మధ్యే జూబ్లీహిల్స్ యుద్ధం**

**కాంగ్రెస్ గెలిస్తే ఎవరికి రక్షణ**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్, నవంబర్ 4:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే ఇళ్లు కూడా బుల్డోజర్‌కు గురవుతాయని, ప్రజలను ఎవరు రక్షించరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం సోమాజీగూడలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన కాంగ్రెస్ సర్కారు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని క్షతపరుస్తూ విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం రేవంత్ పూర్తిగా నిలబెట్టలేదని, విద్యార్థులకు హామీ ఇచ్చిన విద్యా భరోసా కార్డు కూడా అందించలేదని గుర్తుచేశారు. ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రవర్ణాల పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వనోడు అభివృద్ధి చేయగలడా అని ప్రశ్నించారు.ఉద్యోగుల విషయానికి వస్తే, కొత్త పీఆర్సీ, డీఏ హామీలు మాత్రమే ఇచ్చి అమెళ్లు పెట్టలేదని, రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ రెండేళ్లుగా అందించని పరిస్థితిని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు గురయ్యారని, విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని, గిరిబోళ్ల ఇళ్లు కూల్చి ఎవరు నిలబడరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేటీఆర్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికను "కారు-బుల్డోజర్ మధ్య యుద్ధం" అని వివరిస్తూ, కాంగ్రెస్ గెలిస్తే ప్రతి ఇంటికీ నీటి బిల్లులు వస్తాయని, అందులో ప్రజల అభివృద్ధి నిలబడదని హెచ్చరించారు. బీఆర్ఎస్ పది సంవత్సరాల అభివృద్ధి, కాంగ్రెస్ రెండేళ్ల అరాచకాన్ని గుర్తుచేసుకుని, ఓటర్లు సునీతా గోపినాథ్‌కి భారీ మెజారిటీ ఇవ్వాలని కోరారు.



# ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరోమారు వర్షం

**అకాల వర్షంతో తడిసిపోయిన పత్తి, వరిధాన్యం**

**హైదరాబాద్‌లో పలుచోట్ల కురిసిన వర్షం**



**హైదరాబాద్/వరంగల్, నవంబర్ 4:** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉరుములతో వర్షాలు దంచికొట్టాయి. మంగళవారం ఉదయం నుంచి కుండపోత వానలు కురిశాయి. వరంగల్ నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు అరగంట పాటు కురిసిన కుండపోత వర్షానికి నగర రహదారులు చెరువులను తలపించాయి. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వర్షానికి ఎనుమాముల మార్కెట్‌లో పత్తి, మొక్కజొన్న తడిసిపోయింది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఏర్పడ్డ 'మొంథా' తుపాను ముంపు నుంచి ఇంకా వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలు పూర్తిగా తేరుకోలేదు. మరోసారి వర్షాలు కురవడంతో లోతట్టుప్రాంత ప్రజల్లో ముంపు భయం నెలకొంది. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట, గద్వాల్, మేడ్చల్ - మల్కాజిగిరి, యాదాద్రి - భోంగీర్ వంటి పశ్చిమ, మధ్య, దక్షిణ తెలంగాణలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడుతాయని తెలంగాణ వెదర్ మ్యాన్ అంచనా వేశారు. రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్, జనగాం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్, సంబంధిత అధికారులతో కలిసి జీడబ్ల్యూఎంసీ పరిధిలోని 11వ డివిజన్ పోతన నగర్‌లో క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు. నాళాల భౌతిక స్థితి పరిశీలించి, వరద నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాల సూచించారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. పలుచోట్ల జల్లులు కురిసాయి. రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కుస్తాయనివాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లిడించింది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్, నల్లగొండతోపాటు పలు జిల్లాల్లో భారీ వాన కురుస్తున్నది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉదయం భారీ వర్షం పడింది. సుమారు అరగంటపాటు ఈదురు గాలులతో కూడిన వాన కుండపోతగా కురిసింది. దీంతో రహదారులు జలమయమయ్యాయి. ఇక నల్లగొండ జిల్లాలో భారీ వర్షం కురుస్తున్నది. అరేబియా సముద్రం నుంచి తెలంగాణ వైపు తేమ గాలులు వీస్తున్నాయి. దీంతో రాష్ట్రంలో సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గురువారం నుంచి పొడి వాతావరణం కొనసాగే అవకాశం ఉందని తెలిపింది.

# డ్రగ్స్ పార్టీ భగ్నం

## గచ్చిబౌలి కో లివింగ్ హాస్టల్‌లో దాడి

**నైజీరియన్ల నుంచి తేజ కృష్ణ డ్రగ్స్ కొనుగోలు**

**భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**హైదరాబాద్,నవంబర్ 4:** నగరంలోని గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీలో ఎస్ఎం లగ్జరి గెస్ట్ రూమ్, కో లివింగ్ గెస్ట్ రూమ్‌లో జరుగుతున్న డ్రగ్స్ పార్టీని ఎస్‌వోటీ పోలీసులు భగ్నం చేశారు. భారీగా డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై మాదాపూర్ అదనపు డీసీపీ ఉదయ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..బెంగళూరులో ఉంటున్న ఇద్దరు నైజీరియన్ల నుంచి తేజ కృష్ణ డ్రగ్స్ కొనుగోలు చేశారని వెల్లడించారు. ప్రస్తుతం ఇద్దరు నైజీరియన్లు పరారీలో ఉన్నారని... వారిని త్వరలో అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. బెంగళూరు నుంచి డ్రగ్స్ తీసుకు వచ్చి తేజ లోకల్‌గా ఉన్న యువత, స్టూడెంట్‌లకు అమ్ముతారన్నారు. ఇప్పటివరకు అన్ని లావాదేవీలు కలెక్ట్ చేశామని.. నిందితులు రిమాండ్ చేసినట్లు చెప్పారు. పట్టుబడ్డ తేజ కృష్ణ ఆర్కిటెక్ట్ అని.. కడపకు చెందిన వ్యక్తిగా తెలిపారు. మొత్తం ఈ కేసులో 19 మంది ఉన్నారు..వారి 9 మంది ఫెడ్లర్లు ఉన్నారన్నారు. పరారీలో ఉన్నవారిలో నలుగురు ఫెడ్లర్లు ఉన్నారని చెప్పారు. తేజ కృష్ణపై గతంలో మూడు ఎన్డీపీఎస్ కేసులు ఉన్నాయని డీసీపీ ఉదయ్ రెడ్డి వెల్లడించారు. మాదాపూర్ ఎస్ఓటీ గచ్చిబౌలి పోలీసులు ఎస్ఎం కో లివింగ్ హాస్టల్లో రైడ్ నిర్వహించారని తెలిపారు. కో లివింగ్ హాస్టల్‌లో తేజ కృష్ణ, లోకేష్ రెడ్డి వద్ద డ్రగ్స్ లభించాయని చెప్పారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు మరో నలుగురు.. హోటల్ నైట్ ఐలో దొరికారన్నారు. వారిని అదుపులోకి తీసుకున్నామని.. వారి వద్ద కూడా డ్రగ్స్ లభించినట్లు తెలిపారు. మొత్తం ఈ కేసులో 13 మందిని అరెస్ట్ చేశామని.. మరో ఆరుగురు పరారీలో ఉన్నట్లు చెప్పారు. అరెస్ట్ అయిన వారిలో ఆరుగురు ఫెడ్లర్లు, ఐదు మంది కన్యూమర్లు ఉన్నారన్నారు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
4 కరీంనగర్ బుధవారం 5 నవంబర్ 2025

# ట్రంప్ సుంకాలపై న్యాయవిచారణ

- సుప్రీంలో వ్యాపారుల సవాల్
- నేడు విచారణ జరుగున్నట్లు వార్తలు





**వాషింగ్టన్, నవంబర్ 4:** అమెరికా చరిత్రలోనే అత్యంత కీలకమైన న్యాయవిచారణకు అగ్రరాజ్య సుప్రీంకోర్టు సిద్ధమవుతోంది. టారిఫ్‌ల పేరుతో ప్రపంచ దేశాలపై వాణిజ్య యుద్ధం సాగిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారాలను నిర్ణయించే అంశంపై న్యాయస్థానం అమెరికా కాలమానం ప్రకారం బుధవారం విచారణ జరపనుంది. తాజాగా ట్రంప్ టారిఫ్‌లను వ్యతిరేకిస్తూ పిటిషన్లు దాఖలు చేసిన చిన్న వ్యాపారులు, డెమోక్రాట్ పాలిత రాష్ట్రాల కూటమి తరఫున సుప్రీంకోర్టులో వాదనలు వినిపించేందుకు సిద్ధమవుతున్నారు. రెండోసారి అధికారంలోకి రాగానే ట్రంప్ మిత్ర, శత్రు భేదం లేకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై సుంకాలతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికార చట్టాన్ని ఉపయోగించి ట్రంప్ ఈ సుంకాలు విధించారని అమెరికా సర్కారు తెలిపింది. అయితే, ఈ చట్టాన్ని వినియోగించే క్రమంలో అధ్యక్షుడు ఫెడరల్ చట్టాలను ఉల్లంఘించారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ట్రంప్ నిర్ణయాన్ని కొన్ని న్యాయస్థానాలు అడ్డుకున్నాయి. ఈ క్రమంలోనే అమెరికా ప్రభుత్వం సుప్రీంకోర్టు ను ఆశ్రయించింది. దీనిపై బుధవారం విచారణ జరగనుంది. ఈ కేసులో ట్రంప్‌నకు వ్యతిరేకంగా భారత సంతతి అటార్నీ నీల్ కత్యాల్ వాదనలు వినిపించనున్నారు. దీంతో ఆయన పేరు ప్రస్తుతం అంతర్జాతీయ మీడియాలో మార్మోగుతోంది. 54 ఏళ్ల నీల్ కత్యాల్ షికాగోలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు భారత్ నుంచి వచ్చిన వలసదారులు. యేల్ లా స్కూల్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన నీల్.. మాజీ అధ్యక్షుడు ఒబామా హయాంలో యూఎస్ సొలిసిటర్ జనరల్‌గా వ్యవహరించారు. ఇప్పటివరకు అమెరికా సుప్రీంకోర్టులో 50కి పైగా కేసులను వాదించారు. గతంలో పలుమార్లు ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా నీల్ న్యాయస్థానాల్లో వాదించిన సందర్భాలున్నాయి. 2017లో ట్రంప్ తొలిసారి అధికారంలో కొన్ని దేశాలపై విధించిన ప్రయాణ ఆంక్షలకు వ్యతిరేకంగా నమోదైన కేసులను నీల్ వాదించారు. 'ఇంపీచ్: ది కేస్ అగైనెస్ట్ డొనాల్డ్ ట్రంప్' అనే పుస్తకాన్ని కూడా రచించారు. ఈ కేసు విచారణకు ట్రంప్ ప్రత్యక్షంగా హాజరుకావాలని తొలుత భావించారు. అయితే, కొన్ని కారణాల వల్ల ఆ ఆలోచనను విరమించుకున్నారు. ప్రభుత్వం తరఫున ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ హాజరుకానున్నారు. ఈ కేసు విచారణపై ట్రంప్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. ఇందులో మేం గెలిస్తే.. ప్రపంచంలోనే అత్యంత సంపన్న, సురక్షితమైన దేశంగా అమెరికా నిలుస్తుంది. ఒకవేళ ఓడిపోతే పేద దేశంగా మారుతుంది. అలా జరగొద్దని



## సంపాదకీయం

# పాక్‌ను ఎగదోసే పనిలో ట్రంప్ !

ట్రంప్‌కు పిచ్చిపట్టిందని ఎవరైనా అనుకుంటే పొరపాటే.. ఎందుకంటే ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు, ఆయన చర్యలు కేవలం భారత్‌ను టార్గెట్ చేస్తున్నవిగా గుర్తించాలి. భారత్ ఆర్థికంగా ఎదగడం ఒక ఎత్తయితే..సైనికపాటవంలో అమెరికాను ధిక్కరించే స్థాయికి చేరుకుంటుందన్న భయం కూడా కనిపిస్తుంది. ముఖ్యంగా ఆపరేసన్ సిందూర్‌లో భారత్ సైనిక పాటవం అజేయంగా నిలిచింది. పాక్‌కు అమెరికా ఇచ్చిన యుద్ధవిమానాలను కూడా తుత్తినియలు చేసింది. ఇదే ప్రధాన కారణంగా ట్రంప్‌ను నిద్రలేకుండా చేస్తోంది. అందుకే ఇటీవల ఆయన తీసుకున్న నిర్ణయాలన్నీ భారత్‌ను ఏకాకిని చేయాలన్న బలమైన సంకల్పంతో తీసుకున్నవేనని గుర్తించాలి. అన్నింటికి మించి పాక్‌ను బూచిగా చూపి బెదిరించాలన్న ధోరణి బాగా కనిపి స్తోంది. ఇందులో భారత్‌తో సమానంగా పాక్‌ను కూడ చేర్చి రెండు అణ్వాయుధ దేశాలు అంటూ పదేపదే వ్యాఖ్యానించారు. ఇప్పుడు పాక్ కూడా అణ్వాయుధ పరీక్షలు చేస్తోందన్నారు. దంతా కూడా పాక్‌లో పాగావేసి, అక్కడి నుంచి అవసరమైతే భారత్, చైనాలపై దాడులకు దిగాలన్న కుయక్తులు పన్ను తున్నారు. అందుకే భారత్ వ్యతిరేక చర్యలకు ట్రంప్ స్పీడ్ పెంచారు. సుంకాలు కావచ్చు.. వీసాలు కావచ్చు, అక్కడ అనధికారికంగా ఉన్నవారిని వేధించి, వెక్కరించి తిప్పిపంపడం కావచ్చు..ఉద్యోగాల్లో భారీతయులను తొలగించాలన్న డిమాండ్ కావచ్చు..ఇవన్నీ కూడా ఆపరేషన్ సింధూర్ తరవాత తీసుకున్న గట్టి నిర్ణయాలుగా చూడాలి. తాజాగా అణ్వాయుధ పరీక్షలు చేస్తామని చెప్పడం ద్వారా పాక్ కూడా అ÷-వాయుధాలు పరీక్షిస్తోందని చెప్పడం కూడా కేవలం భారత్‌ను బెదిరించే చర్య తప్ప మరోటి కాదు. ప్రపంచాన్ని 150 సార్లు నాశనం చేసే అణ్వాయుధాలు అమెరికా వద్ద ఉన్నాయని స్వయంగా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఆదివారం నాడు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక నుండి అమెరికా అణ్వాయుధాలను పరీక్షిస్తుందని, చాలా దేశాలు అణు పరీక్షలు చేస్తున్నాయని అన్నారు. తమ వద్ద అత్యుత్తమమైన అణ్వాయుధాలున్నాయని, అయినా పెంచుకోవల్సిన అవసరం ఉందని అన్నారు. అవి ఎలా పని చేస్తున్నాయో పరీక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. చైనా, రష్యా, ఉత్తర కొరియా దేశాల వద్ద కూడా అణ్వాయుధాలున్నాయని, కాని వారు బయటకు చెప్పరని అన్నారు. గత 30 సంవత్సరాల నుండి ఎటువంటి పరీక్షలు అమెరికా చేయలేదన్నారు. వారు అణు పరీక్షలు చేస్తునప్పుడు అమెరికా ఎందుకు చేయని దేశంగా ఉండాలని అన్నారు. ఆ దేశాలు రహస్యంగా భూగర్భంలో పరీక్షిస్తారు వాటి గురించి ప్రపంచానికి తెలియదని చెప్పుకొచ్చారు. ఇంతవరకు బాగానే ఉన్నా, కేవలం పాక్ కూడా అణ్వాయుధ పరీక్షలు చేస్తోందని చెప్పడంలో మతలబు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో పుతిన్, జిన్‌పింగ్ చాలా కఠినాత్ములు, బలమైన నాయకులు, తీవ్రంగా పరిగణించాల్సిన వ్యక్తులు అని వ్యాఖ్యానించారు. చైనాతో వాణిజ్య ఒప్పందం కుదిరింది కదా అని ఇంటర్వ్యూ చేస్తున్న జర్నలిస్టు ప్రశ్నించగా ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. 'మేము చైనాని ఓ కంట కనిపెడతాం. వారు అమెరికాను ఎల్లప్పుడూ కనిపెడ్తూ ఉంటారని అన్నారు. గత 8 నెలల కాలంలో 8 యుద్దాలను ఆపానని, భారత్, పాక్‌ల మధ్య అణుయుద్దాన్ని నివారించానని మరోసారి వ్యాఖ్యానించారు. ఇప్పటికే ట్రంప్ మీద స్వదేశంలో తీవ్రమైన వ్యతిరేకత వస్తోంది. విదేశాల్లో కుట్రలు చేస్తున్నారని, భారత్ లాంటి మిత్రదేశాన్ని దూరం చేసుకుంటున్నారని మండిపడు తున్నారు. ఇవేవీ ఆయన పట్టించుకోవడం లేదు. అంతెందుకు న్యూయార్క్ మేయర్ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ట్రంప్ డెమొక్రాట్స్ సోషలిస్టు అభ్యర్థి జోహ్రాన్ మమ్దానిపై విమర్శలు చేశారు. అతను సోషలిస్టు కాదు, కమ్యూనిస్టు అని అన్నారు. 'మమ్దాని గెలిస్తే అధ్యక్షుడిగా నేనే నిధులు కేటాయించను. ఎందుకంటే న్యూయార్క్‌ను నడిపించేది కమ్యూనిస్టు అయినప్పుడు పంపించడం వృథా' అని అక్కసు వెళ్లగక్కారు. డెమొక్రాట్స్‌లో చెడ్డవారు, కమ్యూనిస్టులు ఉంటే నేను చెడ్డవారి పక్కనే నిలబడతానని మరో మేయర్ అభ్యర్థి క్యూమోను ఉద్దేశించి ట్రంప్ పేర్కొన్నారు. ఇలా రాజకీయంగా కూడా ట్రంప్ అమెరికాలో విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ ఇదే అవకాశంగా అణ్వాయు ధాలపై వ్యాఖ్యలు చేసింది. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణ్వాయు ధాలను పరీక్షిస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇస్లామాబాద్ స్పందించింది. ఈ విషయంపై పాకిస్థాన్‌కు చెందిన ఓ ఉన్నతాధికారి అంతర్జాతీయ మీడియాకు వివరణ ఇస్తూ.. తామెప్పుడు ఇతర దేశాల కంటే ముందుగా అణు పరీక్షలను పునరుద్ధరించబోమన్నారు. అణు పరీక్షలను నిర్వహించిన మొదటి దేశం పాక్ కాదని.. అదేవిధంగా అణు పరీక్షలను తిరిగి ప్రారంభించే మొదటి దేశంగానూ తాము ఉండబోమని స్పష్టం చేశారు. ఈ విషయంపై చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావో నింగ్ సైతం స్పందించారు. బాధ్యతాయుతమైన అణ్వాయుధ దేశంగా చైనా ఎల్లప్పుడూ ఆత్మరక్షణ అణువ్యూహాన్ని సమర్థిస్తుందన్నారు. అణు పరీక్షలు నిలిపివేయాలనే విషయంలోనూ తాము అదే నిబద్ధతకు కట్టుబడి ఉంటామన్నారు. అమెరికా చేస్తున్న అణు పరీక్షలను సమర్థించుకున్న ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నా యన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించుకున్నా. ఇప్పుడు పరిస్థితులు మారాయని ట్రంప్ అన్నారు. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణుసామర్థ్యాలను పెంచుకుంటున్న నేపథ్యంలో మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిందిగా అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మొత్తంగా అమెరికా అణుపరీక్షల వ్యవహారం ఎలా ఉన్నా రష్యాచ,చైనాల సరసన పాక్‌ను కూడా చేర్చడం వెనక భారత్‌ను బెదరించే ధోరణిని ట్రంప్ ప్రకటించారు. ఎందుకంటే పాక్‌ను బల్లెంగా ఎగదోసే పనిలో ట్రంప్ బిజీగా ఉన్నాడని గుర్తించాలి. అందువల్ల ట్రంప్‌తో జాగ్రత్తగా ఉండాల్సిందే.

# బెంగాల్లో సర్‌కు వ్యతిరేకంగా మమత గళం

## కోల్‌కతా వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహణ

## ఎన్నికల సంఘం తీరుపై ఆగ్రహం



**కోల్‌కతా,నవంబర్ 4:** బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వంపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంగళవారం విరుచుకుపడ్డారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ బెంగాలీ మాట్లాడే పౌరులను లక్ష్యంగా చేసుకుని చేపట్టిన 'నిశ్శబ్ద రిగ్గింగ్' అని ఆరోపించారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా మంగళవారనాడు కోల్‌కతా వీధుల్లో భారీ ర్యాలీని మమత ముందుండి నడిపించారు. ఆమె మేనల్లుడు, టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడు అభిషేక్ బెనర్జీ కూడా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఎలక్షన్ కమిషన్ టైమ్‌లైన్ పెట్టుకుని మరీ ఇంత హడావిడిగా ఎస్ఐఆర్ నిర్వహించడాన్ని మమతా బెనర్జీ తప్పుపట్టారు. బెంగాల్‌లో 2022లో ఓటర్ రివిజన్ జరిగిందని, అందుకు రెండేళ్లు పట్టిందని అన్నారు. ఇప్పుడు ఎస్ఐఆర్ పక్రియ నెలరోజుల్లోనే పూర్తిచేయాలనుకుంటున్నారని అన్నారు. ఈసీ పారదర్శకత్వను ప్రశ్నిస్తూ... బిహార్ ఎస్ఐఆర్‌లో ఎంతమంది రోహింగ్యాలు, బంగ్లాదేశీయులను గుర్తించారో చెప్పాలన్నారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల జాబితా నుంచి అర్హులైన ఒక్క ఓటరును తొలగించినా బీజేపీ ప్రభుత్వ పతనాన్ని తమ పార్టీ చూస్తుందని మమత హెచ్చరించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల కమిషన్‌తో కేంద్రం కుమ్మక్కై ఎస్ఐఆర్ పక్రియను ఒక ఉపకరణంగా వాడుకుంటోందని విమర్శించారు. హిందీ, పంజాబీ మాట్లాడే వాళ్లు ఎలా పాకిస్థానీయులు కాదో బంగ్లా మాట్లాడే వాళ్లు బంగ్లాదేశీయులు కాదని మమత అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో ఓటర్లను బీజేపీ భయపెట్టే ప్రయత్నం చేస్తోందని, ఈ భయాలతోనే ఇప్పటికే ఏడుగురు ప్రాణాలు తీసుకున్నారని టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ అన్నారు. లీగల్ ఓటర్లను ఎన్నికల జాబితా నుంచి తొలగిస్తే ఢిల్లీలో మెగా నిరసనకు మద్దతుదారులంతా సిద్ధంతా ఉండాలని కోరారు. కాగా, టీఎంసీ నిరసనలపై బీజేపీ మండిపడింది. రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేపట్టిన ర్యాలీ ఇదని ఆక్షేపణ తెలిపింది. అక్రమ వలసదారులను తమ ఓటు బ్యాంకుగా చేసుకున్న మమతా బెనర్జీ ఇప్పుడు వారికి రక్షణ కల్పిస్తున్నారని బీజేపీ ప్రతినిధి అమిత్ మాలవీయ ఆరోపించారు.

# బీహార్ ఎన్నికల్లో వివాదాస్పద వ్యాఖ్యలు

## కేంద్రమంత్రి లలన్ సింగ్‌పై కేసు నమోదు



**పాట్నా,నవంబర్ 4:** బిహార్ ఎన్నికల ప్రచారంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రి, జేడీయూ నేత లలన్ సింగ్ పై పాట్నా జిల్లా యంత్రాంగం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. వీడియా నిఘా టీమ్ నుంచి ఫుటేజ్‌ను సమీక్షించిన అనంతరం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారనే కారణంగా భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, ప్రజాప్రాతినిధ చట్టం కింద లలన్ సింగ్‌పై అధికారులు కేసు నమోదు చేశారు. మొకామా ప్రాంతంలో జేడీయూ అభ్యర్థి అనంత్ సింగ్ తరఫున లలన్ సింగ్ ఇటీవల ప్రచారంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా పోలింగ్ రోజున విపక్ష నేతలను ఇళ్ల నుంచి బయటకు రానీయరాదని, ఇళ్లకు తాళాలు వేయాలని సూచించారు. నాయకులను ఓటు వేయకుండా అడ్డుకోవాలని, వాళ్లు ఒకవేళ రచ్చచేస్తే ఓటు వేయడానికి తీసుకు వెళ్లి తిరిగి ఇంటికే పరిమితం చేయాలని అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, కేంద్ర మంత్రి మాట్లాడిన వీడియోను ఆర్జేడీ ప్రతినిధి ప్రియాంక భారతి సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఎన్నికల కమిషన్‌ను బలహీనపరిచేలా లలన్ సింగ్ చర్యలు ఉన్నాయని, బహిరంగంగా ఓటర్లను కేంద్ర మంత్రి బెదిరిస్తుంటే ఈసీ ఎందుకు మౌనంగా ఉందని ఆమె ప్రశ్నించారు. మొకామాలో ఇటీవల దులార్ చంద్ యాదవ్ అనే జన్‌సురాజ్ కార్యకర్త హత్యకు గురికావడంతో అనంత్ సింగ్‌ను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన బేవుర్ జైలులో ఉన్నారు.




# అమెరికా బాటలో కెనడా


## భారీగా విద్యార్థి వీసాలు తిరస్కరణ



**టోరంటో, నవంబర్ 4:** అమెరికా దారిలోనే కెనడా నిర్ణయాలు కూడా ఉంటున్నాయి. కెనడాలో భారతీయ విద్యార్థి వీసాలు భారీగా తిరస్కరణకు గురయ్యాయి. ఉన్నతవిద్య చదివేందుకు దరఖాస్తు చేసుకున్న ప్రతి నలుగురిలో ముగ్గురు విద్యార్థి వీసాలను కెనడా అధికారులు తిరస్కరించారు. దీంతో భారతీయ విద్యార్థుల విషయంలో తీవ్రంగా వ్యవహరిస్తున్నట్లు అర్థం అవుతోంది. కెనడా ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ గణాంకాల ప్రకారం.. 2025 ఆగస్టులో భారతీయ విద్యార్థులు చేసుకున్న దరఖాస్తుల్లో 74 శాతం తిరస్కరణకు గురయ్యాయి. 2023లో ఆ మొత్తం 32 శాతంగా ఉంది. ఇదే సమయంలో చైనా విద్యార్థి వీసాల తిరస్కరణ రేటు 24 శాతంగా ఉండగా.. మిగతా దేశాల సగటు రేటు 40 శాతం మాత్రమే ఉండటం గమనార్హం. అంతర్జాతీయ విద్యార్థి వీసా కార్యక్రమాన్ని కఠినతరం చేసేందుకు కెనడా ప్రయత్నాలు కొనసాగిస్తోన్న తరుణంలో ఈ భారీ తిరస్కరణలు పెరిగాయి. మరోవైపు భారత్ నుంచి దరఖాస్తు చేసుకుంటున్న విద్యార్థుల సంఖ్య కూడా తగ్గిపోతోంది. విదేశీ విద్యకు అమెరికా తర్వాతి స్థానంలో ఉన్న కెనడా.. గతేడాది దాదాపు 10లక్షల మంది విదేశీ విద్యార్థులకు అవకాశం కల్పించింది. వీరిలో 41శాతం భారత్ నుంచే ఉండగా.. ఆ తర్వాతి స్థానాల్లో చైనా, వియత్నాం దేశాలు ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇక భారీ స్థాయిలో విద్యార్థి వీసాల దరఖాస్తులను కెనడా తిరస్కరించడానికి అక్కడి స్థానిక పరిస్థితులే కారణమని ఇమిగ్రేషన్ నిపుణులు అంచనా వేస్తున్నారు. నివాస కొరత, మౌలిక సదుపాయాల కల్పన ఇబ్బందిగా మారడం, స్థానిక ఖర్చులు విద్యార్థులు భరించగలరా? అన్న విషయాలపై ఆందోళనల నేపథ్యంలోనే కెనడా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. మరోవైపు అమెరికా, కెనడాలకు ప్రత్యామ్నాయం చూస్తున్న భారతీయ విద్యార్థులు జర్మనీ వైపు మొగ్గు చూపుతున్నట్లు మరో నివేదిక వెల్లడించింది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం 5 నవంబర్ 2025 కరీంనగర్


# రోజూ పరగడుపునే దొండకాయల జ్యూస్‌ను తాగితే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!



ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలకు చెందిన వారు తినే కూరగాయల్లో దొండకాయలు కూడా ఒకటి. భారత్‌తోపాటు ఆసియా దేశాలకు చెందిన వారు దొండకాయలను ఎక్కువగా తింటుంటారు. వీటినే కుంద్రు, తిండోరా అని కూడా పిలుస్తారు. దొండకాయలు మనకు పలు రకాల వెరైటీల్లో లభిస్తుంటాయి. వీటితో వేపుడు, పచ్చడి వంటివి చేసుకుంటారు. టమాటాలతో కలిపి వండినా ఎంతో రుచిగా ఉంటాయి. దొండకాయల్లో క్యాలరీలు చాలా స్వల్పంగా ఉంటాయి. వీటిల్లో అనేక రకాల విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి మనకు పోషణను, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ క్రమంలోనే దొండకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. దీని వల్ల అనేక లాభాలను పొందవచ్చని అంటున్నారు.

**డయాబెటిస్ ఉన్నవారికి..**

దొండకాయలను తినడం వల్ల షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. దొండకాయ జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే తాగుతుండాలి. దీని వల్ల శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో గ్లూకోజ్ మెటబాలిజం మెరుగు పడుతుంది. షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో ఉపశమనం లభిస్తుంది. దొండకాయల్లో ఫైబర్ అధికంగా, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. వీటి జ్యూస్‌ను రోజూ తాగుతుంటే ఫైబర్ కారణంగా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. దొండకాయలను తినడం వల్ల శరీరం మెటబాలిజం మెరుగు పడుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

దొండకాయల్లో ఉండే ఫైబర్ కారణంగా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా మలబద్దకం తగ్గుతుంది. ఇవి ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అందువల్ల వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. దొండకాయల్లో విటమిన్లు సి, ఎ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. ఈ కాయల్లో ఉండే బయో యాక్టివ్ సమ్మేళనాల వల్ల ఎంతో మేలు జరుగుతుంది. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, సాపోనిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి ఉంటాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. రక్త నాళాల వాపులు, కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. దీని వల్ల ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

**గుండె పనితీరుకు..**

దొండకాయలను తింటే పొటాషియం అధికంగా లభిస్తుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీని అదుపులో ఉంచుతుంది. దీని వల్ల హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. దొండకాయల జ్యూస్‌ను రోజూ తాగితే ఐరన్ అధికంగా లభిస్తుంది. ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. నీరసం, అలసట తగ్గిపోతాయి. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యానికి కూడా ఇవి పనిచేస్తాయి. శరీరంలో శక్తి స్థాయిలను పెంచుతాయి. ఇలా దొండకాయలను రోజూ తింటున్నా లేదా వాటి జ్యూస్‌ను సేవిస్తున్నా కూడా మనకు ఎన్నో లాభాలు కలుగుతాయి. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.



## విధుశేఖర భారతి స్వామికి ఘనంగా వీడ్కోలు

**నేటి సాక్షి, వేములవాడ:** ప్రత్యేక విమానంలో శృంగేరి పీఠానికి బయల్దేరిన శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, నల్లకుంట శంకర మఠం ధర్మాధికారులు, తెలంగాణ శృంగేరి పీఠం బాధ్యులు మంగళవారం ఘనంగా వీడ్కోలు పలికారు. అనంత విభూషిత శ్రీ దక్షిణామ్నాయ శ్రీ శారద శృంగేరి పీఠం జగద్గురువులు శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామి సంపూర్ణ అనుగ్రహ ఆశీస్సులతో తత్కరకమల సంజాతులు జగద్గురువులు శ్రీ శ్రీ విధుశేఖర భారతి స్వామి ధర్మవిజయ యాత్రలో భాగంగా 18 రోజులు తెలంగాణలోని హైదరాబాద్, కొంపల్లి, బాసర, వేములవాడతో పాటు భాగ్యనగరంలో పలు క్షేత్రాలు సందర్శించిన విషయం తెలిసిందే.



## పీసీవోఎస్ ఉన్న మహిళలు ఈ ఆహారాలను రోజూ తీసుకోవాలి.. ఎంతో ఫలితం ఉంటుంది..

ప్రస్తుతం చాలా మంది మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతోంది. హార్మోన్ల సమస్యలను చాలా మంది మహిళలు ఎదుర్కొంటున్నారు. దీని వల్ల నెలసరి సరిగ్గా రాకపోవడం, థైరాయిడ్, సంతాన లోపం వంటి సమస్యలు వస్తున్నాయి. మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడితే అది దీర్ఘకాలంలో పాలీసిస్టిక్ ఒవేరియన్ సింద్రోమ్ (పీసీవోఎస్) అనే సమస్యకు దారి తీస్తుంది. దీన్నే పీసీవోడీ అని కూడా వ్యవహరిస్తారు. ఈ వ్యాధి వచ్చిన మహిళలో రుతు క్రమం సరిగ్గా ఉండదు. రుతుక్రమం అయినప్పుడు అధిక రక్తస్రావం అవుతుంది. శరీరంపై అవాంఛిత రోమాలు వస్తాయి. మొటిమలు ఎక్కువగా వస్తుంటాయి. నెలసరి సరిగ్గా ఉండని కారణంగా సంతానం కలగడం ఆలస్యం అవుతుంది. లేదా సంతాన లోపం ఏర్పడుతుంది. అయితే పీసీవోఎస్ సమస్య ఉన్న మహిళలు డాక్టర్లచే చికిత్స తీసుకోవాలి. క్రమం తప్పకుండా మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే ఆహారం విషయంలోనూ మార్పులు చేసుకుంటే ఎంతో ఫలితం ఉంటుంది.

**పాలు, పాల ఉత్పత్తులు, మాంసం మానేయాలి..**

పీసీవోఎస్ ఉన్న మహిళలు పాలు, పాల ఉత్పత్తులు, మాంసం, చేపలు, రొయ్యలు, కోడిగుడ్లు వంటి ఆహారాలను మానేయాలి. వెజిటేరియన్ ఆహారాలనే అధికంగా తీసుకోవాలి. ఈ సమస్య మహిళలు రోజూ క్యారెట్, బీట్ రూట్, పాలకూరను తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ మూడింటినీ కలిపి జ్యూస్‌లా చేసి రోజూ ఒక కప్పు మోతాదులో తాగవచ్చు. ఉదయం లేదా రాత్రి ఏ సమయంలో తాగినా సరే ఉపయోగం ఉంటుంది. ఈ జ్యూస్ వల్ల హార్మోన్ల సమస్యలు తొలగిపోతాయి. రక్తం శుద్ధి అవుతుంది. గర్భాశయానికి జరిగే నష్టం నివారించబడుతుంది. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి. మెంతులు, వాము, పప్పు దినుసులు, సూప్‌లను ఎక్కువగా తీసుకోవాలి. మెంతులను రోజూ నీటిలో నానబెట్టి తీసుకోవచ్చు. వాము నీళ్లను తాగవచ్చు. కందిపప్పు, పెసలు వంటి వాటిని తరచూ తినాలి. ఈ విధంగా చేస్తుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

**విత్తనాలు..**

పీసీవోఎస్ ఉన్నవారు చియా విత్తనాలను రోజూ గుప్పెడు మోతాదులో నీటిలో నానబెట్టి తింటుండాలి. లేదా అవిసె గింజలను గుప్పెడు తీసుకుని పెనంపై వేయించి తినవచ్చు. గుమ్మడికాయ విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, నువ్వులు కూడా అద్భుతంగా పనిచేస్తాయి. వీటిని నీటిలో నానబెట్టి లేదా పెనంపై వేయించి తినవచ్చు. ఈ విత్తనాల్లో ఉండే ప్రోటీన్లు మహిళలకు ఎంతో మేలు చేస్తాయి. హార్మోన్ల సమస్యలను తగ్గిస్తాయి. అలాగే శక్తి లభించేలా చేస్తాయి. అదేవిధంగా జీలకర్ర నీళ్లను రోజూ తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. సోంపు గింజలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవచ్చు. దీని వల్ల హార్మోన్ల సమస్యలు తగ్గడమే కాదు, మూత్రాశయ ఇన్‌ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు. ధనియాల నీళ్లను రోజూ తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. యాలకుల పొడిని గోరు వెచ్చని నీటిలో కలిపి తాగాలి. హార్మోన్ల సమస్యలను తగ్గించడంలో ఇవి కూడా అద్భుతంగా పనిచేస్తాయి.

**పండ్లు..**

మహిళలు రోజూ దానిమ్మ పండ్లు, నల్ల ద్రాక్షలను తినడం వల్ల మేలు జరుగుతుంది. వీటి వల్ల రక్త శుద్ధి అవుతుంది. గర్భాశయానికి పోషకాలు సరిగ్గా లభిస్తాయి. దెబ్బ తిన్న కణజాలం మరమ్మత్తులకు గురవుతుంది. దీని వల్ల కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. హార్మోన్ల సమస్యలు తగ్గుతాయి. పీసీవోఎస్ నుంచి త్వరగా బయట పడవచ్చు. ఈ సమస్య ఉన్న మహిళలు ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉన్నా కూడా హార్మోన్ల సమస్యలు వస్తాయి. వాటిని తగ్గించేందుకు గాను యోగా, ధ్యానం వంటివి చేయాలి. రోజూ కనీసం 30 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ చేస్తున్నా ఉపయోగం ఉంటుంది. శ్వాస వ్యాయామాలు కూడా ఎంతగానో ఉపయోగపడతాయి. అలాగే ఉష్ట్రాసనం, నౌకాసనం, బద్ధ కోణాసనం వంటి ఆసనాలను వేస్తున్నా కూడా మహిళలు హార్మోన్ల సమస్యలను తగ్గించుకోవచ్చు. పీసీవోఎస్ నుంచి బయట పడతారు. ఆరోగ్యంగా ఉంటారు.

## మీ పిల్లలకు తరచూ దగ్గు, జలుబు వస్తున్నాయా..?

### ఈ చిట్కాలను పాటిస్తే వారిలో రోగ నిరోధక శక్తిని పెంచవచ్చు..!

సీజన్లు మారినప్పుడు లేదా వాతావరణంలో మార్పులు వచ్చినప్పుడు సహజంగానే ముందుగా చిన్నారులకు దగ్గు, జలుబు, జ్వరం వస్తుంటాయి. రోగ నిరోధక శక్తి వారిలో తక్కువగా ఉంటుంది కనుక ఇలా జరుగుతుంది. దీంతో వారు తీవ్రంగా ఇబ్బంది ఎదుర్కొంటారు. రోగ నిరోధక శక్తి ఇంకా తక్కువ ఉండే చిన్నారులు హాస్పిటల్ పాలు కావల్సి వస్తుంది. అయితే కొన్ని రకాల ఇంటి చిట్కాలను పాటించడం వల్ల వారిలో రోగ నిరోధక శక్తి పెరిగేలా చేయవచ్చు. దీంతో సీజన్లు మారినప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు. చలికాలంలోనూ ఈ చిట్కాలు అద్భుతంగా పనిచేస్తాయి. ఈ సీజన్‌లోనూ చిన్నారులకు తరచూ దగ్గు, జలుబు వస్తుంటాయి. కనుక ఈ చిట్కాలను పాటిస్తే ఉపయోగం ఉంటుంది. మన ఇంట్లో లభించే పదార్థాలతోనే ఆయా చిట్కాలను పాటించడం వల్ల చిన్నారుల్లో సహజసిద్ధంగానే రోగ నిరోధక శక్తిని పెంచవచ్చు. ఇందుకు ఎలాంటి మెడిసిన్లను వాడాల్సిన అవసరం లేదు.

**పసుపు, తేనె..**



చిన్నారుల ఆరోగ్యానికి పసుపు, తేనె ఎంతో మేలు చేస్తాయి. ఇవి అద్భుతమైన లాభాలను అందిస్తాయి. పసుపు వల్ల రక్త నాళాల వాపులు తగ్గుతాయి. అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తేనె కూడా ఈ విషయంలో అద్భుతంగా పనిచేస్తుంది. కనుక ఈ రెండింటినీ కలిపి చిన్నారులకు ఇవ్వాల్సి ఉంటుంది. పావు టీస్పూన్ పసుపు, అర టీస్పూన్ తేనెను కలిపి చిన్నారులకు రోజూ రాత్రి పూట నిద్రకు ముందు ఇవ్వాల్సి ఉంటుంది. దీని వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారి రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. అల్లం రసం లేదా కషాయం సేవించడం వల్ల కూడా రోగ నిరోధక శక్తిని పెంచవచ్చు. దగ్గు, జలుబు, జ్వరం వంటి సమస్యలను తగ్గించడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. అర టీస్పూన్ తులసి ఆకుల రసంలో తేనె 5 చుక్కలు, కొద్దిగా అల్లం రసం కలిపి చిన్నారులకు ఇస్తుండాలి. దీన్ని ఉదయం పూట పిల్లలకు తాగించాలి. దీని వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

**బెల్లం..**

బెల్లాన్ని మనం తరచూ తీపి వంటకాల తయారీలో ఉపయోగిస్తుంటాం. అయితే చిన్నారుల్లో రోగ నిరోధక శక్తిని పెంచేందుకు బెల్లం అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి కనుక బెల్లం చిన్నారులకు ఎంతో మేలు చేస్తుంది. రోజూ చిన్న బెల్లం ముక్కను పిల్లలు తినేలా చూడాలి. దీని వల్ల శక్తి లభించి వారు ఉత్సాహంగా మారడమే కాదు, బద్దకస్తులుగా మారకుండా ఉంటారు. యాక్టివ్‌గా చదువుకుంటారు. అలాగే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. ఇక వేపాకులు కూడా చిన్నారులకు అద్భుతంగా పనిచేస్తాయి. ఈ ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచి ఇన్‌ఫెక్షన్లు తగ్గేలా చేస్తాయి. శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపి రక్తాన్ని శుద్ధి చేస్తాయి. రోజూ ఉదయం పరగడుపునే పిల్లలకు 2 వేపాకులను తినిపిస్తుండడం వల్ల ఉపయోగం ఉంటుంది. వారంలో కనీసం 3 సార్లు అయినా ఇలా చేస్తుంటే ఫలితం ఉంటుంది.

**నెయ్యి..**

పిల్లలకు రాత్రి పూట పాలలో దాల్చిన చెక్క పొడి లేదా యాలకుల పొడి, లవంగాల పొడి, మిరియాల పొడి, పసుపు వంటివి కలిపి తాగిస్తుండాలి. ఘాటుగా ఉంటాయనుకుంటే కాస్త తేనె కలపవచ్చు. ఇలా చేయడం వల్ల కూడా వారిలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులను తట్టుకునే శక్తి లభిస్తుంది. పిల్లలకు రోజూ ఆహారంలో నెయ్యిని పెట్టాలి. ఇందులో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి చిన్నారులకు పోషణను అందిస్తాయి. వారిలో ఎదుగుదల సరిగ్గా ఉండేలా చూస్తాయి. అలాగే రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఇన్‌ఫెక్షన్లు తగ్గేలా చేస్తాయి. చిన్నారులకు రోజూ ఒక టీస్పూన్ చ్యవన్‌ప్రాశ్ లేహ్యాన్ని ఇస్తుండడం వల్ల కూడా ఉపయోగం ఉంటుంది. ఇది వారి శక్తి సామర్థ్యాలను పెంచుతుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. వ్యాధుల నుంచి రక్షిస్తుంది. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తుంటే చిన్నారుల్లో రోగ నిరోధక శక్తిని సులభంగా పెరిగేలా చేయవచ్చు. దీంతో వారు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారు.

## ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..? అయితే మీ శరీరంలో పొటాషియం తగినంతగా లేనట్లే.. ఏం చేయాలంటే..?



మన శరీరానికి అనేక పోషకాలు అవసరం అవుతాయన్న విషయం తెలిసిందే. పోషకాలను పొందాలంటే మనం పౌష్టికాహారం తీసుకోవాల్సి ఉంటుంది. పోషకాల్లో విటమిన్లు, మినరల్స్ కూడా ఒకటి. చాలా మంది విటమిన్లు ఉండే ఆహారాలను తింటారు. కానీ మినరల్స్ కూడా ముఖ్యమే. ఇవి మన శరీరంలో అనేక జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేందుకు దోహదం చేస్తాయి. మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇక అలాంటి మినరల్స్‌లో పొటాషియం కూడా ఒకటి. ఇది మన శరీరంలో అనేక విధులను నిర్వర్తిస్తుంది. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడి బీపీ నియంత్రణలో ఉండేందుకు సహాయం చేస్తుంది. హార్ట్ స్ట్రోక్స్ రాకుండా రక్షిస్తుంది. కండరాల నొప్పులు, కండరాలు పట్టుకుపోవడం వంటి సమస్యలను తగ్గిస్తుంది. గుండె జబ్బులు రాకుండా గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. కనుక పొటాషియం ఉండే ఆహారాలను మనం రోజూ తీసుకోవాల్సి ఉంటుంది.

**పొటాషియం లోపిస్తే..**

పొటాషియం వల్ల మన శరీరంలోని కణాలు ఉత్తేజం చెందుతాయి. యాక్టివ్‌గా మారుతాయి. దీంతో ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. నీరసం, అలసట తగ్గుతాయి. బద్ధకం పోతుంది. కండరాల పనితీరు మెరుగు పడుతుంది. నాడీ మండల వ్యవస్థ చురుగ్గా ఉంటుంది. గుండె అసాధారణ రీతిలో కొట్టుకోకుండా లయబద్ధంగా కొట్టుకుంటుంది. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. ఇలా అనేక రకాల పనులకు పొటాషియం అవసరం అవుతుంది. అయితే మన శరీరంలో పొటాషియం తక్కువగా ఉన్నా, లోపించినా పలు లక్షణాలు కనిపిస్తాయి. కండరాలు బలహీనంగా మారి తరచూ నొప్పులకు గురవుతుంటాయి. రాత్రి పూట నిద్రలో తరచూ కాలి పిక్కలు పట్టుకుపోతాయి. తీవ్రమైన అలసట, నీరసం ఉంటాయి. గుండె అసాధారణ రీతిలో కొట్టుకుంటుంది. బీపీ పెరుగుతుంది. ఆకలి ఉండదు. మానసికంగా కుంగిపోయినట్లు అవుతారు. వికారంగా ఉండడం, వాంతికి వచ్చినట్లు అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొందరికి మల విసర్జన చేసేటప్పుడు రక్తం కూడా వస్తుంది.

**ఎంత అవసరం..**

పొటాషియం సూక్ష్మ పోషకాల జాబితాకు చెందుతుంది. కనుక ఇది రోజూ మనకు చాలా స్వల్ప మొత్తంలో అవసరం అవుతుంది. సాధారణంగా మనకు రోజుకు అవసరం అయ్యే పొటాషియం స్త్రీలు, పురుషులకు వేర్వేరుగా ఉంటుంది. పురుషులకు అయితే రోజుకు 3400 మిల్లీగ్రాముల మేర పొటాషియం కావాలి. అదే స్త్రీలకు అయితే 2600 మిల్లీగ్రాముల పొటాషియం అవసరం అవుతుంది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు రోజుకు 2900 మిల్లీగ్రాముల మేర పొటాషియం కావాల్సి ఉంటుంది. పొటాషియంను మన శరీరం నిల్వ చేసుకోదు. కనుక రక్తంలో అధికంగా పొటాషియం ఉన్నప్పటికీ శరీరం దీన్ని మూత్రం ద్వారా బయటకు పంపిస్తుంది. అయితే తీవ్రమైన కిడ్నీ సమస్యలు ఉన్నవారు పొటాషియం ఉండే ఆహారాలను మరీ అతిగా తీసుకోకూడదు. డాక్టర్ సూచన మేరకు తీసుకోవాల్సి ఉంటుంది.

**పొటాషియం ఉండే ఆహారాలు..**

పొటాషియం మనకు అనేక ఆహారాల ద్వారా లభిస్తుంది. ఆలుగడ్డలు, చిలగడ దుంపలు, పాలకూర, బీట్ రూట్ ఆకులు, అరటి పండ్లు, అవకాడో, నారింజ, తర్బూజా, కివి, గ్రేప్ ఫ్రూట్, సోయా బీన్, బొబ్బర్లు, మినుములు, బ్లాక్ బీన్స్, రాజ్మా, పప్పు దినుసులు, యాప్రికాట్స్, కిస్మిస్‌లు, ఖర్జూరాలు, పెరుగు, టమాటా, చేపలు, గుమ్మడి విత్తనాలు, బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా పప్పు, పొద్దు తిరుగుడు విత్తనాలు, అవిసె గింజలు, చియా సీడ్స్ వంటి అనేక ఆహారాల్లో పొటాషియం మనకు లభిస్తుంది. అయితే ఇవన్నీ ఎందుకనుకుంటే సింపుల్‌గా రోజుకు ఒక అరటి పండు లేదా ఒక నారింజ పండును తినవచ్చు. వీటిల్లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇలా ఆయా ఆహారాలను రోజూ తీసుకుంటే శరీరానికి పొటాషియం సమృద్ధిగా లభిస్తుంది. దీని వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు.

నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# అలింకో సహాయక పరికరాలతో మేలు

- దివ్యాంగులు, వృద్ధులు వీటిని సద్వినియోగం చేసుకోవాలి
- ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**నేటి సాక్షి, ఇల్లంతకుంట:** అలింకో, ఏడీఐపీ, ఆర్వీవై ఆద్వర్యంలో దివ్యాంగులు, వృద్ధులకు సహాయ ఉపకరణాల పంపిణీకి నిర్వహిస్తున్న శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. అలింకో, ఏడీఐపీ, ఆర్వీవై ఆద్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న శిబిరాన్ని మంగళవారం ఇన్‌చార్జి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు, వృద్ధులకు ఎంపిక కోసం చేస్తున్న ప్రక్రియను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు, వయో వృద్దులు ఉపకరణాలు, సహాయక పరికరాల గుర్తింపు కోసం క్యాంపులు నిర్వహిస్తున్నారని వివరించారు. అర్హులంతా పాల్గొనాలని సూచించారు. దివ్యాంగులు యూడీఐడీ కార్డ్ కోసం మొబైల్ లేదా మీ సేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులకు కేటాయించిన తేదీల్లో దవాఖానకు వెళ్లాలని, అక్కడ అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. దివ్యాంగులపై వివక్ష చూపవద్దని, అందరితో సమానంగా గౌరవించాలని పేర్కొన్నారు. అర్హులకు పరికరాలు అందిస్తున్న అలింకో బాధ్యులను అభినందించారు. శిబిరాల్లో అర్హత సాధించిన వారికి చేతి కర్రలు, చంక కర్రలు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు, ట్రై సైకిళ్ళు, రోలేటర్స్, ఎంఎస్ఐఈడీ కిట్, ఎంఆర్ కిట్, స్మార్ట్ కేన్, అంధుల చేతి కర్ర, ఎల్ బో క్రచ్చేస్, అంధ విద్యార్థులకు స్మార్ట్ ఫోన్లు సహాయక పరికరములు అందిస్తారని వెల్లడించారు. ట్రై పాడ్, టెట్రా ప్యాడ్,చేతి కర్రలు, వీల్ చైర్, వాకర్స్, వాష్ రూమ్ వీల్ చైర్, నడుం పట్టి, మెడ పట్టి, వినికిడి యంత్రాలు, ఫూట్ కేర్ యూనిట్, వాకింగ్ స్టిక్ విత్ సీట్, చంక కర్రలు, ఫోమ్ కుషన్, మోకాళ్ల పట్టీలు, సహాయక పరికరములు ఇస్తారని తెలిపారు. దివ్యాంగులు, వృద్దులు కావాల్సిన పత్రాలు వెంట తీసుకుని రావాలని సూచించారు. ఈ నెల 6వ తేదీ గురువారం చందుర్తి రైతు వేదికలో, 7 వ తేదీన శుక్రవారం వేములవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయాల సముదాయంలో, 10న సోమవారం ముస్తాబాద్ రైతు వేదికలో, 11 వ తేదీన మంగళవారం సిరిసిల్ల సినారే కళామందిరంలో శిబిరాలు నిర్వహిస్తారని ఇన్‌చార్జి కలెక్టర్ తెలిపారు. ఈ శిబిరంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఎంపీడీఓ శశికళ, తదితరులు పాల్గొన్నారు.



### కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర అందుతుందని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో నిర్వహిస్తున్న ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలు, కొనుగోళు పరిశీలించారు. రైతులకు అన్ని వసతులు కల్పించాలని, తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి తరలించాలని అధికారులకు సూచించారు.

### ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని వినియోగించుకోవాలి

అర్హులైన వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సాయాన్ని వినియోగించుకొని నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ సూచించారు. ఇల్లంతకుంట లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లును పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో లబ్ధిదారులు తమ కలల ఇంటిని పూర్తి చేసుకోవాలని సూచించారు. సందర్శనలో గృహ నిర్మాణ శాఖ పీడీ శంకర్, ఎంపీడీఓ శశికళ తదితరులున్నారు.



# యూకో బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి

### ఖాతాదారుల సమావేశంలో జీఎం అమిత్‌వాస్తవ

**నేటి సాక్షి, కరీంనగర్:** యూకో బ్యాంకు సేవలు, పథకాలను వినియోగించుకోవాలని జనరల్‌మేనేజర్‌అమిత్‌వాస్తవ పేర్కొన్నారు. యూకో బ్యాంకు కరీంనగర్ శాఖను నవీకరించిన సందర్భంగా ఖాతాదారుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా జనరల్ మేనేజర్ అమిత్ వాస్తవ, జోనల్ మేనేజర్ ఎన్ శ్రీకాంత్, ఏజీఎం శక్తి కుమార్ సింగ్, భూక్యా మనోజ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అమిత్‌వాస్తవ మాట్లాడారు. యూకో బ్యాంకు పథకాలను వివరిస్తూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జోనల్ మేనేజర్ ఎన్. శ్రీకాంత్ మాట్లాడుతూ రైస్ మిల్లులు, గ్రానైట్ ఇండస్ట్రీస్ కు, హాస్పిటల్ రంగాలకు ప్రత్యేక పథకాలు ఉన్నాయని, సైబర్ నేరల పట్ల అవగాహన కల్పిస్తూ యూకో బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏజీఎం శక్తి కుమార్ సింగ్, భూక్యా మనోజ్ కుమార్ ప్రసంగిస్తూ యూకో బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్రాంచ్‌మేనేజర్ రాపెల్లి రవీందర్ మాట్లాడుతూ అన్ని రకాల ఖాతాదారులకు ప్రత్యేక పథకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతరం జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు బోయినపల్లి నర్సింగ్ రావు, నరహరి జగ్గారెడ్డి, ఇతర ఖాతాదారులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ఖాతాదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పరిశీలన

**నేటి సాక్షి, సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మిగిలిన సీట్ల భర్తీకి మంగళవారం నిర్వహిస్తున్న కౌన్సెలింగ్ ను ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. 2025-2026 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీకి ఇటీవల దరఖాస్తులు ఆహ్వానించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాలలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం కౌన్సెలింగ్ నిర్వహించగా, ఇన్‌చార్జి కలెక్టర్ పరిశీలించారు. విద్యాలయంలో ఏర్పాటు చేసిన వివిధ డెస్క్ లు, సర్టిఫికెట్ల పరిశీలనను సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల కో ఆర్డినేటర్ జే జే థెరిసా తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు 'బస్తీబాట'

**నేటి సాక్షి, హైదరాబాద్:** ఈ నెల 23న సరూర్ నగర్ స్టేడియంలో లక్షలాది మందితో జరిగే మాల రణభేరి మహాసభ కోసం హైదరాబాద్ నగరం నుంచి వేలాది మందిని తరలించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం మాల మహానాడు రాష్ట్ర కమిటీ బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో భాగంగా మాలలకు వర్గీకరణ, రోస్టర్ పాయింట్ల ద్వారా జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు వివరించింది. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ అధ్యక్షుడు జీ. చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు ప్రేమ్ నగర్‌లోని మాల వీధుల్లో తిరిగి వారిని చైతన్య పరిచి, అంబేద్కర్ భవన్‌లో మాలల రణభేరి మహాసభ పోస్టర్, కరపత్రాన్ని ఆవిష్కరించారు.



# పత్తి రైతులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేయాలి

### ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**నేటి సాక్షి, సిరిసిల్ల:** జిల్లాలోని పత్తి రైతులు తమ పంటను విక్రయించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 6వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లులు సమ్మె ప్రారంభిస్తున్నారనే తెలియజేసిన నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మార్కెటింగ్, సీసీఐ, పోలీస్ ఇతర శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిన్నింగ్ మిల్లుల సమ్మెతో రైతులందరూ ఇబ్బంది పడే అవకాశం ఉందని, మిల్లుల యజమానులు సమ్మెను విరమించుకోవాలని సూచించారు. సమ్మె కారణంగా, రైతులెవరికీ ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాన్ని, మార్కెటింగ్, వ్యవసాయ, సిసిఐ అధికారులను ఆమె ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోళ్లు పక్కాగా చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# ప్రైవేట్ కంప్లయింట్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### జిల్లా ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి పుష్పలత




**నేటి సాక్షి, సిరిసిల్ల:** ఈ నెల 15న జరిగే ప్రత్యేక లోక్ అదాలత్ లో ప్రైవేట్ కంప్లయింట్ కేసులు, పాత కేసుల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఇన్‌చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు పుష్పలత అన్నారు. మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో సిరిసిల్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులతో స్పెషల్ లోక్ అదాలత్ పై సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ ప్రజల మేలు కోసం పాత కేసుల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న చిన్న క్రిమినల్ కేసులు, ఇతర కంపౌండబుల్ కేసులను ఆధునిక పద్ధతుల్లో సమర్థవంతంగా పరిష్కరించేందుకు, ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ఉపయోగపడుతుందని అన్నారు. కోర్టులపై కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు, ప్రజలకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని గుర్తుచేశారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ గారు, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జే. శ్రీనివాసరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత చేరువయ్యేలా విధులు నిర్వర్తించాలి

### ఎస్పీ మహేశ్ బీగితే

**నేటి సాక్షి, ఎల్లారెడ్డిపేట:** ప్రజలకు మరింత చేరువయ్యేలా విధులు నిర్వర్తించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బీగితే అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు,స్టేషన్ రికార్డ్స్ పరిశీలించి, పెండింగ్ కేసులపై రివ్యూ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని అన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు మెరుగు పర్చుకుంటూ గ్రామస్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో రౌడీషీటర్లను తనిఖీ చేయాలని, ప్రతిరోజూ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకురావాలని సూచించారు. ఎస్పీ వెంట ఎస్ఐ రాహుల్ రెడ్డి , సిబ్బంది ఉన్నారు.



# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

బుధవారం 5 నవంబర్ 2025 | కరీంనగర్




# ఐసీసీ మీటింగ్‌కు మొహ్సిన్ నఖ్వీ డుమ్మా



భారతదేశం ఆసియా కప్ 2025 విజేతగా నిలిచి నెల రోజులు దాటినా.. ఇప్పటివరకు టీమిండియాకు కప్ దక్కలేదు. ఈ విషయంలో పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ ఛైర్మన్, ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్ అయిన మొహ్సిన్ నఖ్వీ తీరు వివాదాస్పదంగా మారింది. భారత్ తరఫున బీసీసీఐ కప్ ఇవ్వాలని పదేపదే లేఖ రాసినా నఖ్వీ పట్టించుకోవట్లేదు. ఈ సమస్య ఇప్పుడు దుబాయ్‌లో జరుగుతున్న ఐసీసీ ఎగ్జిక్యూటివ్ బోర్డు మీటింగ్‌లో చర్చకు రానుంది. అయితే, ఈ మీటింగ్‌కు నఖ్వీ గైర్హాజరయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. బీసీసీఐ హెచ్చరికకు భయపడే ఆయన సమావేశాన్ని తప్పించుకుంటున్నారా అనే చర్చ జరుగుతోంది. ప్రస్తుతం దుబాయ్‌లో ఐసీసీ ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశాలు జరుగుతున్నాయి. ఈ కీలక సమావేశాలకు ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్ అయిన మొహ్సిన్ నఖ్వీ హాజరు కావడం కష్టమని తెలుస్తోంది. దేశీయ రాజకీయ సమస్యల కారణంగానే నఖ్వీ దుబాయ్‌కు రాలేకపోతున్నారని పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ వర్గాలు చెబుతున్నాయి. అయితే, ఈ సమావేశంలో బీసీసీఐ ఆసియా కప్ ట్రోఫీ అప్పగించడంలో ఆలస్యంపై అంశాన్ని లేవనెత్తే అవకాశం ఉంది. దీని వలన నఖ్వీపై ఒత్తిడి పెరగవచ్చని భావిస్తున్నారు. నఖ్వీ స్థానంలో బోర్డు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుమైర్ సయ్యద్ ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశంలో పాల్గొంటారు. నవంబర్ 7న జరగబోయే కీలక బోర్డు మీటింగ్‌లో కూడా సయ్యద్ పాకిస్తాన్ తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంది. నఖ్వీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనే ఛాన్స్ కూడా ఉంది. సెప్టెంబర్ చివరి వారంలో ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ జరిగింది, కానీ కప్ మాత్రం ఇంకా విజేతలైన టీమిండియాకు అందలేదు. ఆసియా కప్ ఫైనల్ ముగిసిన నెల రోజులు దాటినా, ట్రోఫీ ఇప్పటికీ దుబాయ్‌లోని ఏసీసీ ప్రధాన కార్యాలయంలో లాక్ చేసి ఉంది. ట్రోఫీని వెంటనే ముంబైకి పంపించాలని బీసీసీఐ, ఏసీసీకి లేఖ రాసింది. అయితే, నఖ్వీ మాత్రం బీసీసీఐ ప్రతినిధికి లేదా భారత జట్టు సభ్యుడికి తానే స్వయంగా కప్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. అందుకే కప్ అప్పగించడంలో ఆలస్యం జరుగుతోంది. ఫైనల్ మ్యాచ్ అనంతరం భారత ఆటగాళ్లు నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని స్వీకరించడానికి నిరాకరించడం ఈ వివాదానికి మూల కారణం. నఖ్వీ భారత్ వ్యతిరేక ప్రకటనలు చేశారనే కారణంతో టీమిండియా ఆటగాళ్లు ఫైనల్ తర్వాత ఆయన చేతుల మీదుగా కప్ అందుకోవడానికి నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే మొహ్సిన్ నఖ్వీపై చర్యలు తీసుకోవాలని బీసీసీఐ ఐసీసీ సమావేశంలో డిమాండ్ చేసే అవకాశం ఉంది. గతంలో జై షా ఐసీసీ ఛైర్మన్‌గా ఎన్నికైనప్పటి నుంచి నఖ్వీ ఏ ఐసీసీ మీటింగ్‌లోనూ పాల్గొనలేదు. నఖ్వీ పాకిస్తాన్‌లో హోం మంత్రిగా కూడా ఉన్నారు.

# త్వరలో పెళ్లి బంధంలోకి స్మృతి అడుగు



ప్రపంచ ఛాంపియన్ స్మృతి మంధాన త్వరలో వివాహం చేసుకోబోతున్నారు. స్మృతి తన ప్రియుడు పలాష్ ముచ్ఛల్ తో పెళ్లి చేసుకోనున్నారు.స్మృతి మంధాన, పలాష్ ముచ్ఛల్ దాదాపు 6 సంవత్సరాలుగా ఒకరితో ఒకరు ఉన్నారు. భారతదేశం ప్రపంచ కప్ గెలిచిన తర్వాత కూడా పలాష్, స్మృతితో కనిపించారు.స్మృతి మంధాన, పలాష్ ముచ్ఛల్ వరల్డ్ కప్ ట్రోఫీతో ఫోటో దిగారు. ఈ జంట భారతదేశం సాధించిన విజయాన్ని కలిసి సెలబ్రేట్ చేసుకున్నారు.పలాష్ తన చేతిపై స్మృతి మంధానా పేరుతో టాటూ కూడా వేయించుకున్నారు. పలాష్ తన సోషల్ మీడియాలో దీని ఫోటోను కూడా షేర్ చేశాడు.పలాష్ ముచ్ఛల్ సంగీత దర్శకుడు. పలాష్ సోదరి, గాయని పలక్ ముచ్ఛల్‌తో కూడా స్మృతి మంధానకు మంచి సంబంధం ఉంది. పలక్ ముచ్ఛల్ స్మృతి పుట్టినరోజున కలిసిన ఫోటో కూడా షేర్ చేసింది. పలాష్ 'తూ హి హై ఆషికీ', 'పార్టీ తో బనతీ హై' వంటి హిట్ పాటలపై వర్క్ చేశారు.స్మృతి మంధాన, పలాష్ ముచ్ఛల్ లవ్ స్టోరీ 2019లో ప్రారంభమైంది. పలాష్ తన సోదరి పలక్ ముచ్ఛల్ ముందు స్మృతికి ప్రపోజ్ చేశాడు, ఆమె కోసం చాలా అందమైన పాట కూడా పాడాడు.పలాష్ ముచ్ఛల్ స్మృతి మంధానతో తన సంబంధం గురించి జూలై 2024లో వెల్లడించాడు, అప్పుడు వారి సంబంధానికి ఐదు సంవత్సరాలు పూర్తయ్యాయి. పలాష్ ఇటీవల మాట్లాడుతూ స్మృతి మంధానా త్వరలో ఇండోర్ కోడలు కాబోతోందని కూడా చెప్పాడు. ఆనంద బజార్ పత్రిక ప్రకారం, ఈ జంట వివాహం నవంబర్ 20, 2025 న జరగవచ్చు. వీరి వివాహం స్మృతి స్వస్థలమైన సాంగ్లీలో జరగవచ్చు.

## పెరిగిన మహిళా క్రికెటర్ల బ్రాండ్ విలువ

ఫైనల్‌లో భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను మట్టికరిపించి తొలిసారిగా విశ్వవిజేతగా నిలిచింది. పురుష క్రికెటర్ల మాదిరిగానే తమ ప్రభావాన్ని చూపి వన్డే ప్రపంచకప్‌ను తమ సొంతం చేసుకుంది భారత మహిళా జట్టు. తమ సత్తా ఏంటో ప్రంపంచానికి చాటి చెప్పింది. ఈ విజయంతో మహిళా క్రికెటర్లపై దేశవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుసింది. వరల్డ్‌కప్ విజయంతో టీమ్ఇండియా మహిళా క్రికెటర్లకు గౌరవం, గుర్తింపు మాత్రమే కాకుండా, వాణిజ్య విలువ కూడా ఆకాశాన్నంటింది. ఇప్పుడు వీరిని బ్రాండ్ ప్రపంచం కొత్త స్టార్‌లుగా చూస్తోంది. మొత్తంగా చూస్తే ఈ ప్రపంచ కప్ విజయం భారత మహిళా క్రీడాకారిణులకు ఒక కొత్త శకానికి నాంది పలికింది. మహిళా వరల్డ్‌కప్ ఫైనల్ ముగిసిన 24 గంటల వ్యవధిలోనే హర్మన్‌ప్రీత్, స్మృతి మంధాన, షెఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ వంటి ఆటగాళ్ల బ్రాండ్ విలువలు 25 నుంచి 100 శాతం వరకూ పెరిగినట్లు సమాచారం. మొదటి సారిగా ఐసీసీ ప్రపంచ కప్‌ను గెలుచుకున్న తర్వాత మైదానంలో భావోద్వేగపూరితమైన దృశ్యం ఆవిష్కృతమైంది. గెలుపు అనంతరం భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కోచ్ అమోల్ మజుందార్ పాదాలను తాకి నమస్కరించింది. దీంతో భారత గురు- శిష్య సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనంగా ఈ చర్య నిలిచింది. మజుందార్ వెంటనే ఆమెను ఆప్యాయంగా పైకిలేపారు. కాగా ఈ విజయం కోచ్, కెప్టెన్ ఇద్దరి కళ్లలో ఆనంద బాష్పాలను నిపింది.

# జైస్వాల్ మెరుపు సెంచరీ

## పలు రికార్డులు నమోదు

భారత యువ క్రికెట్ సంచలనం యశస్వి జైస్వాల్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ మరో సెంచరీ సాధించాడు. ప్రస్తుతం రాజస్థాన్‌తో జరుగుతున్న రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ముంబై తరఫున ఆడుతున్న జైస్వాల్, రెండో ఇన్నింగ్స్‌లో మెరుపు సెంచరీతో జట్టును కష్టాల నుంచి గట్టెక్కించాడు. ఈ సెంచరీతో అతను తన అద్భుతమైన టచ్‌ను ప్రదర్శించడమే కాక, గత 45 ఏళ్లలో టెస్ట్ క్రికెట్‌లో అత్యుత్తమ సగటు కలిగిన ఓపెనర్లలో నెంబర్ 1 స్థానంలో ఎందుకు ఉన్నాడో మరోసారి నిరూపించాడు. రాజస్థాన్‌తో జరుగుతున్న రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ముంబై జట్టు తరఫున ఆడుతున్న యశస్వి జైస్వాల్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన చేశాడు. జైస్వాల్ కేవలం 120 బంతుల్లోనే 11 బౌండరీల సహాయంతో ఈ సెంచరీని పూర్తి చేశాడు. ఈ సెంచరీతో రాజస్థాన్ మొదటి ఇన్నింగ్స్‌లో తీసుకున్న భారీ ఆధిక్యం (300o రన్స్) ఒత్తిడి నుంచి ముంబై జట్టును గట్టెక్కించాడు. ఇది అతని ఫస్ట్ క్లాస్ క్రికెట్ కెరీర్‌లో 17వ సెంచరీ కావడం విశేషం. అంతేకాక, రెడ్ బాల్ క్రికెట్ ఆడిన గత నాలుగు ఇన్నింగ్స్‌లలో అతను రెండు సెంచరీలు, మూడు యాభైకి పైగా స్కోర్‌లు చేశాడు. ఈ సెంచరీతో యశస్వి జైస్వాల్ కేవలం దేశీయ క్రికెట్‌లో మాత్రమే కాక, అంతర్జాతీయ స్థాయిలో కూడా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కనీసం 2,000 టెస్ట్ పరుగులు చేసిన ఓపెనర్లలో, జైస్వాల్ ఒక అరుదైన రికార్డును నెలకొల్పాడు. అతను 1980 నుంచి ఇప్పటివరకు ఉన్న ఓపెనర్లలో అత్యుత్తమ సగటు కలిగిన బ్యాటర్‌గా నిలిచాడు. యశస్వి జైస్వాల్ సగటు 52.60గా ఉంది. ఈ విషయంలో అతను ఆస్ట్రేలియా దిగ్గజం మాథ్యూ హేడెన్‌ను వెనక్కి నెట్టాడు, హేడెన్ సగటు 50.73 గా ఉంది. ఈ గణాంకాలు టెస్ట్ క్రికెట్‌లో అతని అద్భుతమైన స్థిరత్వాన్ని తెలియజేస్తాయి. రాజస్థాన్ మొదటి ఇన్నింగ్స్ భారీ ఆధిక్యం కారణంగా, ముంబై జట్టు రెండో ఇన్నింగ్స్‌లో కష్టాల్లో ఉండే అవకాశం ఉంది. ఈ సమయంలో జైస్వాల్ ఇన్నింగ్స్ జట్టుకు చాలా అవసరం. యశస్వి జైస్వాల్, ముషీర్ ఖాన్ జోడి మొదటి వికెట్‌కు ఏకంగా 149 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి, ముంబైకి పటిష్టమైన పునాదిని వేశారు. ముషీర్ ఖాన్ 63 పరుగులు చేసి ఔటైనా, జైస్వాల్ క్రీజులో నిలకడగా ఉండి తన సెంచరీ పూర్తి చేశాడు. అతని ఈ అసాధారణ ఇన్నింగ్స్ ముంబైని సురక్షితమైన స్థితికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించింది.

# శ్రీచరణి వల్లే భారత్ గెలిచింది

## శ్రీచరణిపై అశ్విన్ ప్రశంసల జల్లు





భారత మహిళా స్పిన్నర్, తెలుగు తేజం నల్లపురెడ్డి శ్రీచరణిపై మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. శ్రీ చరణి అద్భుత ప్రదర్శనతోనే టీమిండియా విజేతగా నిలిచిందని కొనియాడాడు. మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో టీమిండియా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్లో 52 పరుగుల తేడాతో విజయం సాధించి తొలి ప్రపంచకప్‌ను ముద్దాడింది.ఈ టోర్నీలో ఆంధ్ర ప్రదేశ్, కడప జిల్లాకు చెందిన 21 ఏళ్ల శ్రీ చరణి 9 మ్యాచ్‌ల్లో 4.96 ఎకానమీతో 14 వికెట్లు పడగొట్టింది. 9 మ్యాచ్‌ల్లో ఒక్క మ్యాచ్ మినహా.. ప్రతీ మ్యాచ్‌లో వికెట్ తీసింది. ఫైనల్‌తో సహా సెమీఫైనల్లో శ్రీ చరణి కట్టడిగా బౌలింగ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రపంచకప్ ఆడిన తొలి క్రికెటర్ గుర్తింపు పొందిన శ్రీచరణి.. పటిష్టమైన ఆస్ట్రేలియాపై లీగ్ మ్యాచ్‌తో పాటు సెమీఫైనల్లో అద్భుత ప్రదర్శన కనబర్చింది. ఈ రెండు మ్యాచ్‌ల్లో ఆసీస్‌పై ఆమె 5 వికెట్లు పడగొట్టింది. సెమీఫైనల్ ఓటమి తర్వాత ఆసీస్ కెప్టెన్ అలీసా హీలీ.. భారత జట్టులో శ్రీ చరణి ప్రమాదకరమైన బౌలర్ అని పేర్కొంది. అంటేనే ఆమె ప్రభావం ఏలా ఉందో అర్థం చేసుకోవచ్చు.తాజాగా ఈ విజయంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. శ్రీ చరణిని ప్రత్యేకంగా కొనియాడాడు. భవిష్యత్తులో ఆమె సూపర్ స్టార్ అవుతుందని జోస్యం చెప్పాడు. ఆమె బౌలింగ్ టెక్నిక్ అద్భుతంగా ఉందని కొనియాడాడు. మహిళల క్రికెట్‌లో గొప్ప స్పిన్నర్లు అయిన సోఫీ ఎక్లెస్టోన్, జెస్ జోనాసెలతో శ్రీచరణిని పోల్చాడు. 'శ్రీ చరణి బంతి తిప్పే విధానం, వేగం అద్భుతం. ఆమె బౌలింగ్ టెక్నిక్ సోఫీ ఎక్లెస్టోన్, జెస్ జోనాసెన్, సోఫీ మోలినెక్స్ వంటి టాప్ స్పిన్నర్ల తరహాలోనే ఉంది. ఆమె వెయిట్ ట్రాన్స్‌ఫర్ అమోఘం. బౌలింగ్ చేసే సమయంలో ఆమె శక్తి ఏం వృథా కావడం లేదు. భవిష్యత్తు శ్రీచరణి తప్పకుండా సూపర్ స్టార్ బౌలర్ అవుతుంది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.భారత్ సాధించిన అన్ని ప్రపంచకప్‌ల కంటే ఈ విజయం ఎంతో గొప్పదని కొనియాడాడు. ముఖ్యంగా ప్రపంచకప్ టైటిల్‌ను మాజీ క్రికెటర్లు అయిన మిథాలీ రాజ్, జులాన్ గోస్వామికి అందించడాన్ని అశ్విన్ ప్రత్యేకంగా అభినందించాడు. 'భారత మహిళల జట్టు ప్రపంచకప్‌ను తీసుకెళ్లి మిథాలీ రాజ్ చేతిలో పెట్టింది. ఈ విషయంలో నేను హర్మన్ సేనను అభినందిస్తున్నా. భారత పురుషుల జట్టు ఇలా గతంలో ఎప్పుడూ చేయలేదు. కొన్నిసార్లు మీడియా ముందు మాత్రం ఏదో చెబుతుంటాం. ఆ వ్యక్తి అలా చేశాడు.. ఇలా చేశాడని గొప్పగా చెబుతాం. కానీ మాజీ ఆటగాళ్లకు క్రెడిట్ ఇవ్వడాన్ని నేను అయితే చూడలేదు. మా తరం బాగుంది. మీ తరం టీమ్ అంత గొప్పగా లేదనే చర్చలే ఎక్కువగా జరుగుతుంటాయి.

# మరో ఆసక్తికర పోరుకు భారత జట్టు సిద్ధం!




**నాలుగో టీ20లో ఆసీస్‌తో అమీతుమీ..**

**గోల్డ్ కోస్ట్ వేదికగా నాలుగో టీ20 మ్యాచ్**

**కుల్దీప్, సంజూకు ఉద్వాసన పలికే అవకాశం**

ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో 1-1తో సమంగా నిలిచిన భారత జట్టు మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. గురువారం గోల్డ్ కోస్ట్ వేదికగా జరిగే నాలుగో టీ20లో ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. మూడో టీ20లో అద్వితీయమైన ప్రదర్శనతో ఐదు వికెట్ల తేడాతో గెలుపొందిందిన భారత్.. అదే జోరును నాలుగో టీ20లోనూ కొనసాగించాలనుకుంటుంది. మరోవైపు ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌పై పట్టు సాధించాలని ఆసీస్ భావిస్తోంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మూడో టీ20లో టీమిండియా మూడు మార్పులు చేయడం జట్టుకు కలిసొచ్చింది. కాంబినేషన్ సెట్ అయ్యిందని మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. దాంతో నాలుగో టీ20లో ఎలాంటి మార్పులు చేయకుండా భారత్ బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. అదే జరిగితే కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్‌కు నిరాశే ఎదురుకానుంది.టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహాల్లో భాగంగా టీమిండియా ప్రయోగాలు చేస్తోంది.

హర్షిత్ రాణా, సంజూ శాంసన్, కుల్దీప్ యాదవ్‌లను తొలి రెండు టీ20ల్లో ఆడించగా.. జట్టు అంచనాలను అందుకోలేకపోయారు. దాంతో మూడో టీ20లో ఈ ముగ్గురిపై వేటు వేసిన గంభీర్.. జితేశ్ శర్మ, వాషింగ్టన్ సుందర్, అర్షదీప్ సింగ్‌లకు అవకాశాలు కల్పించింది. ఈ ముగ్గురు అద్భుతమైన ప్రదర్శన కనబర్చారు.గాయంతో తొలి మూడు టీ20లకు దూరంగా ఉన్న నితీష్ కుమార్ రెడ్డి అందుబాటులోకి వస్తే తుది జట్టులో చోటు దక్కనుంది. అతని కోసం శివమ్ దూబేను పక్కన పెట్టవచ్చు. ఈ ఒక్కటి మినహా తుది జట్టులో భారీగా మార్పులు జరిగే అవకాశం లేదు. బ్యాటింగ్‌లో శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ సత్తా చాటాల్సి ఉంది. ముఖ్యంగా గిల్, సూర్య వైఫల్యం విమర్శలకు దారి తీస్తోంది. గిల్ స్థానంలో సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా ఆడించాలనే డిమాండ్ కూడా వ్యక్తమవుతుంది. ఈ క్రమంలోనే అతనికి నాలుగో టీ20 కీలకంగా మారింది.

**ఆస్ట్రేలియాతో నాలుగో టీ20 ఆడే భారత తుది జట్టు(అంచనా)**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే/నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, జితేష్ శర్మ(కీపర్), అర్షదీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా



# థ్రిల్లర్ మూవీలో మీనాక్షి చౌదరి

ప్రముఖ నటి మీనాక్షి చౌదరి కొత్త పాత్రకు సంబంధించిన పోస్టర్ విడుదలైంది. నాగచైతన్య హీరోగా 'విరూపాక్ష' దర్శకుడు కార్తీక్ దండు ఓ సినిమా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మీనాక్షి చౌదరి హీరోయిన్. సోమవారమే ఈ సినిమాలో ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ ను విడుదల చేస్తామని నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ తెలిపారు. అయితే చేవెళ్ళ బసు దుర్ఘటనతో దానిని ఈ రోజుకు వాయిదా వేశారు. ఆ ప్రకారంగా మీనాక్షి చౌదరి ఫస్ట్ లుక్ పోస్టర్స్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇంకా పేరు పెట్టని ఈ మిథికల్ థ్రిల్లర్ మూవీలో దక్ష అనే ఆర్కియాలజీ సైంటిస్ట్ పాత్రను మీనాక్షి చౌదరి చేస్తోంది. తాజా విడుదలైన పోస్టర్ చూస్తుంటే... ఈ పాత్ర సినిమాలో చాలా కీలకమైందనేది అర్థమౌతోంది. దర్శకుడు సుకుమార్ సైతం నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాతో 'లాపతా లేడీస్' ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ప్రముఖ కన్నడ సంగీత దర్శకుడు అజనీశ్ బి. లోకనాథ్ దీనికి సంగీతం అందిస్తున్నాడు.




# పెద్దిలో మోహిత్ చౌహాన్ పాట

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్న 'పెద్ది' సినిమా ప్రమోషన్స్ షురూ అయ్యాయి. సినిమాకు సంబంధించి ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు. తాజాగా కథానాయికగా నటిస్తున్న జాన్వీ కపూర్ క్యారెక్టర్ రివీల్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేశారు. అలాగే ఫస్ట్ సింగిల్ టైటిల్ కూడా తెలిపారు. ఈ పాట 'చికిరి' అనే లైన్‌తో ఉంటుందని తెలిసింది. ఈ విషయాన్ని స్వయంగా ఎ.ఆర్.రెహమాన్ వెల్లడించారు. దర్శకుడు, సింగర్ మోహిత్ చౌహాన్‌తో కలిసి కీ బోర్డ్ ముందుకు కూర్చున్న ఫొటోను రామ్‌చరణ్ షేర్ చేసి ఏం వండుతున్నారు గయ్స్' అని ట్వీట్ చేశారు. దానికి 'చికిరి చికిరి.. చరణ్‌గారు' అంటూ సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్ రిప్లై ఇచ్చారు. దర్శకుడు కూడా అదే సమాధానమిచ్చారు. ప్రస్తుతం ఎక్స్‌లో వీరి సంభాషణ నెట్టింట వైరల్ మారింది. పాట కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నట్లు అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు. అయితే ఈ పాట ప్రమోషనల్ వీడియోలో రెహమాన్ కూడా కనిపించబోతున్నారు. చికిరి పాటకి సింగర్ గా మోహిత్ చౌహాన్‌ను ఎంపిక చేశారాయన. హిందీలో ఆయన ఎన్నో హిట్ చిత్రాలకు పాటలు పాడారు. అక్కడ ఆయన ఎంతో పాపులర్. 'రాక్ స్టార్' సినిమాలో మొత్తం 15 పాట ఉంటే అందులో తొమ్మిది పాటలిన మోహిత్ ఛౌహాన్‌తోనే పాడించారు రెహమాన్. దాంతో ఆయన పేరు పాపురల్ అయింది. మోహిత్ తెలుగు సంగీత దర్శకులతో ఎక్కువ పని చేయలేదు కానీ తమిళ సినిమా పాటల్ని తెలుగులో పాడారు. ఆయన వాయిస్ కాస్త డిఫరెంట్‌గా ఉంటుంది. దర్శకుడు నాగ్ అశ్విన్‌కు ఆయనపై ప్రత్యేక అభిమానంతో 'ఎవడే సుబ్రహ్మణ్యం' సినిమాలో 'ఇదేరా' అంటూ సాగే పాటను పాడించారు. తర్వాత డైరెక్ట్ తెలుగు సినిమా పాడిన సందర్భం లేదు. ఇప్పుడు 'పెద్ది' సినిమాతో తెలుగులో మళ్లీ పాడుతున్నారు. అయితే పెక్యులర్ వాయిస్ చికిరి పాటకు కొత్తదనం తీసుకొస్తుందని టీమ్ బలంగా నమ్ముతోంది.



# రాజాసాబ్ సంక్రాంతికి రావడం పక్కా

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రాల్లో ది రాజాసాబ్ సంక్రాతికి పక్కా అని నిర్మాత తేల్చి చెప్పారు.. మారుతీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవిక మోహన్, నిధి అగర్వాల్, రిద్ది హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక ఎప్పుడెప్పుడు ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందా అని అభిమానులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఇక ప్రభాస్ సినిమా అంటే వాయిదా లేకుండా రిలీజ్ ఉండదు అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ది రాజాసాబ్ కూడా అదే తరహాలో వరుస వాయిదాలు పడుతూ వస్తుంది. డిసెంబర్ 5 న అనుకున్న సినిమా మరోసారి వాయిదా పడి సంక్రాంతి బరిలో దిగింది. జనవరి 9 న ది రాజాసాబ్ రిలీజ్ కు సిద్దమవుతుంది. ఇక గతకొన్నిరోజులుగా సంక్రాంతి నుంచి కూడా రాజాసాబ్ తప్పుకుందని వార్తలు వస్తున్నాయి. తాజాగా రాజాసాబ్ వాయిదా రూమర్స్ ను నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఖండించాడు. కచ్చితంగా రాజుగారు సంక్రాంతికి వస్తున్నారని తెలిపారు. ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టనున్నట్లు.. డిసెంబర్ లో అమెరికాలో ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయనున్నట్లు చెప్పుకొచ్చారు. ఇలాంటి పుకార్లను నమ్మకుండా ఉండాలని అభిమానులను కోరాడు. ప్రసుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ సినిమాతో ప్రభాస్ ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.

# ప్రభాస్ పై కన్నేసిన రష్మిక

నేషనల్ క్రష్ రష్మిక ఈ ఇయర్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఆడియన్స్ ను అలరిస్తోంది. ఈ ఇయర్ ఇప్పటికే ఆమె నుంచి నాలుగు సినిమాలు రిలీజయ్యాయి. వాటిలో రెండు సినిమాలు హిట్టవగా మరో రెండు సినిమాలు ఫ్లాపయ్యాయి. ఇప్పుడు నవంబర్ 7న ది గర్ల్ ఫ్రెండ్ తో రష్మిక ప్రేక్షకుల ముందుకు రానుంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ప్రమోషన్స్ లో రష్మిక యాక్టివ్ గా పాల్గొంటుంది. సరికొత్త లవ్ స్టోరీతో తెరకెక్కిన ఈ మూవీలో రష్మిక కు జోడీగా దీక్షిత్ శెట్టి నటించగా, ది గర్ల్ ఫ్రెండ్ గురించి అందరూ చాలా గొప్పగా చెప్తున్నారు. ఇప్పటికే సౌత్, నార్త్ లోని పలువురు స్టార్ హీరోలతో నటించారు రష్మిక. తెలుగులో అల్లు అర్జున్, మహేష్ బాబు, విజయ్ దేవరకొండ, నాని లాంటి స్టార్లతో నటించిన రష్మిక, బాలీవుడ్ లో సల్మాన్ ఖాన్, రణ్‌బీర్ కపూర్, విక్కీ కౌశల్, సిద్ధార్థ్ మల్హోత్రా, ఆయుష్మాన్ ఖురానా లాంటి హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకున్నారు అలాంటి రష్మిక ఇప్పుడు ఇండియన్ స్టార్ హీరోపై కన్నేశారు. ది గర్ల్ ఫ్రెండ్ ప్రమోషన్స్ లో భాగంగా రష్మిక చాట్‌సెషన్ ను నిర్వహించగా, అందులో రష్మికకు ఓ ప్రశ్న ఎదురైంది. మీరు ప్రభాస్ తో కలిసి నటిస్తారా? అదే జరిగితే మీ కాంబో హైప్ దెబ్బకు నా శవం థియేటర్లో ఉంటుంది, దాన్ని కలెక్ట్ చేసుకోండని ఓ నెటిజన్ ట్వీట్ చేయగా, దానికి రష్మిక రియాక్ట్ అవుతూ సమాధానమిచ్చారు. ప్రభాస్ తో కలిసి యాక్ట్ చేయడం తనక్కూడా ఇష్టమేనని, ప్రభాస్ ఈ మెసేజ్ లు చూస్తారని ఆశిస్తున్నా.. తామిద్దరూ కలిసి ఫ్యూచర్ లో నటిస్తే తన కెరీర్లోనే ఆ సినిమా చాలా స్పెషల్ గా నిలుస్తుందని రష్మిక రిప్లై ఇచ్చారు. రష్మిక చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుండగా, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ చేయనున్న స్పిరిట్ మూవీ కోసం మేకర్స్ రష్మికను సంప్రదించారని వార్తలొచ్చాయి. కానీ తర్వాత ఆ ఛాన్స్ యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రిని వరించింది. మరి రష్మికకు ప్రభాస్ తో కలిసి నటించే ఛాన్స్ ఎప్పుడొస్తుందో చూడాలి.









# దుల్కర్ సల్మాన్..కాంత మూవీ

మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న సినిమా కాంత పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కు తున్న ఈ చిత్రాన్ని సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ పాన్ ఇండియా సినిమా నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్, టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీని నవంబర్ 14న విడుదల చేస్తున్నారు. ఇటీవలే రేజ్ ఆఫ్ కాంత ట్రాక్‌ను విడుదల చేయగా సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ సాయంత్రం 4 గంటలకు తొలిమెరుపు ఉండబోతుందని నేడు కొత్త పోస్టర్ లాంచ్ చేశారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సముద్రఖని రోల్స్‌తో డిజైన్ చేసిన పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ ఆ తొలి మెరుపు ఏంటనేది క్లారిటీ రానుంది. ఇప్పటికే కాంత మూవీ నుంచి అమ్మాడివే సాంగ్‌ను విడుదల చేశారని తెలిసిందే. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే కాంబోలో వచ్చే ఈ మెలోడీ ట్రాక్ మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. భారతీయ సినిమాలో 1960ల నాటి గత యుగానికి నివాళిగా తెరకెక్కుతున్న కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

# అదనపు అంతస్థులపై చర్యలుండవా..?

- ఫిర్యాధులకు స్పందించని
- రాజేంద్రనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు



**నేటి సాక్షి నవంబర్.4:** రాజేంద్రనగర్ సర్కిల్,పద్మశ్రీ హిల్స్ హరితవనం కాలనీల్లో జోరుగా అక్రమ అంతస్థుల భవనాలు వెలుస్తున్నాయి. అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించేది లేదని రాష్ట్ర ప్రభుత్వం ఓ పక్క తెగేసి చెబుతున్న రాజేంద్రనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అందుకు భిన్నంగా పనిచేస్తున్నారు. అంతస్తుకు ఒక రేటు ఏర్పాటు చేసుకుని పెద్ద మొత్తంలో ఆమ్యామ్యాలు తీసుకొని అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. రాజేంద్రనగర్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ కు,ఈ అక్రమ అంతస్తులపై పలుమార్లు ఫిర్యాదులు అందాయి.ఈ అక్రమ అంతస్తుపై శ్రీధర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తుందని హరితవనం కాలనీ నివాసితులు ఆరోపిస్తున్నారు. లంచాల మోజులో పడి అధికారులు అక్రమ నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు అందినా కూడా చర్యలు తీసుకోకుండా మిన్నకుండి పోతున్నారని బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజేంద్రనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు గతంలో మ్యాన్ పవర్ లేదని చెప్పుకుంటూ కాలం ఎల్లధీశారని ఇప్పుడు మ్యాన్ పవర్ పెరిగినా కూడా అక్రమ నిర్మాణాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో బహిర్గతం చేయాలని ప్రజల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని అలాగే టౌన్ ప్లానింగ్ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

# పెట్రోల్ బంక్ ను వెంటనే తొలగించాలి



- మంచల పెట్రోల్ బంక్ వెంటనే తొలగించాలని బిజెపి నాయకులు చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు
- పేద ప్రజలకేన హైడ్రా..

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** బిజెపి ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు . మున్సిపల్ మ్యానేజర్ గారికి వినతిపత్రం సమర్పించారు. నాయకులు మాట్లాడుతూ ఇది మున్సిపాలిటీ చేతగానితనం, అధికారుల పట్టిం పులేనితనం, పాలకవర్గాల అవినీతి వల్లే 100 కోట్లకు పైగా విలువ చేసి మున్సిపల్ భూమి అన్యాక్రాంతమైందని అన్నారు. 70 ఏళ్ల సమస్యను మున్సిపాలిటీ పరి ష్కరించలేక పోతున్నదంటే పాలకవర్గాలు, అధికారుల్లో ఎంతటి నిర్లక్ష్యం. అవినీతి ఉన్నదో అర్థం చేసుకోవచ్చు అని విమర్శించారు. 1964లో వివాదం ఏర్పడినప్పుటి నుంచి మున్సిపల్ పాలకవర్గాలు భూమిని స్వాధీనం చేసుకునే అంశంపై దృష్టిపెట్ట లేదు. బంక్ యాజమాన్యంతో కుమ్మక్కయి ఎన్నడూ పట్టించుకున్న దాఖలాలు లేవు. యావర్ రోడ్డు విస్తరణ నినాదం కేవలం ఎన్నికల హామీగానే మారిపోయిందని, రోడ్డు వెడల్పు లేక ఎంతోమంది రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందుతున్న అధికార పార్టీ నాయకులు పట్టించుకోవడంలేదని బిజెపి నాయకుల ఆరోపించారు. వెంటనే బంక్ నీ మరియు కాంప్లెక్స్ నీ తొలగించాలని డిమాండ్ చేశారు లేని యడల బిజెపి మున్సిపల్ కార్యాలయం మరియు పెట్రోల్ బంక్ ముట్టడిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ACS రాజు, సీనియర్ నాయకులు సిపెల్లి రవీందర్, మాజీ అసెంబ్లీ కన్వీనర్ లింగాంపెట్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, మాజీ బిజెపి పట్టణ అధ్యక్షుడు అంకర్ సుధాకర్, టకుర్ కిషోర్ సింగ్, బషెట్టి ప్రభాకర్, మాడిషెట్టి మల్లేశం, నవ్వాట్ సురేష్, బుర్ర ప్రమోద్, గొడిసెల నాగరాజు, బిట్టు, నరేష్, నల్ల నారాయణ రెడ్డి, ఎడమల వెంకట్ రెడ్డి, ఎర్ర శ్రీనివాస్ , వేముల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్ లో శ్రీ భార్గవి విద్యార్థు లు ప్రథమ స్థానం

- మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో శ్రీ భార్గవి విద్యార్థు లు ప్రథమ స్థానం
- ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకుఅభినందనలు
- అభినందనలు తెలిపిన శ్రీ భార్గవి హై స్కూల్ అధినేత పేరాలసురేష్,అధ్యాపకులు



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** మండల కేంద్రంలోని ఎంవీరాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్ నందు శ్రీ భార్గవి హై స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మండల స్థాయిలో జరిగిన ఈ పోటీలలో అత్యంత ప్రతిభను కనబరిచిన శ్రీ భార్గవి హై స్కూల్ విద్యార్థులు శవనం వెంకట స్వాతి రావి ఉష షేక్ ముసిమిల్ లకు జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సభ్యులు నామ కళాధర్ మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కళాధర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత 35 సంవత్సరాల నుండి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో చెకుముకి టాలెంట్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు మండల స్థాయిలో ఎంపికైన శ్రీ భార్గవి హై స్కూల్, విద్యార్థులు నవంబర్ 23న జరిగే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని జిల్లా జిల్లా స్థాయి పోటీలకు కర్లపాలెం మండలం నుండి ఎంపికైన శ్రీ భార్గవి హై స్కూల్ విద్యార్థులను పాఠశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ పేరాల వెంకట సురేష్, ప్రిన్సిపాల్ లక్ష్మి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వేణు, లక్ష్మీప్రసన్న సత్య శ్రీ,,దివ్య,సునీత పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

# సమస్యల పరిష్కారానికి నల్లబెల్లిలో ఎమ్మెల్యే పర్యటించాలి



- మౌళిక సదుపాయాల సమస్యల పరిష్కారానికి నల్లబెల్లిలో ఎమ్మెల్యే పర్యటించాలి
- చింతకింది కుమారస్వామి

**నేటి సాక్షి,నల్లబెల్లి నవంబర్ 4:** నల్లబెల్లి, మండల కేంద్రంలో పేరుకుపోయిన మౌళిక సమస్యలను పరిశీలించి పరిష్కరించడానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తక్షణమే పర్యటించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి కోరారు.మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవం- ణలో మంగళవారం సిపిఐ మంగళవారంనాయకులు కడియాల క్రాంతికుమార్, బీసీ నాయకులు మామిండ్ల అయిలయ్య, ఎండి నన్నేసాహెబ్, కోల లింగయ్యలతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ నల్లబెల్లి ప్రధాన రహదారిలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని, రోడ్డు పక్క కాలువలు కూలిపోవడంతో రోడ్డు ఇరువైపులా పిచ్చిమొక్కలతో నిండిపోయాయని తెలిపారు. విద్యుత్ స్తంభాలు రోడ్డు మధ్యలో ఉండటం వాహనదారులకు ఇబ్బందిగా మారిందన్నారు. అంతర్గత రహదారులు వెడల్పు లేక, సైడ్ కాలువలు లేక వర్షపు నీరు నిలిచి అసౌకర్యం కలిగిస్తున్నదన్నారు.సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయడం, సంతకు ప్రత్యేక స్థలం కేటాయించడం, తహసీల్దార్ కార్యాలయం, ఎంపిడివో, పాఠశాల ప్రాంగణాల్లో సీసీ రోడ్లు వేయడం వంటి పనులు తక్షణం చేపట్టాలని కోరారు.అలాగే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు చేతివృత్తిదారులకు మండల కేంద్రంలో వ్యాపార కేంద్రాలు ఏర్పాటు చేయడానికి స్థల సేకరణ చేసి, వృత్తిదారుల సముదాయం నిర్మించాలని ఎమ్మెల్యే మాధవరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# చారాల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 4 :** మండలంలోని పంచాయతీ కేంద్రం చారాల ఉన్నత పాఠశాలలోని పలువురు విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు చౌడేపల్లి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో రూ 10 వేల క్రీడా దుస్తులు ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ క్రీడలు మానసిక శారీరక ధృఢత్వాన్ని ఇస్తాయన్నారు క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తి కలిగి ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రేణుక గ్రామీణ బ్యాంకు సిబ్బంది ప్రవీణ్ సత్య మౌళి చందు తేజ సాయి హర్ష పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేంద్ర పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సహదేవయ్య నాగరాజ రెడ్డి నారాయణ రమణబాబు సుబ్రహ్మణ్యం మార్కండేయ వరలక్ష్మి కుసుమ ప్రతిమ వీణ రూబీ రత్నమ్మ శ్రీదేవి విద్యార్థులు పాల్గొన్నారు

# ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్ ):** మండలంలోని సాంబయ్య పల్లి గ్రామంలో మానకొండూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు సాంబయ్య పల్లెలో ఐకెపి వద్ద కొనుగోలు సెంటర్ మంగళవారం నాడు ఉమ్మడి బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ గారు మరియు డాక్టర్ వడ్నాల నరసయ్య గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చింతలపల్లి నరసింహారెడ్డి ఉపసర్పంచ్ నూకల రమణయ్య గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం మైపాల్ రెడ్డి గడ్డం రాజశేఖర్ రెడ్డి సీ ఏ మౌనిక గడ్డం కరుణాకర్ రెడ్డి గడ్డం లచ్చిరెడ్డి ముత్యాల మోహన్ రెడ్డి గొడుగు లచ్చయ్య గొడుగు తిరుపతి రమణారెడ్డి పరుశురాం రెడ్డి మహేందర్ రెడ్డి భగవాన్ రెడ్డి భగవాన్ రెడ్డి గంగారెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల లో రెండవ రోజు ప్రైవేట్ కాలేజీల నిరవధిక బంద్



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :**విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్ లో విడుదల జాప్యంపై 2వరోజు జరుగుతున్న ప్రైవేటు కాలేజీల నిరవధిక బంద్.ఈ సందర్భంగా స్థానిక తహశీల్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి నిరసన తెలియజేసిన జగిత్యాల జిల్లాకు చెందిన వివిధ ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్, నలంద డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి సురేష్ మరియు NSV డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ గోపు మునిందర్ రెడ్డి, మల్లికార్జున్ మరియు వివిధ కళాశాలల అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# వాహనాలకు సంబంధించి పత్రాలు ఉంచుకోవాలి


- సరైన పత్రాలు లేనిచో చెల్లెలు తప్పవు
- చందోలు ఎస్సై శివకుమార్

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (చందోలు) :** వాహన యజమానులు వాహనాలకు సంబంధించిన పత్రాలను బండిలోనే ఉంచుకోవాలని చందోలు ఎస్సై శివకుమార్ తెలిపారు.రేపల్లె - బాపట్ల చందొలు జాతీయ రహదారిలో మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్, డీఎస్పీ రామాంజనేయులు, సీఐ హరికృష్ణ ఆదేశాల మేరకు ప్రతిరోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలను నడిపే వారికి అవగాహన కల్పించడం తోపాటు అపరధ రుసుం విధిస్తున్నామన్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో హెల్మెట్ తలకు గాయాలు కాకుండా కాపాడుతుందన్నారు. కారు నడిపేవారు సీటు బెల్టు ధరించాలని అధికారులు తెలిపే సూచనలను చులకనగా చూడకుండా బాధ్యతగా సూచనలు స్వీకరించడం ద్వారా ప్రమాదాలు జరిగినప్పుడు సీట్ బెల్ట్, హెల్మెట్ ప్రాణానికి అండగా నిలబడతాయన్నారు. ప్రతిరోజు వాహనాల తనిఖీ నిర్వహించి వాహనదారులను ఇబ్బందులు గురి చేయడం తమ లక్ష్యం కాదని ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించడం కోసం పోలీస్ శాఖ చేస్తున్న ప్రయత్నాలన్నారు. తల్లితండ్రులు ప్రధానంగా మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్లు వాహనాలు తోలుతూ ఏదైనా ప్రమాదాలు గురైతే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలను సిబ్బంది పాల్గొన్నారు.



# బాలాజీ నగర్ లోనే నివాసం కల్పించాలి

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి :** తిరుమలలోని ఆర్బిసి సెంటర్ లో నివసిస్తున్న వారికి బాలాజీ నగర్ లో నివాసం కల్పించాలని టిటిడి ఈఓ ఏకే సింఘాల్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. టిటిడి అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ లో ఈఓ అనీల్ కుమార్ సింఘాల్ తో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సమావేశమయ్యారు. వివిధ అంశాలపై ఆయనతో ఎమ్మెల్యే చర్చించారు. తిరుమలలోని ఆర్బిసి సెంటర్ లో నివసిస్తున్న 84 మందిని తిరుపతికి తరించాలని చేస్తున్న ప్రయత్నాన్ని మానుకుని బాలాజీనగర్ లో నివాసం కల్పించాలని ఈఓ ను ఎమ్మెల్యే కోరారు. 1973లో టిటిడికి సహకరించిన ఆర్బిసి సెంటర్ నిర్వాసితులకు తిరుమలలోనే నివాసం కల్పించడం సముచితమని ఆయన అన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యేగా మెగాస్టార్ చిరంజీవి బాలాజీనగర్ వాసుల ఇళ్లకు స్లాబ్ వేయిస్తామని ఇచ్చిన హామీని గత ఎన్నికల్లో పవన్ కల్యాణ్ ఇచ్చారని ఆ హామీని త్వరగా నెరవేర్చాలని ఆయన ఈఓ ను కోరారు. అలాగే శ్రీ వెంకటేశ్వర నాట్యకలపరిషత్ రెన్యువల్ చేయడంతో పాటు ఏటా నాటకాల ప్రదర్శనకి కేటాయించే మొత్తాన్ని విడుదల చేయాలని ఆయన ఈఓ ను కోరారు. శ్రీ వకుళమాత అన్నదాన ట్రస్టు లో పనిచేస్తున్న కార్మికులకు టైమ్ స్కేల్, లడ్డు కార్డు, శ్రీవారి దర్శనం కల్పించాలని ఈఓ ను ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే తన దృష్టికి తీసుకొచ్చిన అంశాలను సానుకూలంగా పరికరిస్తామని ఈఓ అన్నారు.

# విధులకు సక్రమంగా హాజరు కానీ అధికారి..

- శిశు సంక్షేమ శాఖ, బాల రక్షాభవన్ శాఖ కార్యాలయంలో విధులకు సక్రమంగా హాజరు కానీ అధికారి....
- కార్యాలయం చుట్టూ తిరుగుతున్న బాధితులు....!?

**నేటి సాక్షి,,నారాయణపేట నవంబర్4 :** నారాయణపేట జిల్లా కేంద్రంలో గల శిశు సంక్షేమ శాఖ, బాల రక్ష భవన్ కార్యాలయంలో పనిచేస్తున్న జిల్లా అధికారి విధులకు సక్రమంగా హాజరు కావడం లేదంటూ జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులు వాపోతున్నారు. బాల కార్మికులు గా ఉన్నప్పుడు డిపాజిట్ చేసిన పదివేల రూపాయలను మేజర్ తర్వాత ఇవ్వాలంటూ బాధితులకు ఇవ్వాలంటూ ప్రభుత్వ ఆదేశాలు ఉన్న అట్టి డబ్బులను ఇవ్వడం లేదంటూ బాధితులు ఆరోపణలు చేస్తున్నారు. గల బాల రక్షణ భవన్ కార్యాలయంలో పనిచేస్తున్న విధులకు సక్రమంగా హాజరు కావడం లేదంటూ బాధితులు ఆరోపణలు చేస్తున్నారు. గతంలో డిపాజిట్ చేసిన డబ్బులను బాధితులకు తక్షణమే అందించాలంటూ బాధితులు కోరారు లేనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బాధితుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేసేందుకు సంసిద్ధమవుతున్నట్లు బాధితులు వివరించారు. పేట జిల్లా కేంద్రంలోని బాల రక్షణ భవన్ జిల్లా అధికారికి మరో రెండు జిల్లాలు అదనంగా బాధ్యతలు ఇచ్చినట్లు అధికారుల ద్వారా తెలిసింది. పేట జిల్లా కలెక్టర్ స్పందించి ఇట్టి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని బాధితులు కోరుతున్నారు.




# విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వం



- బిఎస్పీ గద్వాల్ నియోజకవర్గం అధ్యక్షులు బండారి ఎస్ రాజ్

**నేటి సాక్షి జోగులాంబ గద్వాల్ జిల్లా :** జిల్లా కేంద్రం బిఎస్పీ గద్వాల్ నియోజకవర్గం అధ్యక్షులు బండారి రాజు మాట్లాడుతూ. 8500 కోట్ల ఫీజురియంబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలి బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకునే ప్రైవేట్ కాలేజీలకు ఇంతవరకు ఫీజు బకాయిలు చెల్లించకపోవడం అన్యాయం అని అన్నారు, దీనివల్ల ఈరోజు రాష్ట్రంలో ప్రైవేట్ కాలేజీలు మూతపడడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారే పరిస్థితి ఉంది అని అన్నారు. ఈరోజు రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ కాలేజీ మూత పడడం అంటే మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతికంగా పరిపాలన చేసే హక్కు లేదన్నారు విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్ల అనేక సమస్యలు విద్యారంగంలో నెలకొన్నాయి,22 నెలలు నుంచి విద్యాశాఖకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల అనేక సమస్యలు విద్యారంగంలో నెలకొన్నాయి అని అన్నారు,పెండింగ్లో ఉన్న రూ 8500 కోట్ల ఫీజు బకాయిలు ప్రభుత్వం విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలి అన్నారు,లేని యెడల విద్యార్థుల పక్షణ బీఎస్పీ పార్టీ తరుపున మా పోరాటం ఆగదు అని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో బిఎస్పీ నియోజకవర్గం కార్యదర్శి దేవన్న, గద్వాల్ మండలం అధ్యక్షులు గుర్రం గడ్డ శివ, వరకుమార్ పాల్గొన్నారు

# ఎస్ఐ ని సన్మానించిన కేటి దొడ్డి మండల బిజెపి నాయకులు



**నేటి సాక్షి జోగులాంబ గద్వాల:కేటి దొడ్డి :** మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పి శ్రీనివాసులు గారిని మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై పి, శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాలలో అందరూ కలిసిమెలిసి ఉండాలని శాంతిభద్రతలకు అందరూ సహకరించాలని , ఆన్లైన్ సైబర్ మోసగాళ్ల వలలో పడకూడదని ఎవరైనా అనుమానస్పదంగా ఊర్లలోకి వస్తే మాకు సమాచారం ఇవ్వాలని అన్నారు.కార్యక్రమం లో మండల అధ్యక్షుడు జి, శ్రీపాద రెడ్డి. బిజెపి పార్టీసీనియర్ నాయకులు హన్మి రెడ్డి,భీమ్ రెడ్డి,మైలగడ్డ రాములు,సూర్య కాంత రెడ్డి,దేవేందర్ రెడ్డి ముంగిలి వీరేష్, ఉమిత్యల పెద్ద కరెప్ప, చిన్న కరెప్పా,కొండన్న, జమ్మన్న, తిమ్మప్ప,కేటిదో డ్డి వీరేష్ ,రఘు, ,రంగాపురం కృష్ణా, వచ్చా నాయక్, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల యొక్క ప్రతిభకు పరీక్ష



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :**విద్యార్థుల యొక్క ప్రతిభను పదును పెట్టడానికి చెక్కుముకి పరీక్ష ముఖ్య ఉద్దేశం అని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఇనకొల్లు పోలీసు రావు అన్నారు.కర్లపాలెం మండల పరిధిలో ఉన్న ఉన్నత పాఠశాలల లో ఉన్న విద్యార్థులకి మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఎం వి రాజుపాలెం ఉన్నత పాఠశాలలో జరిగాయి.ఈ పరీక్ష ఎన్. కళాధర్ జన విజ్ఞాన వేదిక ప్రతినిధి సమక్షంలో యుటిఎఫ్ ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పోలీసురావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభను ప్రోత్సహిస్తూ వారి యొక్క శక్తి సామర్థ్యాలకు ఇది చక్కని పరీక్ష అన్నారు.ఇందులో ఎంపికైన విద్యార్థులకు జిల్లా స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ నాయకులు బివి శ్రీనివాస్, వైవి నారాయణ, ఎన్ కళాధర్, ఉపాధ్యాయులు మల్లికార్జున్ రెడ్డి, సంతోష్, సుబ్బారెడ్డి వేణు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన...

## బిఆర్ఎస్ నాయకులు బండి శ్రీకాంత్ గౌడ్.



**నేటి సాక్షి జిన్నారం :** మాజీ మంత్రి హరీష్ రావు, స్వగృహంలో కలిసి పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు బండి శ్రీకాంత్ గౌడ్.

# విద్యుత్ తీగ తెగిపడి గేద మృతి



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలం కేంద్రానికి చెందినా బండపెల్లి మనోహర్ కు చెందిన పాడి గేద విద్యుత్ తీగ తెగి షాక్ తో మృతి చెందింది.మేత కోసం వ్యవసాయ భూమి వద్ద గేదెను కట్టేసిన మనోహర్. ఈదురు గాలులకు కరెంటు తీగలు తెగిపడటంతో మృత్యువాత పడ్డ గేద రోజుకు 5 లీటర్ల పాలిచ్చే గేద చనిపోవడంతో తనకు జీవనాధారం పోయిందని ఆవేదన చెందిన పాడి రైతు ప్రభుత్వ సహకారం అందించాలని కోరారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
5 నవంబర్ 2025


# మాజీ సైనికుల కార్పొరేషన్ ఏర్పాటు పై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

- **రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** విజయవాడలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాజీ సైనికులకు సంబంధించిన పలు అంశాలపై మీడియా మిత్రులతో మాట్లాడారు. ముఖ్యంగా మాజీ సైనికుల కార్పొరేషన్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం సుముఖత తెలియ జేస్తూ పది కోట్ల రూపాయల నిధులను కూడా ప్రకటించటం సంతోషదాయకమైనప్పటికీ, సంవత్సరం ఆరునెలలు గడుస్తున్నప్పటికీ నేటి వరకు మాజీ సైనికుల కార్పొరేషన్ ఏర్పాటు చేయక పోవటం బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత చాలా కార్పొరేషన్ లు ఏర్పాటు చేసినప్పటికీ, దశాబ్దాలుగా మాజీ సైనికులు ఎదురు చూస్తున్న మాజీ సైనికుల కార్పొరేషన్ మాత్రం మాటలకే పరిమితం అవ్వటం పట్ల మాజీ సైనికులు మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యులు కొంత అసంతృప్తి చెందుతున్నారని తెలియ జేశారు. ఎలాంటి నేర చరిత్ర, ఎలాంటి కేసులు లేని మాజీ సైనికుల నే కార్పొరేషన్ సభ్యులుగా ఎన్నుకోవాలి.

పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను ఏర్పాటు చేయటం మరియు కొన్ని జిల్లాలకు పేర్లు ఖరారు కోసం ప్రభుత్వం ఒక కమిటిని కూడా నియమించడం స్వాగతించవలసిన విషయమే. అయితే, జిల్లాలకు పేర్లు ఖరారులో అనేక యుద్ధాలలోనూ మరియు దేశ రక్షణలోనూ బలిదానాలు చేసిన వీర సైనికుల పేర్లను కూడా జిల్లాలకు పెట్టడానికి పరిగణన లోకి తీసుకోవాలి. ప్రస్తుత ఆధునిక భారత దేశంలో సైనికులు కానీ మాజీ సైనికులు కానీ అన్ని రంగాలలో ప్రావీణ్యత పొంది ఉంటున్నారు కాబట్టి, అర్హులైన మాజీ సైనికులకు ప్రభుత్వ రంగాలలో అవకాశాలు కల్పించే విదంగా కేవలం రెండు శాతం మాత్రమే ఉన్న రిజర్వేషన్ లను పెంచి గతంలో ఉన్నట్లు పది శాతానికి పెంచాలి. ప్రస్తుతం రాష్ట్రంలో అమలు కాబడుతున్న హారిజాంటల్ రిజర్వేషన్ పద్ధతి వలన మాజీ సైనికుల కు సరైన న్యాయం జరగట్లేదు కాబట్టి, హారిజాంటల్ రిజర్వేషన్ పద్ధతిని ఎత్తి వేసి సాధారణ పద్ధతిలో మాజీ సైనికుల కు రిజర్వేషన్ లు అమలు చేయాలి. వార్ విడోస్ కు విడోస్ కు కూడా రిజర్వేషన్ లలో ప్రత్యేక మైన అవకాశాలు కల్పించాలి. రాష్ట్రంలో విపత్కర పరిస్థితులు( వరదలు, తుఫాన్ లు లేక అల్లర్లు) సంభవించినప్పుడు పోలీసు వారికి సహకరించటానికి అన్ని రంగాలలోనూ ఉత్తమమైన శిక్షణ పొందిన మాజీ సైనికులను ఉపయోగించుకోవటానికి పోలీసు శాఖ లో మాజీ సైనికులకు ఎక్కువగా అవకాశాలు కల్పించాలి. దేశ సేవ దృష్ట్యా అనేక ప్రాంతాల్లో చదువుకునే మాజీ సైనికుల పిల్లలకు మన సొంత రాష్ట్రంలో స్థానికులు గా గుర్తించకపోవడం చాలా బాధాకరం. మన రాష్ట్రానికి చెందిన సైనికుల పిల్లలు ఎక్కడ చదువుకున్న స్థానికులుగా గుర్తించాలి. మాజీ సైనికులు రిటైర్మెంట్ తర్వాత మూడు సంవత్సరాల లోపు మాత్రమే ప్రభుత్వ భూముల కేటాయింపు కు అప్లై చేసుకునే విధానానికి స్వస్తి పలికి, మాజీ సైనికులు ఎప్పటికైనా మాజీ సైనికులు గానే పిలవబడతారు కాబట్టి తన జీవిత కాలంలో ఎప్పుడైనా ప్రభుత్వ భూములకు అప్లై చేసుకునే విదంగా జి ఓ ను సవరించాలి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల తో పాటు రాజకీయ రంగాన కూడా మాజీ సైనికులకు/మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు రిజర్వేషన్ కల్పించాలి. రాష్ట్రంలో కొన్ని చోట్ల మాజీ సైనికులపై మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యుల పై జరుగుతున్న దురాగతాలను దాడులను అరికట్టే విదంగా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలి. దేశ సేవకులైన మాజీ సైనికుల విషయంలో అవసరం అనుకుంటే ప్రత్యేకమైన జి ఓ ను విడుదల చేయాలి. ఈ రాష్ట్రంలో షుమారు ఒక లక్షా పది వేలకు పై బడి ఉన్న మాజీ సైనికులు, కుటుంబ సభ్యుల తో కలుపుకుంటే షుమారు ఆరు లక్షల మంది ఉంటారు కాబట్టి, ప్రభుత్వాలు మాజీ సైనికుల సంక్షేమం పట్ల అశ్రద్ధ వహించటం సరైన పద్ధతి కాదని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర నొక్కి వక్కాణించారు. అంతిమంగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాజీ సైనికులు మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం తో మమేకమై పని చేయుటకు మరియు ఎప్పుడూ అవసరం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం తరపున సహాయ కార్యక్రమాలలో పాల్గొనుటకు సిద్ధంగా ఉంటామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున అధ్యక్షులు తాండ్ర తో పాటు కమిటీ సభ్యులు తెలియ జేశారు. కార్యక్రమంలో స్టేట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ సూరెడ్డి శివకుమార్ (అడ్వకేట్), గౌరవాధ్యక్షులు అన్నే రామారావు, స్టేట్ కమిటీ ట్రెజరర్ కె ఉమామహేశ్వర రావు, గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ సెక్రెటరీ షేక్ మొయినుద్దీన్, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు,తాడివాక రుక్మదరరావు మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ కోసం ఉద్యమం ఉధృతం

- **రాష్ట్రవ్యాప్తంగా 42 శాతం రిజర్వేషన్ కోసం ఉద్యమం ఉధృతం**
- **మహబూబాబాద్‌లో బి.సి -ఎస్.సి - ఎస్.టి జె.ఏ.సి ఆధ్వర్యంలో రిప్రజెంటేషన్**
- **కామారెడ్డి డిక్లరేషన్ అమలు %-% 9వ షెడ్యూల్‌లో బిల్లు చేర్పు డిమాండ్**



**నేటిసాక్షి మహబూబాబాద్, నరసింహులు పేట (బి. ఆర్. నాయక్) నవంబర్ 4:** మహబూబాబా ద్ జిల్లా కేంద్రంలో ప్రారంభమైన 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్రవ్యాప్త ఉద్యమ కార్యక్రమంలో భాగంగా నేడు మహబూబాబాద్ జిల్లాలో బి.సి - ఎస్.సి -ఎస్.టి జె.ఏ.సి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి రిప్రజెంటేషన్ సమర్పించారు. ఈ రిప్రజెంటేషన్‌లో విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం బి.సి రిజర్వేషన్ బిల్లు 9వ షెడ్యూల్‌లో చేర్పు చేయాలని, అలాగే కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని కోరారు. జిల్లా కోఆర్డినేటర్ రాంపాక సుధాకర్ మాట్లాడుతూ, "42 శాతం బి.సి రిజర్వేషన్ సాధన సమితి తరఫున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఈ బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చే బాధ్యతను తీసుకోవాలి," అని తెలిపారు.

**ప్రధాన డిమాండ్స్:**

రాష్ట్ర ప్రభుత్వం మార్చి 2025లో విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బి.సి రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచుతూ ఆమోదించిన బిల్లును కేంద్రం వద్ద 9వ షెడ్యూల్‌లో చేర్పు కోసం వేగవంతం చేయాలి. రాబోయే శీతాకాల పార్లమెంట్ సెషన్‌లో ఈ బిల్లును చేర్చేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలి. 42 శాతం రిజర్వేషన్‌లో సబ్ క్యాటగిరేషన్ (ఉపవర్గీకరణ) చేసి, అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలి. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ప్రతి సంవత్సరం ₹20,000 కోట్ల బి.సి సబ్ ప్లాన్ అమలు చేయాలని, ఇప్పటి వరకు ఖర్చు చేసిన మొత్తాన్ని పెంచి ఈ ఆర్థిక సంవత్సరంలోనే ₹40,000 కోట్లు ఖర్చు చేయాలి. రాష్ట్రంలోని అన్ని నామినేటెడ్ పోస్టులు, కమిషన్లు, బోర్డులు, సలహా మండళ్లలో 90 శాతం ప్రాతినిధ్యం బి.సి, ఎస్.సి, ఎస్.టి లకు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దాసరి లక్ష్మినివాస్ (మహబూబాబాద్ మండల భాద్యులు), మంగళపెల్లి రాజకుమార్ (ఎం.జె.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు), రాయల రమేష్ (ఎం.జె.ఎస్ సీనియర్ నాయకులు), పెండ్యాల బాబు, డోనక ఐలయ్య డి.ఎస్.పి (తొర్రూర్ మండల అధ్యక్షులు), కొమ్ము ఎల్లయ్య డి.ఎస్.పి (నరసింహులపేట మండల అధ్యక్షులు), తనికేటి రాజా, రేపల్లి నరేష్ కుమార్ రజక, దొంతు పురుషోత్తం (పద్మశాలి జిల్లా యువజన అధ్యక్షులు) తదితరులు పాల్గొన్నారు. చివరగా కార్యకర్తలు గట్టిగా నినదించారు "జై పూలే..! జై భీమ్..! జై బి.సి రిజర్వేషన్..!'

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి




- **ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి...**
- **పేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్....**

**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 4 :**నారాయణపేట జిల్లా పోలీస్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్లో నేడు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. జిల్లాలోని అన్ని సర్కిల్స్, పోలీస్ స్టేషన్లలో పెండింగ్ కేసులు, దర్యాప్తు నాణ్యత, నేరల నియంత్రణ పై చర్యలు తీసుకొని ప్రజలకు మెరుగైన సేవలుఅందించాలి అని ఎస్పి గారు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, పోలీస్ అధికారులంతా బాధ్యతగా పని చేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, విసబుల్ పోలీసింగ్ విధులు నిర్వర్తించాలని తెలిపారు. నిషేధిత గంజాయి అక్రమరవాణా, మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త సీసీ కెమెరాలను ఏర్పాటు, అవి నిరంతరం పనిచేసే విధంగా మానిటర్ చేయాలని సూచించారు. దొంగతనల కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి లాంగ్ పెండింగ్ కేసులలోని నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్),వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా పరిధిలో మండల కేంద్రాల్లో ట్రాఫిక్ పోలీసులను నియమించి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని అలాగే ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను రాష్ గా నడుపుతూ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని సూచించారు. విలేజ్ పోలీసు అధికారులు గ్రామలలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతూ సామాజిక అంశాల పై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా పోలీస్ వ్యవస్థ పటిష్టతపై దృష్టి సారించాలనీ, ప్రతి అధికారి తాను బాధ్యత వహిస్తున్న ప్రాంతంలో నేరాలు జరగకుండా కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, సీఐ లు శివశంకర్, రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, సైదులు ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాముడు, నవీద్, భాగ్యలక్ష్మి రెడ్డి, అశోక్ బాబు, రాజు, విజయ్ కుమార్, బాలరాజు, రమేష్, రాము, రాజశేఖర్, రమేష్, పురుషోత్తం, నరేష్, సునీత, సురేష్, విజయ్ భాస్కర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# యూకో బ్యాంకు కరీంనగర్ శాఖా నీ నవీకరించిన సందర్భంగా....

**03.11.2025 రోజున ఖాతా దారుల సమావేశం**




**నేటిసాక్షి :** ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ అమిత్ వాస్తవ, జోనల్ మేనేజర్ ఎన్. శ్రీకాంత్ , ఏజీఎం శ్రీ శక్తి కుమార్ సింగ్ భూక్యా మనోజ్ కుమార్ మరియు వివిధ రంగాల ఖాతాదారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. జనరల్ మేనేజర్ అమిత్ వాస్తవ ప్రసంగిస్తూ యూకో బ్యాంకు యొక్క పథకాలను వివరిస్తూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, జోనల్ మేనేజర్ ఎన్. శ్రీకాంత్ ప్రసంగిస్తూ వివిధ రకాల పథకాలను వివరిస్తూ రైస్ మిల్లులకు, గ్రానైట్ ఇండస్ట్రీస్ కు, హాస్పిటల్ రంగాలకు ప్రత్యేక పథకాలు కలవు అని వివరిస్తూ , సైబర్ నేరల పట్ల అవగాహన కల్పిస్తూ యూకో బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, ఏ జీ ఏం శక్తి కుమార్ సింగ్ మరియు భూక్యా మనోజ్ కుమార్ ప్రసంగిస్తూ యూకో బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు, బ్రాంచి మేనేజర్ శ్రీ రాపెల్లి రవీందర్ మాట్లాడుతూ అన్ని రకాల ఖాతాదారులకు ప్రత్యేక పథకాలు అందుబాటులో కలవు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు బోయినపల్లి నర్సింగ్ రావు నరహరి జగ్గారెడ్డి మరియు ఇతర ఖాతాదారులు ప్రసంగించారు


# మరికల్ ఎంపిటిఓ కు ఘన సన్మానం



**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 4 :** మరికల్ మండలానికి నూతనంగా ఎంపీడీఓ గా విచ్చేసిన పృథ్వీ రాజ్ గారిని మరికల్ మండలం బీజేపీ అధ్యక్షులు వేణుగోపాల్, గొల్ల రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి మంగళవారం మర్యాద పూర్వకంగా కలవడం మంగళవారం జరిగింది. అనంతరం కాలువలు పూలమాలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉట్ల కనకయ్య అంతిమ యాత్రలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు

**సొల్లు అజయ్ వర్మ**



**నేటి సాక్షి గన్నేరువరం : ( బుర్ర అంజయ్య గౌడ్) :** మండలంలోని గునుకుల కొండాపూర్ చెందిన దళిత ముద్దుబిడ్డ ఓట్ల కనకయ్య మంగళవారం నాడు మృతి చెందాడు వారి అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చి వారిద్దరి కుమారులకు భార్య పేద కుటుంబం ప్రభుత్వం అన్ని రకాల ఆదుకోవాలని ఇందిరమ్మ ఇల్లు కుటుంబానికి పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలన్నారు బిజెపి రాష్ట్ర నాయకులు తెలంగాణ యువజన సంఘాల రాష్ట్ర సమితి అధ్యక్షులు సొల్లు అజయ్ వర్మ బోయిని హరీష్ కొంకటి గణేష్ గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
12
బుధవారం
5 నవంబర్ 2025

# మహిళా కాంగ్రెస్ బలోపేతం లక్ష్యంగా ముందుకు సాగాలి

- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి




**నేటి సాక్షి (పూరెళ్ల బాపు) జగిత్యాల టౌన్ :** ఓటు చోరీతో ఓటర్ల ఓట్లను కేంద్రంలో ఉన్న బిజెపి హరించిందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ఆరోపించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్ లో జిల్లా మహిళా కాంగ్రెస్ సాధారణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కు ముఖ్య అతీథులుగా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సుగుణ గారు, స్టేట్ జెనరల్ సెక్రెటరీ వెంకట సుబ్బమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యక్రమాల అమలుతో పాటు ఇటీవల ఓటు చోరీ సంతకాల సేకరణ విజయవంతం పట్ల అభినందించారు.

### విజయలక్ష్మి మాట్లాడుతూ

ఓటు చోరీ పై సంతకాల సేకరణకు జిల్లాలో విశేష స్పందన వచ్చిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ ప్రజాస్వామ్యంను దుర్వినియోగం చేసిందని, లోక్ సభలో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ గారు ఓటు చోరీ పై ఆధారాలు సేకరించి బయటపెట్టిన కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోకపోవడం విచారకరం అన్నారు. ప్రజాస్వామ్యం లో ఓటుకు అత్యంత ప్రాధాన్యం ఉందని, ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రభుత్వంలను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. అలాంటి ప్రజాస్వామ్యం ను అపహాస్యం చేసిందని తెలిపారు. ఎలక్షన్ ల నిర్వహణ పై అనుకూల తీర్పు వస్తుందని ఆశిస్తున్నామని, తీర్పు రాగానే ఎన్నికల నిర్వహనను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగలని విజయలక్ష్మి పిలుపునిచ్చారు. జిల్లాలో మహిళా కాంగ్రెస్ బలోపేతం దిశగా ముందుకు సాగుతున్నమ్మన్నారు. ఈ సమావేశం లో నాయకురాళ్లు అల్లాల సరిత,పులి సునీత,హనుమండ్ల జయశ్రీ, సౌజన్య, హరిత లతో పాటు మహిళా కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ షాపులో సన్న బియ్యం ప్రజా ప్రభుత్వం ,

ప్రజలకు బ్యాగులు పంపిణీ....



**నేటి సాక్షి,నారాయణపేట నవంబర్ 4 :**పేట మండలం కోటకొండ గ్రామంలోని రేషన్ డీలర్ షాపుల్లో ప్రజలకు సన్న బియ్యం ప్రజా ప్రభుత్వం పేరుతో సన్న బియ్యం తీసుకెళ్లే ప్రజలకు ఈరోజు గ్రామంలో నీ రేషన్ డీలర్ షాపుల్లో బ్యాగుల పంపిణీ చేశారు కోటకొండ మాజీ సర్పంచ్ జయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ కే శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వెంకట్ రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రాజు ప్రభంజన్ , సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు రేషన్ డీలర్ షాపుల్లో ఇంటికి ఒక రేషన్ కార్డు చొప్పున , ప్రతి లబ్ధిదారునికి బ్యాగులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు, ప్రజలు కూడా ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యాన్ని ఇంటికి తీసుకెళ్లాలని పక్కదారి పట్టించే విధంగా ఉండొద్దని ప్రజలకు వారు సూచించారు, క్రమంలో రేషన్ డీలర్ సుధాకర్, సిపిఎం పార్టీ నాయకులు దస్తప్ప,మాజీ వార్డు మెంబర్ చెవుల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారమే ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలి

పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జీవో ఎంఎస్ నెంబర్ 25 తేదీ 12.08. 2021 ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో సంఖ్యా పరంగా మరియు మీడియంల వారిగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాము కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 25 ప్రకారం కాకుండా కమిషనర్ కార్యాలయం నుండి విభిన్నంగా ఉత్తర్వులు వచ్చినందున, ఉపాధ్యాయుల సర్దుబాటు జీవో 25 ప్రకారం సర్దుబాటు చేయాలని వారన్నారు.

# విద్యార్థుల మానసిక ఉల్లాసం ఆటలతో సాధ్యం

టిడిపి అధికార ప్రతినిధి చిన్న బాబు




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** ప్రతి విద్యార్థిఆటలతోనే మానసిక విల్లాసం పొందుతారని టిడిపిచిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధికార ప్రతినిధి చిన్న బాబు అన్నారు మంగళవారం కుప్పం బాదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్యామ్ దా సౌని ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో సొసైటీ ఫర్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో క్రీడ సామాగ్రిని పంపిణీ చేశారు ఈ సందర్భంగా చిన్నబాబు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక శారీరిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించారని అన్నారు ఇలాంటి సేవా సంస్థలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడ సామాగ్రి అందించడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయ వేలు సొసైటీ ఫర్ సోషల్ సర్వీస్ సంస్థ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం ఆర్గనైజర్ యువరాజు తదితరులు పాల్గొన్నారు

# మినీ గోకులం షెడ్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



- పాకాల మండలం జింకలమిట్టలో మినీ గోకులం షెడ్ కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని, పీడీ .

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) పాకాల :** చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని పాకాల మండలం పరిధిలోని దామలచెరువు పంచాయతీ జింకలమిట్ట గ్రామంలో మినీ గోకులం షెడ్ కు భూమి పూజ.ముందుగా మినీ గోకులం భూమి పూజకు విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని గారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు. చంద్రగిరి నియోజకవర్గంలోని పాడి రైతులకు మినీ గోకులాలు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,పశు సంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును కోరిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని. ఎమ్మెల్యే పులివర్తి నాని విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి,పశు సంవర్ధక శాఖ మంత్రి. మంగళవారం దామలచెరువు పంచాయతీ జింకలమిట్ట గ్రామంలో మినీ గోకులంకు భూమి పూజచేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని గారు.అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాలలో గత పాలకులు స్వార్థ ప్రయోజనాల, నిర్లక్ష్య వైఖరితో రైతులను, రైతాంగాన్ని గాలికి వదిలేసిన గత పాలకులు.ఎలక్షన్ సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే పులివర్తి నాని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రైతులను, రైతాంగాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా వర్షాకాలంలో పాడి ఆవులు వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులు పడుతున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలానికి అన్. ఆర్. జీ.ఎస్ నిధుల ద్వారా సుమారు 267 గోకులాలను మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం.267 గోకులాలకు సుమారు 5 కోట్ల 94 లక్షల 5 వేల రూపాయలను మంజూరు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఉదాహరణకు 2 అవుల మినీ గోకుళంకు 1 లక్ష 65 వేల రూపాయలు,4 ఆవుల మినీ గోకుళంకు 1 లక్ష 90 వేల రూపాయలు,6 ఆవుల మినీ గోకుళంకు 2 లక్షల 35 వేల రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయించినట్టు ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉట్కూర్ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరబోతుంది

- త్వరలోనే ఉట్కూర్ రైల్వే స్టేషన్ క్రాసింగ్ స్టేషన్ గా అప్‌గ్రేడ్
- దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవతో భేటీ అయిన మంత్రి వాకిటి శ్రీహరి...



**నేటి సాక్షి, నారాయణపేట,నవంబర్ 4:** నారాయణపేట జిల్లాలోని: ఉట్కూర్ ను క్రాసింగ్ స్టేషన్ గా అప్‌గ్రేడ్ చేయడం స్థానిక ప్రజల చిరకాల ఆకాంక్ష అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.మంగళవారం రైల్వే నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ తో మంత్రి వాకిటి శ్రీహరి భేటీ కావడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మక్తల్ - నారాయణపేట - వికారాబాద్ జిల్లా ప్రాంతాలతో పాటు,అనేక గ్రామాల ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన వికారాబాద్-కృష్ణా కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టు భూసేకరణ కోసం రాష్ట్ర మంత్రివర్గం ఇప్పటికే రూ.438 కోట్లు కేటాయించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.122 కి.మీ రైల్వే లైన్ కృష్ణా-మక్తల్-నారాయణపేట-దామర్గిద్ద-బలంపేట-దౌల్తాబాద్-కొడంగల్-పరిగి- వికారాబాద్ అలైన్‌మెంట్ భాగంగా ఉట్కూర్ స్టేషన్లలో ఒకటిగా గుర్తించబడింది .దీనిని క్రాసింగ్ స్టేషన్గా అప్ గ్రేడ్ చేయడం వల్ల స్థానికంగా 30 గ్రామాల ప్రజలు దాదాపుగా 60000 లకు పైగా ప్రజలకు లబ్ధి చేకూరుతుందని వీరంతా కూడ జీవనోపాధి కోసం వివిధ నగరాలకు వెళ్లి రావడానికి వీలుగా ఉంటుందని ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకొని ఉట్కూర్ రైల్వే స్టేషను క్రాసింగ్ స్టేషన్ గా అప్ గ్రేడ్ చేయాలన్నారు. ఈ అంశంపై దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సానుకూలంగా స్పందించి అప్ గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జిఎం కోట్ల ఉదయ్ నాథ్,రైల్వే సెక్రటరీ శ్రీనివాస్,ఉట్కూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యజ్ఞేశ్వర్ రెడ్డి,శివ తదితరులు పాల్గొన్నారు.

# వరుస ప్రమాదాలతోనైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి



### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 4 :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పరిధిలోని మీర్జాగూడ గేటు వద్ద నిన్న జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారికి నేడు సిపిఐ కుత్బుల్లాపూర్ మండల సమితి తరపున గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయం వద్ద నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్ది రోజుల్లోనే బస్సు ప్రమాదాలు జరగడం అందులో మృతుల సంఖ్య ఎక్కువగా ఉండడం సమాజాన్ని కలిచి వేస్తుందని, ప్రమాదం జరిగిన సమయంలో అధికారులు హడావుడి చేయడమే గాని ఆ తర్వాత రెగ్యులర్ చెకప్ లు లేకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని ఇది ముమ్మాటికి అధికారుల నిర్లక్ష్యం వల్లనే జరిగిన సంఘటనగా కనిపిస్తుందని అన్నారు. ఒకవేళ అక్కడ భారీ గుంత లేకుండా ఉండి ఉంటే ఇలాంటి సంఘటన జరగకపోయేదని కావున ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ల పేరుతో డబ్బులు ఇచ్చి చేతులు దులుపుకోకుండా రోడ్డు ప్రమాదాలకు కారణమైనటువంటి అధికారులను సస్పెండ్ చేసి రవాణా శాఖ అధికారులు నిత్యం చెకప్ లు చేసుకుంటూ ఉంటే భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగవు అని అన్నారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన వాళ్లు చనిపోవడం, అనేకమంది తమ కుటుంబ సభ్యులను కోల్పోవడం వారి ఆవేదనలు, ఆక్రందనలు తీర్చలేమని కావున ప్రభుత్వం ఇప్పటికైనా కండ్లు తెరిచి అధికారులతో సక్రమంగా పని చేయించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు సిపిఐ తరఫున సంతాపాన్ని తెలియజేస్తూ మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, సిపిఐ నాయకులు హరీష్ రెడ్డి, మల్లారెడ్డి, గౌస్, ఎల్లయ్య, వెంకటేష్, జంబు, నారాయణ తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

## ఏ ఎస్ ఐ రాజేశుని శ్రీనివాస్



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** మార రమేష్ ధర్మపత్ని మార వసంతలు పురానిపేట, జగిత్యాలలో చిన్న కిరాణం దుకాణం నడిపిస్తూ కిరాయికి ఉంటున్నారు. వారి సంపాదన అంతంత మాత్రమే ఇల్లు లేదు, జాగా లేదు, చేతిలో చిల్లిగవ్వ లేదు, రమేష్ గత ఆరు నెలల నుంచి కడుపునొప్పితో బాధపడుతూ లివర్ ఇన్ఫెక్షన్ వచ్చిందని మందులు వాడిన తగ్గనందున హెర్నియా కూడా వచ్చిందని ఆపరేషన్ వెంటనే చేయాలని దానికి ఒక లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పినారనీ, చికిత్సకు చేయూత నివ్వమని ప్రార్థించగా, రాజేశుని శ్రీనివాస్ నిర్వహిస్తున్న వాసవి సేవాదళ్ ,జగిత్యాల మూడు వాట్సాప్ గ్రూపుల ద్వారా దాతల ద్వారా 47,969/- రూపాయల సహాయం సేకరించారు. అట్టి డబ్బును ఎం డి. ఆరిఫ్ అలీ ఖాన్, ఇన్స్పెక్టర్, స్పెషల్ బ్రాంచ్, జగిత్యాల చేతుల మీదుగా అందజేసినారు. నా ఆఫీస్ లో పని చేస్తున్న శ్రీనివాస్, ASI మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని తన సేవలను కొనియాడారు, తాను భవిష్యత్తులో ఇంకా చాలా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటున్నాని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ జగిత్యాల లో పనిచేస్తున్న సతీష్, SI అఫ్ పోలీస్ కూడా పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



- **కోట, వాకాడు, చిల్లకూరు,గూడూరు, డి.వి సత్రం లోని మండలాలకు సంబంధించిన గిరిజనుల సమస్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి, నవంబర్ 4:** కోట, వాకాడు, చిల్లకూరు,గూడూరు, డి.వి సత్రం లోని మండలాలకు సంబంధించిన గిరిజనుల సమస్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు గిరిజనుల సమస్యలపై తాసిల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చైల్డ్ లేబర్ అడ్వైజరీ బోర్డు మెంబర్ బషీర్ తో కలిసి సమీక్షించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కోట, వాకాడు, చిల్లకూరు,గూడూరు, డి.వి సత్రం లోని మండలాలకు సంబంధించిన గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. గిరిజనులకు జీవనోపాధి, తాగునీరు సమస్యలు, పక్కా ఇండ్లు, ఇంటి స్థలాలు, భూమి సమస్యలు, అటవీ హక్కుల కింద ఇచ్చే పట్టాలు, అంగన్వాడి భవనాలు నిర్మాణం, పాఠశాలలకు ప్రహరీ గోడలు, రోడ్డు నిర్మాణం సంబంధించిన సమస్యలు, రోడ్లు మరమ్మతులు, గ్రంథాలయాలు మొదలైన సమస్యలపై గిరిజనులు ఇచ్చిన అర్జీలపై నిచితంగా పరిశీలించి వెనువెంటనే పరిష్కారం చూపాలని సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రవి నాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాలకృష్ణ నాయక్, జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి, డి ఆర్ డి ఏ పి డి శోభన్ బాబు, మెప్మా పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా మైన్స్ అధికారి బాలాజీ నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాజా సోము, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలి సుడిగాలి పర్యటన

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి నవంబర్ 4 :** రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు రుకియా బేగం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు తొలుత శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ దర్శించుకున్నారు తర్వాత అమినిగుంట లో గల అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు అదేవిధంగా బోరకపల్లికి వెళ్లి అంగన్వాడీ కేంద్రంలో సమస్యలపై ఆరా తీశారు వీటితోపాటు చౌడేపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ను సందర్శించి మహిళా పోలీసులకు గ్రామీణ ప్రాంతాల్లో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణమే స్పందించాలని ఫోక్సు బాల్యవివాహాలు చట్టాలపై అవగాహన కల్పించాలని కోరారు అనంతరం పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పీడీ వెంకటేశ్వరి రిటైర్డ్ ఎస్పి పిసి స్వామి పుంగనూరు రూరల్ సీఐ రాంభూపాల్ తహసిల్దార్ పార్వతి సిడిపిఓ రాజేశ్వరి ఎంపీడీవో లీలా మాధవి ఎస్సై నాగేశ్వరరావు సూపర్వైజర్లు సులోచన రాధ పలువురు అధికారులు పాల్గొన్నారు



# పశువులు ఆరోగ్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోండి




- **గుండ్రెడ్డిపల్లి లో విజయవంతంగా ఉచిత పశు వైద్య శిబిరం**

**నేటి సాక్షి (భూమయ్య) మెదక్ జిల్లా. తూప్రాన్ :** పశువులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే వాటి పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం అని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య తెలిపారు. మంగళవారం ఇంటర్ నేషనల్ లయన్స్ క్లబ్స్ 320 డి డిస్ట్రిక్ట్ సెక్రెటరీ ఫర్ వెటర్నరీ క్యాంప్స్ లయన్ డాక్టర్ లింగమూర్తి జన్మదినం సందర్భంగా గుండ్రెడ్డిపల్లి లో ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ తాడురీ కృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత మేఘా పశు వైద్య శిబిరం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పశువులకు శుభ్రమైన నీరు అందించడం, పచ్చి మేత ఇవ్వడం, వేడి వాతావరణంలో నీడ కల్పించడం, వ్యాధులను నివారించడానికి టీకాలు వేయించడం, మరియు వ్యాధులు సోకితే వెంటనే ఇతర ఆరోగ్యకరమైన పశువుల నుండి వేరుచేయడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. పశు సంరక్షణ అనేది ప్రతి రైతు బాధ్యత అని పశువుల గురించి రైతు కుటుంబాలు పూర్తి అవగాహనతో ఉండి పశువుల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ సిద్దిపేట రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త మాట్లాడుతూ నేటి బర్త్ డే బాయ్ డిస్ట్రిక్ట్ సెక్రెటరీ లయన్ డాక్టర్ లింగమూర్తి తన జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 5వ తేదీన తన ఒక నెల జీతం డబ్బులు హెచ్చించి పశువులకు బల సంవర్ధక మందులు రైతులకు అందించి వాటిని ఎలా ఎప్పుడూ ఉపయోగించాలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తూప్రాన్ సీనియర్ పశు వైద్య అధికారి డాక్టర్ లక్ష్మీశ్రీ మాట్లాడుతూ పశువులను పెంచడం తోపాటు వాటి సంరక్షణ అనేది చాలా ముఖ్యమైన పాత్ర అని అన్నారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే పశువైద్యుడిని సంప్రదించాలనీ సూచించారు. అనంతరం తూప్రాన్ లయన్స్ క్లబ్ లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజు మాట్లాడుతూ పశువులకు ఎల్లప్పుడూ శుభ్రమైన, స్వచ్ఛమైన నీరు అందుబాటులో ఉంచాలన్నారు. నీటి తొట్టెలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలన్నారు. పశువులకు పచ్చి మేతతో పాటు ఎండు మేత కలిపి అందించాలన్నారు. ప్రతిరోజూ పశువులకు అవసరమైన మొత్తంలో దాణా ఇవ్వాలన్నారు. పశువులకు అవసరమైన వ్యాక్సిన్లు, టీకాలు సకాలంలో వేయించాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ తిరుపతి, ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ తాడురి కృష్ణారెడ్డి, రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త, రీజినల్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ గుప్త, జోన్ చైర్మన్ లయన్ ఆకుల సుఖేందర్, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజు, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, చేగుంట లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ శంభుని శ్రీనివాస్, సెక్రెటరీ నాగరాజు, లయన్ బ్రహ్మాచారి, లయన్ సంజీవ్, లయన్ రామచంద్రం, లయన్ నాగరాజు, లయన్ రవి, పశు వైద్య సిబ్బంది రాజిరెడ్డి, రవి, చిరంజీవి, రామస్వామి, అశోక్, రమేష్, కృష్ణ, రామకృష్ణ, నిషారొద్దిన్, శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుని పరామర్శించిన..

## మాజీ ఉపముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి :**చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గ నగరం మండలానికి చెందిన సి .ఆర్ .కండ్రిగ గ్రామానికి చెందిన సర్పంచ్ మామ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు జి నరసింహులు ఇటీవల అనారోగ్యంతో తిరుపతి సిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి నరసింహులు నీ పరామర్శించి, అన్ని విధాలుగా అండగా ఉంటారని భరోసా కల్పించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

# ముక్కంటి సేవలో సుమన్ టీవీ సి. ఈ వో రోషన్

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ కొట్టే సాయి, తిరుపతి రూరల్ అధ్యక్షులు వెంకట్ రాయల్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి,నవంబర్ 4:**దక్షణ కైలాసంగా పేరు గాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి,అమ్మవారిని మంగళవారం ప్రమఖ సుమన్ టీవీ సి ఈ వో రోషన్ తన జన్మదినం పురస్కరించుకుని కుంటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద శ్రీకాళహస్తీశ్వరాయం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్,జనసేన తిరుపతి రూరల్ అధ్యక్షులు వెంకట్ రాయల్ ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.ప్రత్యేక అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి స్వామి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.అంతకుముందు తిరుమల శ్రీవారికి దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో టాక్ ఆఫ్ ది టౌన్ పత్రిక ఎడిటర్ మునిరామ్ రెడ్డి, జనసేన శ్రీకాళహస్తి నాయకులు పసుపులేటి నవీన్ ,సిరిపురం సుధాకర్ ,తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో గొర్రెల కాపరి ఆత్మహత్య



**నేటి సాక్షి, నల్లబెల్లి నవంబర్ 4 :** అప్పుల బాధతో గొర్రెల కాపరి ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగరాజుపల్లెలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నల్లబెల్లి మండలం నాగరాజుపల్లె గ్రామానికి చెందిన పిండి కొమురయ్య (55) అప్పుల భారంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొద్దిపాటి వ్యవసాయం, గొర్రెల పెంపకానికి తీసుకున్న రుణాలు తీర్చలేక మానసిక వేదనకు గురైన ఆయన సోమవారం రాత్రి తన పొలంలో గడ్డి మందు తాగినట్లు సమాచారం. గమనించిన గ్రామస్థులు వెంటనే కొమురయ్యను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా మంగళవారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ ఆయన మృతి చెందాడు. మృతుడు భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. అప్పుల బాధతో ప్రాణాలు కోల్పోయిన కొమురయ్య కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# గార్లపాడు లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం




**నేటి సాక్షి,నారాయణపేట, నవంబర్ 4 :** నారాయణపేట జిల్లాలోని కోయిలకొండ మండలంలోని అంకిల్ల, కోయిలకొండ, మల్కాపూర్, గార్ల పహాడ్ గ్రామాలలో ఐకేపీ, మరియు సొసైటీ ద్వారా వడ్లు కొనుగోలు కేంద్రాలని ప్రారంభించిన కోయిలకొండ మండల కాంగ్రెస్ నాయకులు. తదితరులు ఉన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# సోక్రటీస్ విద్యార్థినులకు అభినందనలు వెల్లువ



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) వెదురు కుప్పం :** చెకుముకి టాలెంట్ టెస్ట్ వెదురుకుప్పం మండల స్థాయిలో ప్రథమ స్థానం లో నిలిచి జిల్లా స్థాయికి ఎన్నికైన సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు బి సంజన, ఎం మానస, డి హర్షితా రెడ్డి మండల స్థాయిలో జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థానం సాధించడం పట్ల కరస్పాండెంట్ విద్యార్థులను అభినందించడం జరిగింది . ఎన్నికైన విద్యార్థులకు జే వి వి వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రముని వెదురుకుప్పం జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రతిష్ కుమార్ జే వి వి కన్వీనర్ ఉదయ భాస్కర్ గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ మరియు మెడల్స్ ఇవ్వడం జరిగింది వీరు త్వరలో జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు హాజరవుతారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సోక్రటీస్ స్కూల్ గణిత అధ్యాపకులు గణేష్ పాల్గొన్నారు.

# చిన్నారులకు వరాల జల్లు కురిపించిన ఎమ్మెల్యే

**ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుంటే విద్యార్థి జీవితం ఓ కొత్త బంగారులోకంలా ఉంటుంది... ఎమ్మెల్యే డాక్టర్ థామస్**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) పాలసముద్రం :**పాలసముద్రం చిన్నారులకు వరాల జల్లు కురి పించిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ప్రతి విద్యార్థికి బ్యాగ్ నోట్ బుక్స్ ఫ్యాడ్ విద్యాసామాగ్రి.. అందిస్తా పాలసముద్రం దళిత వాడలో ట్యూషన్ నేర్చుకుంటున్నా విద్యార్థులతో కాసేపు విద్యార్థులను ఎలా చదువుతున్నారు ప్రభుత్వ పాఠశాలలో విద్యా వ్యవస్థ ఎలా ఉంది ఉపాధ్యాయులు పాఠాలు బాగా చెబుతున్నారా అని కాసేపు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు అనంతరం పిల్లలందరూ థాంక్యూ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సార్ అంటూ చిరునవ్వుతో పలకరించారు

# రైతులకు సాయిల్ హెల్త్ కార్డ్స్ పంపిణీ

**రైతు నేస్తం కార్యక్రమంలో తప్పక పాల్గొనాలి**
**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :**వ్యవసాయ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరావు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు సాయిల్ హెల్త్ కార్డ్స్ రైతులకు అందజేస్తున్న నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలోని రైతులకు మంగళవారం రైతు వేదిక కార్యాలయంలో సహాయ వ్యవసాయ అధికారి సైదా నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి రుషేంద్రమణి తో కలిసి సాయిల్ హెల్త్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ, సాయిల్ హెల్త్ కార్డ్ ద్వార ఎరువులు ఎలా ఉపయోగించాలో, ఆ కార్డ్లో చూచిన ప్రకారం ఎరువులు వాడమని తెలిపారు. ప్రతి మంగళవారం జరిగే రైతునేస్తం ప్రోగ్రాములో రైతులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఏఈఓ లు సైదులు, పార్వతి పుల్లారెడ్డి, ప్రియాంక రైతులు నామిరెడ్డి మట్టా రెడ్డి, కొడాలి ప్రభాకర్, రాంబాబు, నాగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు చేప పిల్లల పంపిణీ

- మత్స్యకారులు చేప పిల్లల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి.
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్)నవంబర్ 4 :** మత్స్యకారులు ఉచిత చేప పిల్లల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మండలంలోని గుల్లకోట ప్రాంతంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాదికి గాను జిల్లాలో 223.93 లక్షల చేప పిల్లలు పెంచేందుకు ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 380 చెరువులు/రిజర్వాయర్లు ఉన్నాయని, వీటిలో 369 సీజనల్ చెరువులలో 115.65 లక్షల 35- 40 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలు, 5 పేరినియల్, 6 రిజర్వాయర్లలో 108.28 లక్షల 80-100 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలను వదలాలని నిర్ణయించినట్లు వివరించారు. మంచిర్యాల నియోజకవర్గంలో 51.58 లక్షల ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయడం జరుగుతుందని, 15 నుండి 20 రోజులలో కార్యక్రమాన్ని పూర్తిచేసే విధంగా రూట్ మ్యాప్ తయారుచేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గుల్లకోట ప్రాంతంలో మంగళవారం రోజున 24 లక్షల 42 వేల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందన్నారు. చేపలపై ఆధారపడిన మత్స్య సొసైటీలు, మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు మొబైల్ చేపల విక్రయ వాహనాలను నడిపించేందుకు ప్రోత్సహించడం జరిగిందన్నారు. ఫిబ్రవరి, మార్చి 2026 నాటికి చేప పిల్లలు వృద్ధి చెందుతాయని, దాదాపు 1 వేయి మంది చేపలు పట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో వినియోగంతో పాటు ఎగుమతి చేసేందుకు సరిపడా చేపల అభివృద్ధి జరుగుతుందని, ప్రణాళిక ప్రకారం సకాలంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు.అనంతరం గుల్లకోటలో లక్ష్మీ ప్రసన్న గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందన్నారు. జిల్లాలో 345 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు గత ఏడాది మాదిరిగా మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందన్నారు. రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి 20 టార్పాలిన్ కవర్లను అందించడం జరిగిందని, ఎవరికైనా రానట్లయితే మార్కెటింగ్ అధికారుల సమన్వయంతో టార్పాలిన్ కవర్లను పొందాలని, అకాల వర్షాల నుండి ధాన్యం తడవకుండా కాపాడాలని తెలిపారు. ఒకవేళ ధాన్యం తడిచినట్లైతే వెంటనే తమకు సమాచారం అందించాలని, డ్రయ్యర్స్, క్లీనర్స్ సరిపడా అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించి ధాన్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఇతర మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, గోనె సంచులు, టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్ చంద్, వైస్ చైర్మన్ ఆరీఫ్, నాయకులు పింగళి రమేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పశు ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దిన డాక్టర్




- ఇస్లాంపూర్ పశు ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన డాక్టర్ లింగమూర్తి
- లింగమూర్తి అభినందించిన జిల్లా అధికారులు లయన్స్ లీడర్స్

**నేటి సాక్షి (భూమయ్య) మెదక్ జిల్లా. తూప్రాన్ :**తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలోనీ పశు ఆరోగ్య ఉపకేంద్ర భవనానికి రంగులు వేసి, బోర్డ్, చార్టర్ బోర్డ్ వ్రాపియడం తోపాటు 4 ఆఫీస్ కుర్చీలను ఆ శాఖ అసిస్టెంట్ పశువైద్యాధికారి లయన్ డాక్టర్ లింగమూర్తి తన జన్మదిన సందర్భంగా 20వేల రూపాయలు జీతం డబ్బులు హెచ్చించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పాత పాడు బడిన భవనం ను కొత్త హంగులతో నూతన ఒరవడి తో తీర్చిదిద్దిన డాక్టర్ లింగమూర్తి నీ జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య, ఏడి తిరుపతి, డాక్టర్ లక్ష్మీశ్రీ తోపాటు లయన్స్ క్లబ్ ఇంటర్ నేషనల్ 320డి సిద్ధిపేట రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త లు మంగళవారం పశు ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని పరిశీలించి లింగమూర్తి నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య, ఏడి తిరుపతి, డాక్టర్ లక్ష్మీశ్రీ, డాక్టర్ లింగమూర్తి, రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త, రీజినల్ కోఆర్డినేటర్ లయన్ శ్రీనివాస్ గుప్త, ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ తాడురీ కృష్ణారెడ్డి, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజ్, లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, జోన్ చైర్మన్ లయన్ ఆకుల సుఖేందర్, చేగుంట క్లబ్ శంభుని శ్రీనివాస్, నాగరాజు, బ్రహ్మచారి, సంజీవ్, రామచంద్రం, నాగరాజు, రవి, పశువైద్య సిబ్బంది చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న స్థలంలో కార్మిక కుటుంబాలకు పార్క్ నిర్మించాలి



- డివిజన్ లో రోడ్లు చెడిపోయిన చోట నూతన రోడ్లు నిర్మించాలి.
- ప్రభావిత ప్రాంతమైన 33వ డివిజన్ను సందర్శించిన సింగరేణి అధికారులు.
- మూతపడిన సింగరేణి సెక్టర్ -2 కమ్యూనిటీ హాల్ ను మినీ బ్యాంకెట్ హాల్ గా నిర్మించాలి

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** గోదావరిఖని లోని అర్జీ -1 పరిధిలో ఓసిపీ -5 ప్రభావిత ప్రాంతం అయిన 33వ డివిజన్ సందర్శించాలని జి. ఎం లలిత్ కుమార్ ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ కోరగా ఆదేశాల మేరకు మంగళవారం రోజున ఎస్ ఓ టు జి ఎం చంద్రశేఖర్, సివిల్ డిజిఎం వరప్రసాద్, ఎస్ఎంఎం సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి. క్రింది సిబ్బంది సూపర్వైజర్లు, ఇంజనీర్లు కలసి 33వ డివిజన్ సందర్శించారు.మద్దెల దినేష్ మాట్లాడుతూ ...ఓసిపి-5 ప్రభావిత ప్రాంతమైన 33వ డివిజన్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని కనీసం కార్మికుల కుటుంబాల శుభకార్యాలు చేసుకుందామన్నా సెక్టర్ -2 కమ్యూనిటీ హాల్ ఉండి లేనట్టు అవుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. కనీస సౌకర్యాలు లేక అనేక సంవత్సరాల నుండి మూత పడిందని దీనివల్ల కార్మిక కుటుంబాలు అనేక రకాలుగా ఆర్థికంగా నష్టపోతున్నారని కావున ఇప్పటికైనా సింగరేణి అధికారులు స్పందించి ఇట్టి కమ్యూనిటి హాల్ ని మినీ బ్యాంకట్ హాల్ గా మార్చాలని దాని ద్వారా సింగరేణికి ఆదాయం పాటు కార్మికుల కుటుంబాల శుభాకార్యలకు సౌకర్యంగా ఉంటుందని సుమారు పది డివిజన్ల ప్రజలకు ఉపాయోగ పడుతుందని అధికారులకు సూచించడం జరిగిందని పేర్కొన్నారు.అదే విధంగా కమ్యూనిటీ హాల్ ఎదురుంగ ఏండ్ల నుండి ఖాళీ స్థలం ఉన్న ప్రదేశం రోజు రోజుకు అడవిల తయారైతుందని దానిలో పాములు మరియు ఇతర జీవులు చుట్టూ ప్రక్కల ఇండ్లలోలోకి ప్రవేశించి నాన రకాలుగాఇబ్బంది పడుతు భయభ్రాంతులకు గురైతున్నారని, కావున సింగరేణి అధికారులు యుద్ధ ప్రత్తిపాధికన ఖాళీ స్థలంలో కార్మికుల కుటుంబాల సౌకర్యర్థం కొరకు మరియు కుటుంబ సభ్యుల కోసం నూతంగా పార్క్ ఏర్పాటు చేయాలని మరియు ఓపెన్ జీమ్ మంజూరు చేయాలని ప్రజల పక్షాన అధికారులను కోరడం జరిగింది. అదే విధంగా కార్మికుల ఇండ్లలో ముందు పూర్తిగా రోడ్లు మొత్తం చెడిపోయాయని కావున నూతన రోడ్లు మంజూరు చేయాలని అధికారులను కోరడం జరిగిందని, కావున అధికారులు సానుకూలంగా స్పందించి జిఎం తో చర్చించి త్వరలో ప్రజలకు అనుకూలంగా పనులు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నాయకులు ఎర్రల రాజయ్య, శ్రీనివాస్, ఉదయ్, మరియు స్థానిక డివిజన్ పెద్దమనుషులు మరియు మహిళలు యువకులు అధికా సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
5 నవంబర్ 2025



# తడిసి ముద్ద అయిన మొక్కజొన్న గింజలు

- ఎండబెట్టిన చోటే తడిసి ముద్ద అయిన మొక్కజొన్న గింజలు..!!



**నేటి సాక్షి:పాములపాడు , నవంబర్ 04 :** నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో మంగళవారం మధ్యాహ్నం కురిసిన వర్షాలకు మొక్కజొన్న , సోయ చిక్కుడు పంటలు వర్షంలో తడిచి ముద్దయ్యాయి. మండలంలోని అన్ని గ్రామాలలో మొక్కజొన్న విత్తనాలు ఎండబెట్టిన చోటి తడిసి ముద్దయ్యాయి. రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూసిన రైతులు , ఇప్పుడు పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం ఎదురు చూపులు కొనసాగిస్తున్నారు. అదిలా ఉండగా మంగళవారం వర్షం రాకతో రైతులను కృంగదీసింది.మధ్యాహ్నం కురిసిన వర్షానికి మొక్కజొన్నలు , సోయాచిక్కుడు పంటలు పూర్తిగా వర్షంలో తడిసి ముద్దయ్యాయి. పంట వేసిన రెండు నెలలాకే అధిక వర్షాలు కురవడంతో పంటలు వరదలో నీట మునిగాయి. పంటకు పెట్టుబడులకు పెట్టిన నగదు రైతులు వచ్చిన చాలు , అప్పులు పాలు కాకుండా ఉండవచ్చని ఆలోచన ఉన్నారు. కానీ వర్షం రాకతో తడిసిన పంటను చూసి నిరాశకు గురయ్యారు. ప్రభుత్వం రైతులను ఆదుకునే పరిస్థితిలో కనిపించడం లేదని కొందరు రైతులు వారి ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. ఈ సంవత్సరం రైతులు పంట వేయడానికి పెట్టుబడులు కోసం ఎదురుచూపులు , పంటకు గిట్టుబాటు ధర కోసం నెల చూపులు చూస్తున్నారు. పరిహారం పైనే ఆశలు పెట్టుకున్నా రైతులు నిరుత్సాహానికి గురయ్యారు. కొన్ని పంటలు పూర్తిగా వర్షంలో తడిసిపోయిన పరిస్థితి నెలకొంది. ఇది ఆసరాగా చేసుకున్న వ్యాపారస్తులు రైతుల నుంచి తక్కువ రేటుకు కొనుగోలు చేసుకునే అవకాశం ఉంది. కావున తడిసిన మొక్కజొన్నలకు , సోయా చిక్కుడు పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించి తడిచిన పంటలకు ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా చేయాలని రైతులు వారి ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు.

# హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ భారీ ర్యాలీ



- పాల్గొన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు
- ముఖ్య అతిథిగా తహశీల్దార్ రవికుమార్, ఎస్ఐ నాగారాజు,గ్లోబల్ రెయిన్ , జేవీఆర్ కళాశాలల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్

**నేటి సాక్షి పాలేరు ,నవంబర్ 04:** కూసుమంచి మండల కేంద్రంలో మంగళవారం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్, రీచ్ ఫౌండేషన్ ఆధర్యంలో మండల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులతో జాతీయ జెండాలు చేతబూని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ.. యువత డ్రగ్స్‌కు బానిస కావొద్దని పిలుపునిచ్చారు. జీవితం నాశనం చేసుకోవద్దు అని సూచించారు. ముఖ్యంగా తెలిసి తెలియని వయసులో డ్రగ్స్ మహమ్మారిన పడి జీవితం కొందరు నాశనం చేసుకోవడం చూడడం జరుగుతు ఒదన్నారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల సమాజంలో విలువలు కోల్పోవడంతో పాటు, సామాజిక స్పృహ కోల్పోయి, తల్లిదండ్రులను సమాజంలో తల ఎత్తుకో లేనంత ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఎంపీడీవో జశ్వంత్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు, యువత ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. ఎస్సై నాగారాజు మాట్లాడుతూ.. డ్రగ్స్ సమాచారం ఏదైనా ఉన్నా సమీప పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్ అలవాటుగా అయి వ్యసనంగా మారుతుందన్నారు. తనిఖీలలో డ్రగ్స్ దొరికితే తప్పకుండా కేసు నమోదు చేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. విద్యార్థులతో నో డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సాయికుమార్, గ్లోబల్ రెయిన్ , జేవీఆర్ కళాశాలల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్, ప్రగతి విద్యాలయం కరస్పాడెంట్ కొక్కిరేణి సీతారాములు, కూసుమంచి ఉన్నత పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయురాలు జుబేదా బేగం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ , లెక్చరర్స్, ఆర్గ నైజర్స్ బండారుపల్లి సాయి కుమార్ ,గంజి ఉదయ్,రాజేష్ ,రవీందర్, నరేందర్, వంశీ ,నాగరాజు,వినోద్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# అనుభవం ఉన్నవారినే డ్రైవర్లుగా పెట్టుకోవాలి

- పాఠశాల బస్సు డ్రైవర్లు అతివేగంగా బస్సులు నడిపితే చర్యలు తప్పవు
- మద్యం సేవించి, లైసెన్స్ లేకుండా బండి నడపడం చట్టరీత్యా నేరం
- డిఎస్పి రాజశేఖర్ రాజు




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పాఠశాల బస్సులు నడిపే డ్రైవర్లు నిదానంగా బస్సులను నడపాలని, అతివేగంగా నడవటంతోనే ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతుందని డిఎస్పీ రాజశేఖర్ రాజు అన్నారు. స్థానిక డిఎస్పీ కార్యాలయంలో మంగళవారం డిఎస్పి రాజశేఖర్ రాజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రైవర్ల నిర్లక్ష్యమే ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతుందని, పాఠశాల బస్సు డ్రైవర్లు డ్రైవింగ్ చేసే సమయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, అన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, లైసెన్స్ లేకుండా వాహనాలను నడపడం చట్టరీత్యా నేరమని, ఎంతోమంది ప్రాణాలు డ్రైవర్ చేతిలో ఉంటాయని గుర్తుంచుకోవాలని అన్నారు. పాఠశాల వాహనాలు నడిపే డ్రైవర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, యాజమాన్యం కూడా అనుభవం ఉండి లైసెన్స్ కలిగిన డ్రైవర్ల ను మాత్రమే నియమించుకోవాలని, సెల్ ఫోన్ చూస్తూ వాహనాలు నడిపి, ప్రజల ప్రాణాలకు ముప్పు తేవద్దని, అతివేగం అనర్థానికి దారి తీస్తుందని గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసయ్య, మొదటి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, గ్రామీణ సిఐ పి.యన్.డి ప్రసాద్, రెండవ పట్టణ ఎస్సై రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జన్ జాతీయ గౌరవ్ దివస్-2025 వేడుకలు



- జన్ జాతీయ గౌరవ్ దివస్-2025 వేడుకల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వేంపెంట గ్రామ సర్పంచ్- వై.మాణిక్యమ్మ.

**నేటి సాక్షి పాములపాడు నవంబర్ 04 :** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో ఉన్న చెంచు కాలనీలో, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ శ్రీశైలం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జన్ జాతీయ గౌరవ్ దివస్-2025 వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్- వై.మాణిక్యమ్మ మాట్లాడుతూ జన్ జాతీయ గౌరవ్ దివస్-2025 వేడుకలలో భాగంగా ఈరోజు జాతీయ గౌరవ దివాస్ ను ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన నాయకుడు బిర్సాముండా జన్మదినం మే-15వ తారీఖు కావున, నవంబర్-1వ తారీఖు నుండి 15వ తేదీ వరకు జరుపుకుంటారన్నారు. ప్రధానమంత్రి జన్మాన్ కార్యాచరణలో చెంచు, గిరిజనులు అందరికీ పక్క ఇండ్ల నిర్మాణం, నైపుణ్య వికాసం, విద్యార్థులకు నాణ్యమైన విద్య, అందరికీ పౌష్టికాహారం, అందరికి ఆరోగ్యం, జీవన నైపుణ్యాల కొరకు స్వయం ఉపాధి శిక్షణలు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలను చెంచు గిరిజన ప్రాంతాలలో, గిరిజన పాఠశాలల్లో, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలలో, గిరిజన యూనివర్సిటీలో నిర్వహించి, స్వాతంత్ర సమరయోధుడు బిర్సాముండా గురించి, ఈయన చేసిన స్వాతంత్ర ఉద్యమం గురించి, ఈయన గిరిజనుల అభివృద్ధి కొరకు చేసిన పోరాటం గురించి, అవగాహన కల్పించాలన్నారు. చెంచు గిరిజన లందరికీ స్వాతంత్ర సమరయోధుడు బిర్సాముండా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఇంచార్జి కార్యదర్శి ఖాజా హుస్సేన్, సచివాలయ సిబ్బంది మహిళా పోలీస్ శివలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ ఖాసీం, రైతు భరోసా కేంద్రం సిబ్బంది దేశావత్ లక్ష్మి, శ్రీశైలం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ సిబ్బంది, చెంచు గిరిజనులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## అక్రమ ఇసుక రవాణాపై నిఘా

**ఎస్ఐ బోయిని సౌజన్య**



**నేటి సాక్షి, బెజ్జంకి:** మండలంలోని తోటపల్లి, గాగిల్లాపూర్ గ్రామ శివారులో గల మోయ తుమ్మెద వాగు నుండి జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్లు బెజ్జంకి ఎస్సై బి. సౌజన్య తెలిపారు. ఈ నేపథ్యంలో తోటపల్లి గ్రామం వద్ద పోలీసు నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఎవరైనా అనుమతి లేకుండా ఇసుకను తరలించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మాజీ మంత్రి హరీష్ రావు పరామర్శించిన శంభీపూర్ క్రిష్ణ



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 4 :** కోకాపేట్ లోని క్రీన్స్ విల్లాస్ లో మాజీ మంత్రి హరీష్ రావు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పరమర్శించారు. ఇటీవల తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు ఈ సందర్భంగా తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, కుంటి నాగరాజు, సుధాకర్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ జీతయ్య బీఆర్ఎస్ మునిసిపల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 4 :** 132 - జీడిమెట్ల డివిజన్ "సన్మాన్ ట్రినిటీ విల్లాస్" సంక్షేమ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలోని భూగర్భ డ్రైనేజ్, రోడ్డు సమస్యలపై విన్నవించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పెరుగుతు న్న జనాభాకు అనుగుణంగా వెలుస్తున్న కొత్త కొత్త కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో సన్మాన్ ట్రినిటీ విల్లాస్ లో మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నవీన్ ఎనుముల, ప్రధాన కార్యదర్శి పట్నాయక్, కోశాధికారి ఎం.నితిన్, ఉపాధ్యక్షులు వీరేంద్ర, సభ్యులు సంతోష్, అరుణ్ రెడ్డి, డాక్టర్ ప్రసాద్, రామిరెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బోరబండలో కాంగ్రెస్ జోరు

**అభ్యర్థి వల్లాల నవీన్‌యాదవ్‌కు భారీ మెజారిటీ లక్ష్యంగా ఇంటింటి ప్రచారం**



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 4 :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి "వల్లాల నవీన్‌యాదవ్" భారీ మెజారిటీతో గెలిపించాలని బోరబండ లోని కార్మిక నగర్ లో ఇంటి ఇంటికి కల పత్రాలు పంచుతుప్రచారం చేస్తున్న బ్లాక్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
16
బుధవారం
5 నవంబర్ 2025

# పాలకుర్తి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

- రైతులకి తోడుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉంటుంది

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని పాలకుర్తి గ్రామంలో, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఘనంగా ప్రారంభించారు. రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ హాజరయ్యారు. మనాలి ఠాకూర్ మాట్లాడుతూ...పంటల ఉత్పత్తి పెంపుతో పాటు, ప్రభుత్వం అందించే రైతు బంధు, రైతు భీమా, సమగ్ర నీటి సదుపాయాలు, విత్తనాలు మరియు ఎరువుల సబ్సిడీలు వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకి సూచించారు. గ్రామీణ మహిళలు వ్యవసాయ రంగంలో పాత్రను ప్రశంసించారు. మహిళా రైతులు సమూహాలుగా ఏర్పడి వ్యవసాయ ఆధారిత వ్యాపారాలను అభివృద్ధి పరచుకోవాలని, తద్వారా కుటుంబ ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని తెలిపారు.రైతుల కృషి తెలంగాణ



భవిష్యత్తుకు మూలస్తంభమని పేర్కొంటూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో బిజెపి నేత

గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు



**నేటి సాక్షి కుత్బుల్లాపూర్ నవంబర్ 4 :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి జూబ్లీహిల్స్ ప్రచారంలో లిబిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

# అడవీధిపాలెంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్

స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా, పర్చూరు (చిన్న గంజాం) :** చిన్నగంజాం మండలం మోటుపల్లి పంచాయతీ పరిధిలోని అడవీధిపాలెం గ్రామానికి చెందిన వడ్లమూడి వెంకట్రావు నివాసంలో మంగళవారం షార్ట్‌సర్క్యూట్ కారణంగా భారీ నష్టం చోటుచేసుకుంది. అకస్మాత్తుగా ఏర్పడిన విద్యుత్ లోపంతో మంటలు చెలరేగి, ఇంటిలో ఉన్న సుమారు లక్షన్నర రూపాయల విలువైన గృహోపకరణాలు, ఫర్నీచర్, ఇతర వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పందించి, తాసిల్దార్ ప్రభాకర్ ఫైర్ సిబ్బందిని అప్రమత్తం చేసి మంటలు అదుపు చేసేలా ,తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామస్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని అధికారులు లైన్లను నిలిపివేసి, మరమ్మతు పనులు ప్రారంభించారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి అధికారులను ఆదేశించారు.

# హరీష్ రావును పరామర్శించిన తోటపల్లి గ్రామస్తులు



**నేటి సాక్షి, బెజ్జంకి:** హైదరాబాద్ లో మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తోటపల్లి గ్రామస్తులు తన్నీరు హరీష్ రావుని వారి నివాసంలో వారి తండ్రి సత్యనారాయణ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తోటపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బోయినపల్లి నర్సింగ రావు, గాగిళ్లపూర్ మాజీ సర్పంచ్ అన్నాడి సత్యనారాయణ రెడ్డి,ఎంబరి సతీష్, పోలవేణి రాములు, రాజేందర్, నాంపల్లి శ్రీనివాస్, రేవోజు శ్రీనివాస్ ఉల్లి నరేష్, రేవోజు నాగరాజు, పోలవేణి శ్రవణ్ మడ్డి సందీప్,కొత్తగాట్టు ప్రవీణ్, కొన్నే శేఖర్ గ్రామ ప్రజలు తదితరులు కలరు.

# బీసీల కు 42 శాతం రిజర్వేషన్లను వెంటనే కల్పించాలి.

తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన బీసీ నాయకులు

**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ల సాధన కొరకు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా బీసీ నాయకులు మండల తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు అనంతరం బీసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లను పార్లమెంటులో గవర్నర్ ఆమోదం తెలిపి బీసీలకు వెంటనే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నీరటి రాజ్ కుమార్ ఉప్పు రవి ముల్క రాజేశం తౌటు గంగాధర్ గంగుల కొమురెల్లి పెద్ది బీరయ్య చెట్ల రాజు కూన కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర రాములు గౌడ్ ఒరు గల శ్రీనివాస్ కడారి తిరుపతి విజయ భాస్కర్ భాస్కర్ తడగొండ రాజు సంధి మల్లారెడ్డి సుర కంటి సత్తిరెడ్డి కుంచె రాజేందర్ పుల్కం జగపతి అడుప మారుతి బాదినేని మల్లయ్య టిఆర్ఎస్ నాయకులు కట్ల తిరుపతి రాచకొండ ఆనందం తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి



- సిపిఐ మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ సమావేశం కామ్రేడ్ కే కనకరాజు అధ్యక్షతన స్థానిక భాస్కరరావు భవన్లో మంగళవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకరన్న హాజరై మాట్లాడుతూ. పేద ప్రజల కోసం స్వాతంత్ర సాధన కోసం పోరాడిన భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఈ సంవత్సరం డిసెంబర్ 26న శత వసంతాలు నిండుతున్న సందర్భంగా ఖమ్మంలో ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు .భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర పార్టీ శతాబ్ద ఉత్సవాల జీపు జాత ఆదిలాబాద్ జోడేఘాట్ నుండి ప్రారంభమై రాష్ట్రమంతా నిర్వహిస్తామని అందులో భాగంగా నవంబర్ 16 తేదీన గోదావరిఖని, పెద్దపల్లి మరియు సుల్తానాబాద్ ప్రాంతాలకు వస్తుంది, అధిక సంఖ్యలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పార్టీ ప్రజాసంఘాల నాయకులు పార్టీ సానుభూతిపరులు ప్రజలు కార్మికులు హాజరై ఈ జాతాను విజయవంతం చేయాలని, ఉత్సవాల సందర్భంగా ఒక వాతావరణాన్ని తయారు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో నిధులను అదానీ , అంబానీలకు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ల జేబు సంస్థలుగా మారుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. బీహార్ ఎన్నికలు దేశ రాజకీయ ఒక చిత్రాన్ని మారుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, గోష్కమోహన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి సునీల్ , తాళ్లపల్లి మల్లయ్య, మడ్డి ఎల్లయ్య, మార్కపురి సూర్య, తాళ్లపల్లి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వై వి రావు, మాటేటి శంకర్, రామచందర్ ,జిగురు రవీందర్ , ఆరేపల్లి మానస్ కుమార్, బాలసాని లెనిన్, రేణికుంట్ల ప్రీతం, కల్లెపల్లి నవీన్,చంద్రశేఖర్ , రంగు శ్రీనివాస్, తొడుపునూరి రమేష్ కుమార్ పాల్గొన్నారు.

# కోరుట్ల స్వీట్ షాపుల్లో తనిఖీలు

పరిశుభ్రతా ప్రమాణాలు పాటించని వారిపై జరిమానాలు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు స్వీట్ షాపుల్లో..రెస్టారెంట్లు, హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై మున్సిపల్ అధికారులు మంగళవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పరిశుభ్రతా ప్రమాణాలను పాటించని యజమానులు, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న వ్యాపారులపై జరిమానాలు విధించారు.

**పరిశుభ్రతా ప్రమాణాలు తప్పనిసరి**

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ, 'పట్టణ ప్రజల ఆరోగ్యం కోసం హోటల్స్, బేకరీలు, స్వీట్ హౌమ్స్ యజమానులు తప్పనిసరిగా పరిశుభ్రతను పాటించాలి. నాణ్యమైన, తాజా ఆహార పదార్థాలనే విక్రయించాలి. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని' సూచించారు.

**పర్యవేక్షణ కొనసాగుతుంది**





పరిశుభ్రతా నిబంధనలు ఉల్లంఘించే వారిపై క్రమం తప్పకుండా తనిఖీలు జరిపి, భారీ జరిమానాలు విధించడంతోపాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఇన్‌ఛార్జ్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మహేష్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్ హేమంత్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వీఆర్ వ్యవస్థను పునరుద్దరించాలని మాజీ మంత్రికి వినతి



**మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి వినతి పత్రం**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :**జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి గారిని కలిసి VRA వ్యవస్థను పునరుద్ధరించాలని వినతి పత్రం అందజేశారు. మాజీమంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోని గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ మరింత బలోపేతం చేయడానికి రెవెన్యూ రికార్డ్స్ అమలుకు సంబంధించి గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పరంగా పర్యవేక్షణ చేపట్టడానికి రెవెన్యూ అధికార యంత్రాంగం బలోపేతం అవుతుంది అని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వం అంటే రెవెన్యూ అధికార యంత్రాంగం ప్రకృతి వైపరీత్యాలు అకాల వర్షాలు అకాల వర్షాలతోని పంటలు నేలకొరిగిపోవడం తుఫాన్ ప్రభావితం తోని ప్రజానీకం గ్రామీణ ప్రాంత ఇబ్బందులు కావడం ఇటువంటి పరిస్థితులలో గ్రామ ప్రజలను ఆదుకోవడానికి అండగా రెవెన్యూ యంత్రాంగం ఉంటుంది. గత ప్రభుత్వం రెవెన్యూ అధికార యంత్రాంగాన్ని సమీక్షించడంలో భాగంగా ధరణి తెరపైకి తేవడం జరిగిందో ధరణితో భూ రికార్డులు అన్నీ కూడా తారు మారు అయ్యాయి. భూ రికార్డులు తారు మారు అవడంతోని ఎవరి యాజమాన్యం హక్కు ఎవరు కలిగి ఉన్నారు అని కూడా అది వివాదాస్పదం అయింది. ప్రభుత్వానికి మూలస్తంభాలు V R A లు గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి రెవెన్యూ అధికార యంత్రాంగం విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ గాని విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లు కానీ మీరు ఒక విధంగా రెవెన్యూ శాఖ అనే కాకుండా ప్రభుత్వానికి మూల స్తంభాలు గ్రామస్థాయిలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ పాలనకు మూల స్తంభాలు ఎవరికి ఆపద వచ్చినా కండ్ల ముందు కనబడేది VRA విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ వ్యవస్థ. ఈ రోజు VRA పోస్టులు రద్దు కావడంతోని గ్రామస్థాయిలో ప్రభుత్వపరంగా బాధ్యత అనేది ఎవరికి లేకుండా అయ్యింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం తోనే రాష్ట్ర ప్రభుత్వం ఏ ధరణితో రెవెన్యూ రికార్డ్స్ తారు మారు అయిపోయి వాటిని అన్నిటి కూడా సమీక్షించి పున పరిశీలించి తిరిగి యాజమాన్య హక్కులను కూడా వారి హక్కులకు అనుగుణంగా కల్పింప చేయాలని భావనతోని భూ భారతి తెరపైకి తేవడం భూ భారతి ద్వారా కొంతమే-రకు ధరణి ద్వారా హక్కులు కోల్పోయిన వారందరికీ కూడా తిరిగి వారి యాజమాన్యం హక్కులు కల్పింపచేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. అది కూడా పూర్తిస్థాయిలో అమలు జరగడం కాలేదు ప్రభుత్వం భూభారతి చట్టం రూపొందించింది భూభారతి చట్టం అమలుకు ఇంకా రెవెన్యూ అధికార యంత్రాంగం అన్ని సమీక్షించి సరిచేయాల్సిన అవిష్కత ఉన్నది. రెవెన్యూ వ్యవస్థలో వీఆర్వో రెవెన్యూ ఆఫీసర్స్ గతంలో శాఖను బదిలీ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం విఆర్వో వ్యవస్థను తిరిగి పునరుద్ధరించి గ్రామపంచాయతీ ఆఫీసర్ గా నియమించడం జరిగింది. అలాగే VRA విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ ఉన్నారు వీఆర్ఏ వ్యవస్థపై ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోలేదు ఏ విధంగా వీఆర్వో వ్యవస్థను పున ప్రతిష్ఠింప చేయడం జరిగిందో విఆర్ఏ వ్యవస్థను కూడా పునరుద్ధరణ చేయాలి అప్పుడు ప్రతి గ్రామం లోపల వీఆర్ఏ ఉంటే ఏ సమయంలో ఎవరికి ఆపద వచ్చినా ప్రజానీకానికి అందుబాటులో ఉండి ప్రభుత్వానికి ప్రతినిధిగా పనిచేసే అవకాశం ఉంటుంది. వారి వయసు రీత్యా వారిస్తానే వారి వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పింప చేసుకోవడం కొరకు అవకాశం కల్పింప చేయాలని ప్రభుత్వానికి నివేదిస్తాను అలాగే ప్రతి గ్రామ పరిధిలో కూడా విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ పోస్ట్ తిరిగి పునరుద్దింప చేయవలసిన అవిశ్యత ఉంది అని భావిస్తున్న అది కూడా ప్రభుత్వానికి నివేదిస్తాను.